జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి మంగళవారం 23 సెప్టెంబర్ 2025 సంపుటి : 15 సంచిక : 264 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# డిజిటల్ పాలన

## వాట్సప్ గవర్నెన్సు ద్వారా ఏపీలో 751 పౌరసేవలు




- పాలనలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్
- సాంకేతికతతోనే ప్రజలకు పాలన మరింత చేరువ
- విశాఖలో జరిగిన 28 వ జాతీయ ఈ-గవర్నెన్సు సదస్సులో సీఎం చంద్రబాబు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఐటీ, ఈ - గవర్నెన్సు అంశాలతో పాలనలో మార్పులు వచ్చాయి
- గతంలోనే ఉమ్మడి ఏపీలో ఈ-సేవ, మీ-సేవ ద్వారా ప్రభుత్వ శాఖలు అందించే పౌర సేవలను ప్రజల దగ్గరకు తీసుకెళ్లాం

**విశాఖపట్నం**

పాలనలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అత్యంత ముఖ్యమైన అంశమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సాంకేతికతతోనే ప్రజలకు పాలను మరింత చేరువ చేసే అవకాశం ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర ఐటీ సమాచార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ ఈ-గవర్నెన్సు సభకు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సివిల్ సర్వీసెస్ - డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ థీమ్ తో జరుగుతున్న 28వ జాతీయ - మిగతా3లో




# కుయ్.. కుయ్.. మూగబోతోంది

- ప్రజల ప్రాణాలు పోతున్నాయి
- ప్రజల ప్రాణాలకు భరోసా ఇచ్చే 108 సర్వీసులకు చంద్రబాబు ప్రభుత్వం ఉరివేస్తోంది"
- వైఎస్సార్‌సీపీ హయాంలో అంబులెన్స్‌లు, పట్టణ ప్రాంతాల్లో ఫోన్‌చేసిన 15 నిమిషాల్లోగా 108 రావాలన్న నిబంధన ఉంటే, దాన్ని అధిగమిస్తూ 12-14 నిమిషాల్లోనే చేరుకునేవి.
- మరి ఎందుకు ఇప్పుడు చేరుకోవడంలేదు?
- ఫోన్ చేసినా ఎందుకు రావడంలేదు?. ప్రభుత్వం అన్నది పని చేస్తేనే కదా?.

**తాడేపల్లి**

108 అంబులెన్స్ రాక శిశువు మృతి చెందటంపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. వీడియోతో సహా ఎక్స్‌లో ఆయన పోస్టు చేశారు. "కుయ్.. కుయ్.. మూగబోతోంది.. ప్రజల ప్రాణాలు పోతున్నాయి. ప్రజల ప్రాణాలకు భరోసా ఇచ్చే 108 సర్వీసులకు చంద్రబాబు ప్రభుత్వం - మిగతా3లో



## నా రీల్స్ చూడటం తగ్గించండి సారూ..

ఢిల్లీ సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు

కేజ్రీవాల్ పంజాబ్ ప్రజలపై దృష్టి పెట్టాలి

## ట్రంప్ హెచ్1బీ వీసా నిర్ణయంతో అమెరికా కంపెనీలపై రూ.1.23 లక్షల కోట్ల భారం



- ఏటా 14 బిలియన్ డాలర్లు వెచ్చించాల్సి రావొచ్చు
- ఫిబ్రవరిలో లాటరీలో రానున్న కొత్త దరఖాస్తులకు మాత్రమే ఇది వర్తించనుంది

# స్వదేశీ ఉత్పత్తులే కొనాలి.. విక్రయించాలి

- జీఎస్టీ సంస్కరణలపై దేశ ప్రజలను ప్రధాని మోదీ లేఖ
- దేశవ్యాప్తంగా 'జీఎస్టీ పొదుపు ఉత్సవం' మొదలైంది
- "తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలు ప్రజల్లో పొదుపును పెంచుతాయి
- రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి ప్రజలు, వ్యాపారులు, ఎంఎస్ఎంఈ తదితర అన్ని వర్గాలకు నేరుగా లబ్ధి చేకూరుతుంది.




# అలాంటి వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలి



- పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే.. కాలుష్యాన్ని నియంత్రించేలా ముందుకు వెళ్లాలని స్పష్టం
- కానీ, పారిశ్రామికవేత్తలు పారిపోయే పరిస్థితి తీసుకురాకూడదు
- ఎల్జీ పాలిమర్స్ లాంటి సంస్థలలో చోటు చేసుకున్న ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు
- విశాఖ ప్రాంతంలో ఫార్మా సంస్థలు ఉన్నాయి
- వాటిలో కాలుష్య నియంత్రణ నిబంధనల అమలుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

**అమరావతి**

పీసీబీని అడ్డుపెట్టుకొని వ్యక్తిగత ప్రయోజనాలు పొందాలని భావించే వారి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే.. కాలుష్యాన్ని నియంత్రించేలా ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. కానీ, పారిశ్రామికవేత్తలు పారిపోయే పరిస్థితి తీసుకురాకూడదని తెలిపారు. అటవీ, పర్యావరణశాఖ ముఖ్య కార్యదర్శితో అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో పవన్ సమావేశమయ్యారు. తెదేపా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు చేసిన ఆరోపణలపై మరోసారి సమీక్షించారు. గత ప్రభుత్వంలో అలాంటి తప్పిదాలు చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. ఎల్జీ పాలిమర్స్ లాంటి సంస్థలలో చోటు చేసుకున్న ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్నారు. విశాఖ ప్రాంతంలో ఫార్మా సంస్థలు ఉన్నాయని, వాటిలో కాలుష్య నియంత్రణ నిబంధనల అమలుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. నిబంధనల అమలులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించు కోవాలన్నారు. కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభించిన తొలి రోజుల్లోనే పీసీబీపై సమీక్షించి దిశా నిర్దేశం చేశామని వ్యాఖ్యానించారు. భావితరాలకు సాధ్యమైనంత స్వచ్ఛమైన - మిగతా3లో



## టారిఫ్‌లపై ఎందుకు స్పందించట్లేదంటే

- రాజ్‌నాథ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- "అవును ప్రభుత్వం ఇంతవరకు రియాక్ట్ కాలేదు
- విశాల దృక్పథం, గొప్ప మనసు ఉన్నవారు ఏ విషయంపైనైనా వెంటనే స్పందించరు"
- పాక్ ఆక్రమిత కశ్మీర్ శాంతియుతంగానే భారత్‌లో భాగమవుతుంది
- రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. "దానంతట అదే పీఓకే మన పరిధిలోకి వస్తుంది.

## మూడు విడతల్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు

- మూడు విడతల్లో నిర్వహించే ఆలోచనలో ఎన్నికల కమిషన్ ఉన్నట్టు సమాచారం
- ఈనెల 28న ఛట్‌పూజ ముగిసిన అనంతరం ఎన్నికలు నిర్వహించనుంది
- సెప్టెంబర్ 30న ఓటర్ల తుది జాబితాను ఈసీ ప్రచురించనుంది
- రివిజన్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల మంది ఓటర్లను ఈసీ తొలగించింది.



## విజయవాడ ఉత్సవ్ వైభవం

# దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తుంది



- స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు
- ఆంధ్రప్రదేశ్ టూరిజం ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో జరుగుతున్న ఈ మహోత్సవం ప్రపంచంలోనే అతి పెద్ద పండుగ
- ఈ ఉత్సవం విజయవాడ సాంస్కృతిక గౌరవాన్ని మరింతగా పెంచుతుంది
- అమ్మవారి దసరా శోభాయాత్రల నడుమ జరుగుతున్న ఈ వేడుకల్లో భాగంగా 'ఒక్క నగరం - ఒకే ఉత్సవం' అనే భావనతో నిర్వహణ జరుగుతుంది



## ట్రంప్ ఎన్నడూ ప్రధాని మోదీని వ్యతిరేకించలేదు

- ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్
- ప్రధాని నరేంద్ర మోదీకి ప్రపంచ అగ్రనేతలతో వ్యక్తిగత స్నేహం ఉంది
- అందుకే ప్రధానిమోదీకి అసాధ్యాన్ని సుసాధ్యం చేసే సత్తా ఉంది
- భారత్-అమెరికా సంబంధాలలో ఎటువంటి విఘాతం ఏర్పడబోదు
- మోదీ తనకు గొప్ప స్నేహితుడని చెబుతూనే ఉన్నారు

# మూడు విడతల్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు



**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించే ఆలోచనలో ఎన్నికల కమిషన్ ఉన్నట్టు సమాచారం. ఈనెల 28న ఛట్‌పూజ ముగిసిన అనంతరం ఎన్నికలు నిర్వహించనుందని, నవంబర్ 5 నుంచి 15వ తేదీ వరకూ మూడు విడతల్లో ఎన్నికలు జరుగవచ్చని కథనాలు వెలువడుతున్నాయి. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబర్ 22వ తేదీతో ముగియనుంది. దీంతో ఈ గడువుకు ముందే ఎన్నికల ప్రక్రియ ఈసీ పూర్తి చేయాల్సి ఉంది. ఎన్నికల సన్నాహకాలు, తుది ఓటర్ల జాబితాపై సమీక్ష కోసం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వచ్చే వారంలో బిహార్‌లో పర్యటించనున్నారు. సెప్టెంబర్ 30న ఓటర్ల తుది జాబితాను ఈసీ ప్రచురించనుంది. కాగా, ఎన్నికల కమిషన్ ఇటీవలే పూర్తి చేసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై బిహార్‌లో రాజకీయ వేడి రగిలింది. రివిజన్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల మంది ఓటర్లను ఈసీ తొలగించింది. నిజమైన ఓటర్లను తొలగించేందుకే ఈసీ ఈ చర్య చేపట్టిందని విపక్ష 'ఇండియా' కూటమి తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 30న ప్రచురితమయ్యే తుది ఓటర్ల జాబితాలో ఎలాంటి అక్రమాలు జరిగినట్టు గుర్తించినా మొత్తం ప్రక్రియనే రద్దు చేస్తామని సుప్రీంకోర్టు గత వారంలో హెచ్చరించింది.

**2020లోనూ మూడు దశల్లో పోలింగ్**

బిహార్ అసెంబ్లీ ఎన్నికలు మూడు విడతల్లో జరగడం కొత్త కాదు. 2020లోనూ మూడు విడతలుగా పోలింగ్ నిర్వహించారు. అక్టోబర్ 28న 71 సీట్లకు పోలింగ్ జరుగగా, నవంబర్ 3న 94 నియోజకవర్గాల్లోనూ, నవంబర్ 7న 78 నియోజకవర్గాల్లోనూ పోలింగ్ జరిగింది. నవంబర్ 10న ఫలితాలు ప్రకటించారు. 2015లో ఐదు విడతలుగా ఎన్నికలు జరిగాయి.

**రెండు కూటముల మధ్యే పోటీ**

ఈఏడాది కూడా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ ఎన్డీయే, 'ఇండియా' కూటముల మధ్యే ఉంది. ఎన్డీయేలో బీజేపీ, జనతాదళ్ (యునైటెడ్), లోక్ జనశక్తి పార్టీ (రామ్‌విలాస్) భాగస్వాములుగా ఉన్నాయి. విపక్ష కూటమిలో రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ), కాంగ్రెస్, వామపక్షాలు ఉన్నాయి.

# ట్రంప్ హెచ్1బీ వీసా నిర్ణయంతో అమెరికా కంపెనీలపై రూ.1.23 లక్షల కోట్ల భారం




ఇంటర్నెట్‌డెస్క్: అమెరికా టెక్ కంపెనీల యాజమాన్యాలు ఇకనుంచి హెచ్1బీ వీసాలపై ఏటా 14 బిలియన్ డాలర్లు వెచ్చించాల్సి రావొచ్చు. వీటి ఫీజును భారీగా పెంచి లక్ష డాలర్లు చేయడం సంస్థలకు మోయలేని భారంగా మారే ప్రమాదం ఉంది. ఈమేరకు ఫైనాన్షియల్‌టైమ్స్ ఓ కథనం వెలువరించింది. ఫిబ్రవరిలో లాటరీలో రానున్న కొత్త దరఖాస్తులకు మాత్రమే ఇది వర్తించనుంది. అమెరికన్లను నియమించుకొనేలా కంపెనీలపై ఒత్తిడి చేయడమే లక్ష్యంగా ట్రంప్ ఈ నిర్ణయం తీసుకొన్నారు. గతేడాది అన్నీకలిపి 1,41,000 హెచ్1బీ వీసాలు జారీ చేసినట్లు అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ లెక్కలు చెబుతున్నాయి. అదేస్థాయిలో వీసాలు జారీ చేస్తే.. వాటి కోసం చెల్లించాల్సిన ఫీజు మొత్తం 14 బిలియన్ డాలర్ల (రూ.1.23 లక్షల కోట్లు) గా అంచనాలు ఉన్నాయి. ఈ నిర్ణయం స్టార్టప్ సంస్థలకు శరాఘాతమేనని స్టార్టప్ ఇంక్యుబేటర్ వై కాంబినేటర్ సీఈవో గారీటాన్ వెల్లడించారు. విదేశాల్లోని టెక్ హబ్‌లకు ఇది ఓ బహుమతిగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. ట్రంప్ నిర్ణయాన్ని కోర్టుల్లో సవాలు చేసే అవకాశం ఉందని ఓ న్యాయవాది వెల్లడించారు. ఈ వీసాలపై అధికారాల పరిధిని దాటి నిర్ణయం తీసుకొన్నారని చెబుతున్నారు. ట్రంప్ ప్రకటనను న్యాయస్థానాలు అడ్డుకొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. వీసాకు అవసరమైన కనీస వేతనం పెంపు వంటి విస్తృత మార్పులపై ట్రంప్ కార్యవర్గం గురిపెట్టి ఈ ప్రకటన చేసిందన్నారు. ఇప్పటికే కొందరు రిపబ్లికన్ చట్టసభ సభ్యులు లాటరీ విధానంలో కాకుండా.. జీతాల ఆధారంగా ఈ వీసాలు మంజూరుచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఢాకాలో డెంగ్యూ దడ.. ఒక్క రోజులో రికార్డు స్థాయి మరణాలు



**ఢాకా:** బంగ్లాదేశ్‌ను డెంగ్యూ వ్యాధి పట్టిపీడిస్తోంది. దేశవ్యాప్తంగా అంతకంతకూ పెరుగుతున్న కేసులు, మరణాలు సంఖ్య ప్రభుత్వానికి దడ పుట్టిస్తోంది. దేశంలో డెంగ్యూ కారణంగా ఒక్క రోజులో రికార్డు స్థాయి మరణాల సంఖ్య నమోదైంది. దీర్ఘకాలిక రుతుపవన పరిస్థితులు, దోమల విజృంభణ కారణంగా డెంగ్యూ వ్యాప్తి మరింత తీవ్రమవుతున్నదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముందస్తుగా గుర్తించడం, సకాలంలో చికిత్స తీసుకోవడం, నిలిచిపోయిన మురుగు నీటిని తొలగించడం ద్వారా డెంగ్యూను తరిమికొట్టవచ్చని వారు సూచిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో డెంగ్యూ కారణంగా గడచిన 24 గంటల్లో 12 మంది మృతిచెందారు. రాజధాని ఢాకాలో కొత్తగా 700 కేసులు నమోదయ్యాయని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ తెలిపింది. ఈ సంవత్సరం ఇప్పటివరకు, దేశవ్యాప్తంగా 179 డెంగ్యూ బారిన పడి మృతిచెందగా, 42 వేల మంది డెంగ్యూ బారిన పడ్డారని పేర్కొంది. అధిక సంఖ్యలో పిల్లలు డెంగ్యూ బారినపడి ఆస్పత్రులకు వస్తున్నారని వైద్యాధికారులు చెబుతున్నారు. బాధితులలో చాలామంది అధిక జ్వరం, దద్దుర్లు, తీవ్రమైన నిర్జలీకరణతో బాధపడుతున్నారు. ఇటువంటి సందర్భాల్లో నిర్లక్ష్యం తగదని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఎబిఎం అబ్దుల్లా తెలిపారు. 2023లో దేశంలో డెంగ్యూ కారణంగా రెండువేల మంది మరణించారు. మూడు లక్షల21వేల మందికి పైగా జనం వ్యాధి బారిన పడ్డారు. డెంగ్యూ వైరస్ సాధారణంగా మధ్య , దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియాలోని కొన్ని ప్రాంతాలు, పసిఫిక్ దీవులతో సహా ఉష్ణమండల ప్రాంతాలలో కనిపిస్తుంది. డెంగ్యూ జ్వరం లక్షణాలు దోమ కాటు తర్వాత నాలుగు నుండి 10 రోజుల తర్వాత కనిపిస్తాయి. దోమ కాటు బారినపడకుండా ఉండటమే డెంగ్యూ నివారణకు ఉత్తమమార్గమని వైద్యులు సూచిస్తున్నారు.

# కెనడాలో ఖలిస్థానీ ఉగ్రవాది ఇంద్రజీత్ సింగ్ అరెస్ట్

ఖలిస్థానీ ఉగ్రవాది ఇంద్రజీత్ సింగ్ గోసల్ కెనడా దేశంలో అరెస్టయ్యాడు. సిఖ్స్ ఫర్ జస్టిస్ అనే వేర్పాటువాద సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకడైన గుర్‌పత్వంత్ సింగ్ పన్నూకు ఇంద్రజీత్ సింగ్ సన్నిహితుడు. 2023 నుంచి గోసల్ కెనడాలో ఎస్ఎఫ్‌జే కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడు. అక్రమంగా ఆయుధాలు కలిగిఉండటం సహా పలు అభియోగాలపై గోసల్‌ను అట్టావాలో అదుపులోకి తీసుకున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు తెలియజేస్తున్నాయి. గత ఏడాది నవంబర్‌లోనూ కెనడా పోలీసులు అతడిని అరెస్టు చేశారు. గ్రేటర్ టొరంటో ఏరియాలోని ఒక హిందూ ఆలయం వద్ద చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలో ప్రమేయం ఉందని ఆ సమయంలో ఆరోపణలు వచ్చాయి. తర్వాత షరతులతో కూడిన బెయిల్ మంజూరు కావడంతో బయటికి వచ్చాడు. ద్వైపాక్షిక సంబంధాల్లో ఒక కొత్త అధ్యాయానికి తెరతీసేందుకు భారత్ కెనడాల మధ్య అంగీకారం కుదిరిందని ఇటీవల భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. ఈ అంగీకారంలో భాగంగా ఉగ్రవాదం, అంతర్జాతీయ నేరాలను ఎదుర్కొనేందుకు కలిసి పనిచేయాలని నిర్ణయించినట్టు తెలిపింది. ఈ నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. 2023లో ఒక సిక్కు వేర్పాటువాది హత్య అనంతరం ఇరుదేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం రెండు దేశాలు సంబంధాలను పునరుద్ధరించుకునే ప్రయత్నంలో ఉన్నాయి. అందుకే భారత్, కెనడాలు ఉపసంహరించుకున్న రాయబారులను ఇటీవల తిరిగి నియమించుకున్నాయి. అనంతరం సంబంధాల పునరుద్ధరణే లక్ష్యంగా దేశ రక్షణ సలహాదారు అజిత్ దోవల్, కెనడా భద్రతా సలహాదారు నటాలీ డ్రౌయిన్‌ల మధ్య చర్చలు జరిగాయి. జూన్‌లో కెనడాలో జరిగిన జీ7 శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ ఇరు దేశాల సంబంధాలపై అక్కడి ప్రధాని మార్క్ కార్నీతో చర్చలు జరిపారు.



## స్వదేశీ ఉత్పత్తులే కొనాలి.. విక్రయించాలి



**దిల్లీ:** జీఎస్టీ సంస్కరణలపై దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ లేఖ విడుదల చేశారు. నేటినుంచి దేశవ్యాప్తంగా 'జీఎస్టీ పొదుపు ఉత్సవం' మొదలైందని పేర్కొన్నారు. "తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలు ప్రజల్లో పొదుపును పెంచుతాయి. రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి ప్రజలు, వ్యాపారులు, ఎంఎస్ఎంఈ తదితర అన్ని వర్గాలకు నేరుగా లబ్ధి చేకూరుతుంది. ఆర్థిక వృద్ధితోపాటు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయి. ప్రతి రాష్ట్రం పురోగతిని వేగవంతం చేస్తాయి. శ్లాబుల తగ్గింపు వంటి సంస్కరణలతో ఆర్థిక వ్యవస్థ సరళీకృతం, వ్యాపార నిర్వహణ సులభతరం కానున్నాయి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "కొన్నేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ఆదాయపు పన్నును రూ.12 లక్షల వరకు మినహాయించడం, జీఎస్టీ (%+రూ%) సంస్కరణలతో ఈ ఒక్క ఏడాదే ప్రజలకు రూ.2.50 లక్షల కోట్ల డబ్బు ఆదా కానుంది. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు స్వయం సమృద్ధి బాటలో నడవడం తప్పనిసరి. జీఎస్టీ సంస్కరణలు స్థానిక తయారీ రంగాన్ని బలోపేతం చేస్తాయి. స్వదేశీ తయారీ ఉత్పత్తులే విక్రయించాలని దుకాణదారులకు నా విజ్ఞప్తి. స్వదేశీ ఉత్పత్తులే కొనాలి.. విక్రయించాలి. పరిశ్రమలు, పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని రాష్ట్రాలు కల్పించాలి" అని ప్రధాని మోదీ

## ట్రంప్ ఎన్నడూ ప్రధాని మోదీని వ్యతిరేకించలేదు



**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీకి అమెరికా అధ్యక్షుడు ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ లాంటి ప్రపంచ అగ్రనేతలతో వ్యక్తిగత స్నేహం ఉందని, అందుకే ప్రధానిమోదీకి అసాధ్యాన్ని సుసాధ్యం చేసే సత్తా ఉందని నూతన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికార యంత్రాంగం భారత్‌పై భారీ వాణిజ్య సుంకాలను విధించినప్పటికీ, భారత్-అమెరికా సంబంధాలలో ఎటువంటి విఘాతం ఏర్పడబోదని ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్‌ల స్నేహాన్ని ఉదహరిస్తూ ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తన తొలి బహిరంగా సమావేశంలో పేర్కొన్నారు. భారతదేశంపై అమెరికా 50 శాతం సుంకం విధించినప్పటికీ ట్రంప్ .. మోదీ తనకు గొప్ప స్నేహితుడని చెబుతూనే ఉన్నారని, ట్రంప్ ఎన్నడూ తాను మోదీని వ్యతిరేకిస్తున్నానని చెప్పలేదని రాధాకృష్ణన్ పేర్కొన్నారు. మోదీకి ట్రంప్, పుతిన్, జిన్‌పింగ్ మంచి స్నేహితులేనని అందుకే ఆయన(మోదీ) అసాధ్యాలను సుసాధ్యం చేయగలరన్నారు. ప్రధాని మోదీ ప్రసంగాల ఆధారంగా రూపొందించిన నాలుగు పుస్తకాలను ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఆవిష్కరించారు. సందర్భంగా ప్రధాని మోదీ వ్యక్తిత్వాన్ని కొనియాడారు. సమస్యల పట్ల మోదీ వైఖరిని చాలా లోతుగా ఉంటుందని, ప్రజల మనోభావాలను విస్మరించని నేత ప్రధాని మోదీ అని, ఆయన ?ప్రసంగాలు ఎంతో అర్థవంతమైనవని అన్నారు. ప్రపంచ శక్తిగా ఎదగాలనే మన ఆకాంక్ష ఆధిపత్యం ద్వారా సాధ్యంకాదని, ప్రపంచ సంక్షేమం అనే ఆలోచన ద్వారా సమకూరుతుందని భారతదేశం నిరూపించిందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ మాట్లాడుతూ మన అతిపెద్ద సమస్య..ఇతర దేశాలపై ఆధారపడటమేనన్నారు. ప్రధాని మోదీ కూడా ఇదే విషయాన్ని చెప్పారన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే దార్శనికత, లక్ష్యాన్ని ప్రధాని మోదీ కలిగివుండి, ఆ దిశగా దేశాన్ని నడిపిస్తున్నారన్నారు.


## టారిఫ్‌లపై ఎందుకు స్పందించట్లేదంటే:

**ఇంటర్నెట్‌డెస్క్:** రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు మన ఎగుమతులపై అమెరికా 50శాతం సుంకాల భారం వేసిన సంగతి తెలిసిందే. దీనిపై ఇంతవరకు భారత్ నేరుగా స్పందించలేదు. ఈ విషయమై రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ప్రశ్న ఎదురైంది. దానికి ఆయన ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. "అవును ప్రభుత్వం ఇంతవరకు రియాక్ట్ కాలేదు. విశాల దృక్పథం, గొప్ప మనసు ఉన్నవారు ఏ విషయంపైనైనా వెంటనే స్పందించరు" అని బదులిచ్చారు. మొరాకో పర్యటనలో ఉన్న ఆయన.. అక్కడి ప్రవాస భారతీయులతో ముచ్చటిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

**పీఓకేపై కీలక వ్యాఖ్యలు..**

పాక్ ఆక్రమిత కశ్మీర్ శాంతియుతంగానే భారత్‌లో భాగమవుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. "దానంతట అదే పీఓకే మన పరిధిలోకి వస్తుంది. ఆ దిశగా అక్కడ డిమాండ్లు ఇప్పటికే మొదలయ్యాయి. ఐదేళ్లక్రితం జమ్మూకశ్మీర్‌లో భారత సైన్యాన్ని ఉద్దేశించి కూడా నేను ఇదే విషయం చెప్పాను. ఆ ప్రాంతంపై దాడి చేసి, స్వాధీనం చేసుకోవాల్సిన అవసరం లేదని, అది మనదేనని ఆనాడు అన్నాను. మేం భారత్‌లో భాగమేనని అక్కడే ప్రజలే అంటారు. ఆ రోజు ఎంతో దూరంలో లేదు" అని రాజ్‌నాథ్ వ్యాఖ్యలు చేశారు.

## నా రీల్స్ చూడటం తగ్గించండి సారూ..



**ఢిల్లీ:** తన రీల్స్ చూడటం ఆపండంటూ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఈవీఎంలపై రేఖా గుప్తా మాట్లాడుతున్నట్లుగా ఓ ఎడిటెడ్ వీడియోను సామాజిక మాధ్యమంలో నిన్న(ఆదివారం) కేజ్రీవాల్ షేర్ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించిన రేఖా గుప్తా.. తన వీడియోలు, రీల్స్ చూడటం తగ్గించి.. తన సొంత పార్టీపై దృష్టి పెట్టాలంటూ కేజ్రీవాల్‌కు చురకలు అంటించారు. ఎలక్ట్రిక్ బస్ డిపోకు శంకుస్థాపన చేసిన రేఖాగుప్తా.. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ.. "నేను కేజ్రీవాల్‌కు ఒకటి చెప్పాలనుకుంటున్నాను.. దయ చేసి నా వీడియోలు, ఇంటర్వ్యూలు, రీల్స్ చూడటం తగ్గించండి" అంటూ హితవు పలికారు. కేజ్రీవాల్ పంజాబ్ ప్రజలపై దృష్టి పెట్టాలి. అత్యంత ఘోరమైన వరద విపత్తును ఎదుర్కొన్న ఆ రాష్ట్రంలో బాధితులను ఆయన ఎప్పుడూ పరామర్శించలేదంటూ ఆమె విమర్శలు గుప్పించారు. "ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి మాటలను వక్రీకరించినందుకు మీరు సిగ్గుపడాలి. మీరు 11 సంవత్సరాలు ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్నారు. మీరు ఢిల్లీ అభివృద్ధిపై దృష్టి సారించి ఉంటే, ప్రజలు బాధలుపడేవారు కాదంటూ కేజ్రీవాల్‌పై రేఖాగుప్తా ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీపై కూడా ఢిల్లీ సీఎం తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. "కాంగ్రెస్ గెలిస్తే అది ప్రజల తీర్పు, మేము గెలిస్తే ఈవీఎంలు హ్యాక్ అయ్యాయా? ఈ ఫార్ములా ఎక్కడ రాసుంది? అంటూ ఆమె ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ఆయన చెప్పేవన్నీ అబద్ధాలే" అంటూ రేఖా గుప్తా మండిపడ్డారు.

# మండలి ఛైర్మన్‌పై అవిశ్వాసం?




**అమరావతి :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అతిపెద్ద షాక్ తప్పదా? శాసనమండలి కూటమి హస్తగతం కానుందా? మండలి చైర్మన్ పై వేటు తప్పదా? కోర్టులో ప్రతికూల తీర్పు రాబోతుందా? చైర్మన్ పై కూటమి అవిశ్వాస తీర్మానం పెట్టనుందా? అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పెద్ద నష్టం తప్పదా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శాసనమండలిలో స్పష్టమైన బలం ఉంది. అయితే చాలామంది ఎమ్మెల్సీలు పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కానీ ఇప్పటికే రాజీనామా చేసిన వారికి ఆమోదం లభించలేదు. చైర్మన్ మోసేన్ రాజు పెండింగ్లో పెట్టారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు.. చైర్మన్ ఫార్మేట్లో రాజీనామా లేఖలు పంపించినా ఆమోదానికి మాత్రం నోచుకోలేదు. చైర్మన్ మోసేన్ రాజు ఉద్దేశపూర్వకంగానే వాటిని తొక్కి పెట్టినట్లు ప్రచారం సాగుతోంది. అందుకే ఎమ్మెల్సీల రాజీనామా విషయంలో కూటమి వ్యూహం మార్చినట్లు తెలుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణ పరాజయం చవిచూసింది. దీంతో ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్సీలుపోతుల సునీత, కర్రీ పద్మశ్రీ, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, జయ మంగళం వెంకటరమణ, మర్రి రాజశేఖర్, జూకీయ ఖానం తదితర ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. మరికొందరు రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. కానీ మండలి చైర్మన్ మోసేన్ రాజు రాజీనామాలకు ఆమోదం తెలపడం లేదు. అలా ఆమోదం తెలిపిన మరుక్షణం వారి రాజీనామాలు అమల్లోకి వస్తాయి. మళ్లీ ఎన్నికలు జరిగి ఆ ఎమ్మెల్సీ స్థానాలు కూటమి ఖాతాల్లో పడతాయి. అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గి కూటమి బలం పెరుగుతుంది. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఆదేశాలతోనే చైర్మన్ మోసేన్ రాజు అలా వ్యవహరిస్తున్నట్లు ప్రచారంలో ఉంది.అయితే ఇటీవల జనసేనలో చేరిన ఎమ్మెల్సీ జయ మంగళం వెంకటరమణకోర్టును ఆశ్రయించారు. తన రాజీనామా వ్యవహారంలో కోర్టు ఆదేశాలు పాటించడం లేదని.. వాయిదాల మీద వాయిదాలు కోరుతున్నారని.. తనకు అనవసరంగా ఖర్చు అవుతుందని ఆయన పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్ విషయంలో ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తున్నారని ఆగ్రహించిన కోర్టు పదివేల రూపాయల జరిమానా విధించడం సంచలనంగా మారింది. దీంతో ఎమ్మెల్సీల రాజీనామా వ్యవహారంలో కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సరిగ్గా ఇదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీలు కూటమి పార్టీలో చేరారు. ఇదివరకే జయ మంగళం వెంకటరమణ జనసేనలో చేరారు. జాకీయా ఖానం, పోతుల సునీత బిజెపిలో చేరారు. తాజాగా మర్రి రాజశేఖర్, బల్లి కళ్యాణ చక్రవర్తి, కర్రీ పద్మశ్రీ టిడిపిలో చేరారు. దీంతో కోర్టు ఏదో ఒక తీర్పు ఇస్తుందన్న నేపథ్యంలోనే వీరంతా ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం సాగుతోంది.ఒకవేళ వీరి రాజీనామాలు ఆమోదం పొందితే మాత్రం వెనువెంటనే కూటమి మండలి చైర్మన్ మూసేన్ రాజు పై అవిశ్వాసం పెట్టే అవకాశం ఉంది. ఇప్పటికే వైసీపీ ఎమ్మెల్సీలు చాలామంది కూటమికి అనుకూలంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. వాస్తవానికి 2028 వరకు మోసేన్ రాజు ఎమ్మెల్సీ పదవి ఉంది. అప్పటివరకు ఆయన చైర్మన్గా కొనసాగే పరిస్థితి ఉండేది. కానీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత కూడా మోసేన్ రాజు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. అందుకే ఆయనపై అవిశ్వాసం పెట్టి తొలగించేందుకు సిద్ధపడుతున్నట్లు ప్రచారం సాగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# బొండాకు ఫ్రస్టేషన్ ఎందుకు



**విజయవాడ :** టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు జనసేన అంటే పడటం లేదా? ఆయన అసెంబ్లీ సమావేశాల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేయడాన్ని అనేక కోణాల్లో విశ్లేషణలు వెలువడుతున్నాయి. బొండా ఉమామహేశ్వరరావు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి రెండో సారి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే ఆయన ఈసారి మంత్రి పదవిని ఆశించారు. కానీ జనసేనతో పాటు టీడీపీలో ఉన్న కాపు సామాజికవర్గం నేతలకు ఎక్కువ మంత్రి పదవులు ఇవ్వాల్సి రావడంతో బొండా ఉమామహేశ్వరరావుకు తాను ఆశించినట్లు మంత్రి పదవి దక్కలేదు. భవిష్యత్ లోనూ దక్కుతుందన్న గ్యారంటీ మాత్రం కనిపించడం లేదు సామాజికవర్గం.. జిల్లా కోటాలో... ఎందుకంటే బొండా ఉమామహేశ్వరరావు కాపు సామాజికవర్గం కావడంతో పాటు కృష్ణా జిల్లా కావడంతో జిల్లా కోటాలో, సామాజికవర్గం కోటాలో ఆయనకు మంత్రి పదవి దక్కే అవకాశాలు భవిష్యత్ లో లేవన్నది అంచనా. ఎందుకంటే పొంగూరు నారాయణకు ఖచ్చితంగా కేబినెట్ లో కీలకంగా ఉంటారు. అదే సమయంలో కృష్ణా జిల్లా నుంచి ఇతర సామాజికవర్గానికి చెందిన నేతలకు మాత్రమే మంత్రి పదవి ఇవ్వాల్సి ఉంటుంది. అయితే జనసేన వల్లనే తనకు మంత్రి పదవి దక్కలేదన్న అక్కసు ఆయనలో స్పష్టంగా కనిపిస్తుంది. టీడీపీలో ఒక సంప్రదాయం ఉంది. ఏ సామాజికవర్గం వారిని ఆ సామాజికవర్గం వారి చేతనే విమర్శలు చేయిస్తారు. అలాడే టీడీపీ అధినాయకత్వం ఆదేశాల మేరకు అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారా? లేక ఆయన సొంతంగా తీసుకున్న నిర్ణయమా? అన్నది తేలాల్సి ఉంది. కాలుష్య నియంత్రణ మండలి విభాగానని కూడా చూస్తున్న పవన్ కల్యాణ్ ను నేరుగా విమర్శించకపో?యినా ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిత్వ శాఖపై విమర్శలు చేయడంతో జనసైనికులు మండిపడుతున్నారు. గతంలో అంటే 2019 లో కాపు సామాజికవర్గం టీడీపీ నేతగా బొండా ఉమామహేశ్వరరావు పవన్ కల్యాణ్ పై చేసిన విమర్శలను ఈ సందర్భంగా జనసైనికులు గుర్తు చేస్తున్నారు. అయితే దీనిపై పవన్ కల్యాణ్ కూడా ఒకింత సీరియస్ గానే ఉన్నట్లు కనపడుతుంది. ఈ విషయంలో ఆయన పర్యావరణ శాఖ అధికారుల నుంచి పూర్తి వివరాలను ఇప్పటికే తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దీనిపై ఒక రిపోర్టు ఇవ్వడానికి ఆయన సిద్ధమవుతున్నట్లు కనపడుతున్నారని అంటున్నారు. . బొండా ఉమామహేశ్వరరావు తన నియోజకవర్గం పరిధిలో ఒక కంపెనీపై కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేయడమే కాకుండా, న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించారని చెబుతున్నారు. కాలుష్యం వెదజల్లుతున్న ఆ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని కాలుష్య నియంత్రణ మండలిని బొండా ఉమామహేశ్వరరావు కోరారంటున్నారు. వెంటనే అధికారులు ఆ కంపెనీకి నోటీసులు ఇవ్వడమే కాకుండా చర్యలకు కూడా సిద్ధమవుతున్న సమయంలో తిరిగి ఫిర్యాదు చేసిన బొండా ఉమామహేశ్వరరావు చర్యలు తీసుకోవద్దని కోరినట్లు పవన్ కల్యాణ్ కు ఇచ్చిన నివేదికలో అధికారులు తెలిపినట్లు సమాచారం. అంటే ఇక్కడ ఏదో జరిగిందని పవన్ కల్యాణ్ కూడా అనుమానిస్తూ దీనిపై చంద్రబాబు వద్ద పంచాయతీ పెట్టాలని నిర్ణయించుకున్నారని సమాచారం. అయితే టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తాను లేవనెత్తిన ప్రశ్నలకు వెంటనే రియాక్ట్ అయ్యారని, వేగంగా స్పందించారని ట్వీట్ చేయడం చూస్తుంటే .. నాయకత్వం తలంటినట్లే కనిపిస్తుంది.

## వివాదం ముగిసినట్టేనా

ఏపీ అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ప్రశ్నోత్తరాల సమయంలో చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారణకు ఆదేశించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులపై బొండా ఉమా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో పాటు పవన్ పై తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. అసలు బొండా ఉమా ఏ ఉద్దేశంతో ఈ వ్యాఖ్యలు చేయవలసి వచ్చిందో పూర్తి స్థాయి విచారణకు పవన్ సిద్ధమయ్యారనే ప్రచారం సాగింది. ఈ ఎపిసోడ్ ను సీఎం చంద్రబాబు దృష్టికి కూడా తీసుకెళ్లాలని పవన్ అధికారులకు సూచించారని ప్రచారం జరిగింది. ఈ తరుణంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. పవన్ కల్యాణ్ నాయకత్వాన్ని పొగుడుతూ బొండా ఉమా ఎక్స్ వేదికగా వరుస ట్వీట్లు పెట్టారు.

'అసెంబ్లీలో ప్రస్తావించిన సమస్యను విని తక్షణమే స్పందించి పరిష్కరించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు నా ధన్యవాదాలు. ప్రజా సమస్యలపై ఇంత వేగంగా, నిష్పక్షపాతంగా చర్యలు తీసుకోవడం మీలో ఉన్న సేవా తపనకు నిదర్శనం. ఇలాంటి నాయకత్వం వల్లే ప్రజల్లో మీపై మరింత గౌరవం, విశ్వాసం, మంచి పేరు పెరుగుతోంది' అని బొండా ఉమా ట్వీట్ పెట్టారు. వివాదం ముగిసినట్లేనా? బొండా ఉమా కాలుష్య నియంత్రణ మండలి పనితీరుపై లేవనెత్తిన ప్రశ్నలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సభలో సమాధానం ఇచ్చారు. ఈ వీడియోను డిప్యూటీ సీఎం అధికారిక ఖాతాలో పోస్టు చేశారు. వీడియోపై స్పందిస్తూ?అసెంబ్లీలో తాను ప్రస్తావించిన సమస్యపై తక్షణమే స్పందించి పరిష్కరించిన డిప్యూటీ సీఎంకు ధన్యవాదాలు అని బొండా ఉమా ట్వీట్ చేశారు. దీంతో వివాదం ముగిసినట్లేనని పలువురు నెటిజన్లు ట్వీట్లు చేస్తు?న్నారు. బొండా ఉమాపై జనసైనికులు ఫైర్. విజయవాడలోని ఓ పరిశ్రమ వల్ల కాలుష్యం జరుగుతోందని, దానిని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు దృష్టికి తీసుకెళ్తే స్పందించలేదని ఎమ్మెల్యే బొండా ఉమా శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ కూడా అందుబాటులో ఉండడంలేదని అన్నారు. దీంతో జనసైనికులు హర్ట్ అయ్యారు. ఉదయం నుంచి బొండా ఉమాపై ఎక్స్ వేదికగా సెటైర్లు మారుమోగాయి. దీంతో డ్యామేజ్ కంట్రోల్ కు దిగిన బొండా ఉమా.. పవన్ పై పొగడ్తలు కురిపించారు

# జగన్ కు మాస్ ర్యాగింగ్

**విజయవాడ :** అసెంబ్లీ సమావేశాలకు రాను, రాబోను అని జగన్ ఖరాఖండిగా చెప్పేశారు. ప్రతిపక్ష నేత హోదా అనేది కేవలం ఒక సాకు మాత్రమే. అసెంబ్లీకి వస్తే 164మంది ఎమ్మెల్యేల మధ్య 11మందితో తాను నెగ్గుకు రాలేనని జగన్ కి తెలుసు. అందుకే జగన్ అసెంబ్లీకి మొహం చాటేశారు. మరి కూటమి ఊరుకుంటుందా. సామ, దాన, భేద, దండోపాయాలు ప్రయోగిస్తోంది. తొలి సమావేశాల్లో రఘురామకృష్ణంరాజు, జగన్ చెవిలో అసెంబ్లీకి రావాలని ప్రేమగా చెప్పారు. జగన్ కుదరదన్నారు. ఇప్పుడు అనర్హత వేటు అంటున్నారు. దీనికి కూడా జగన్ ఒక లాజిక్ రెడీగా పెట్టుకున్నారు. అయితే కూటమి నేతలు ఓ పట్టాన ఈ విషయాన్ని వదిలిపెట్టడం లేదు. పదే పదే జగన్ అసెంబ్లీకి రావాల్సిందేనంటూ రోజుకొకరు మీడియా ముందుకొచ్చి విమర్శిస్తున్నారు. ఈ మాస్ ర్యాగింగ్ ని జగన్ తట్టుకోగలరా? జగన్ చిన్నపిల్లాడా? అసెంబ్లీకి వెళ్లి అధ్యక్షా అని అనాలనేది చాలామంది కల అని, అయితే జగన్ పుణ్యమా అని ఆ కల వైసీపీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలకు లేదని ఎద్దేవా చేశారు మంత్రి వంగలపూడి అనిత. ప్రజా సమస్యలపై చర్చించడానికి అసెంబ్లీ ఒక మంచి వేదిక అని, ఆ వేదికను వాడుకోకపోవడం, తనతోటి గెలిచిన ఎమ్మెల్యేలను కూడా ఆవైపు వెళ్లొద్దని చెప్పడం సరికాదన్నారు. ఇక ప్రతిపక్ష నేత హోదాపై కూడా మంత్రి సెటైర్లు పేల్చారు. ప్రతిపక్ష హోదా కావాలని చిన్న పిల్లాడిలా జగన్ మారం చేస్తున్నారని, అదేమైనా చాక్లెట్టా, బిస్కెట్టా అని ప్రశ్నించారు. అది కూడా కరెక్టేకదా.. గత అసెంబ్లీ నుంచి చంద్రబాబు వెళ్లిపోయిన సందర్భాన్ని ఇటీవల వైసీపీ నేతలు గుర్తు చేస్తున్నారు. అయితే చంద్రబాబు తానొక్కరే అసెంబ్లీనుంచి వెళ్లిపోయారని తన ఎమ్మెల్యేలను మాత్రం అసెంబ్లీకి వెళ్లాలనే చెప్పారన్నారు అనిత. మరిప్పుడు జగన్ చేస్తున్నదేంటని ఆమె ప్రశ్నించారు. జగన్ తనతోపాటు గెలిచిన మిగతా ఎమ్మెల్యేలను కూడా అసెంబ్లీకి వెళ్లొద్దని చెబుతున్నారని, ఇదెక్కడి లాజిక్ అని నిలదీశారు. జగన్ రాకపోతే అసెంబ్లీ ఆగదని, వైసీపీ బ్యాచ్ అంతా రాజీనామా చేసి వెళ్లినా నష్టమేమీ లేదన్నారు అనిత. ఉప ఎన్నికలు జరిగితే వారు కూడా ఓడిపోతారని కౌంటర్ ఇచ్చారు. అనర్హత వేటు? అనర్హత వేటు నిబంధనపై జగన్ అమాయకంగా మాట్లాడటం హాస్యాస్పదం అని అన్నారు మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 188, 190(4) చదివితే అనర్హత వేటు గురించి ఏం రాసి ఉందో అర్థమవుతుందని జగన్ కి ఆయన సూచించారు. ఒకవేళ అది జగన్ కు అర్థం కాకపోతే న్యాయవాదులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు వరుసగా 60 రోజులు సభకు రాకపోతే అనర్హత వేటు వేయొచ్చని అన్నారు యనమల. అసెంబ్లీ రూల్స్.. తాజాగా అసెంబ్లీ రూల్స్ ని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు మరోసారి జగన్ కి గుర్తు చేశారు. జగన్ సహా వైసీపీ ఎమ్మెల్యేలందరూ ఆ రూల్స్ ని పాటించాలని సూచించారు. అసెంబ్లీలో పార్టీలకు ఎంత సమయం కేటాయించాలనేది వారి బలాబలాలపై ఆధారపడి ఉంటుందని, ఇండిపెండెంట్ ఎమ్మెల్యేకి కూడా మాట్లాడేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. మొత్తమ్మీద జగన్ అసెంబ్లీకి రావాలని కూటమి నేతలు కోరుకుంటున్నట్టు తెలుస్తోంద. అప్పట్లో చంద్రబాబుని ఇబ్బంది పెట్టినట్టే జగన్ ని కూడా ఇరుకున పెట్టాలనేది వారి ఆలోచన. అయితే జగన్ తెలివిగా తప్పించుకుంటున్నారు. ప్రతిపక్ష నేత హోదా పేరు చెప్పి అసెంబ్లీకి ఎగనామం పెట్టారు.

## అలాంటి వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

గాలి, నీరు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణ మండలిని బలోపేతం చేయాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది విధులపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు.

## విజయవాడ ఉత్సవ్ వైభవం దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తుంది

**అమరావతి** విజయవాడ ఉత్సవ్ ద్వారా ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవం దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తుందని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో జరుగుతున్న ఈ మహోత్సవం ప్రపంచంలోనే అతి పెద్ద పండుగ కార్నివల్‌గా నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. స్పీకర్ కార్యాలయంలో శాసనసభ్యులు బోండా ఉమా, గద్దే రామ్మోహన్, బోడె ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి విజయవాడ ఉత్సవానికి ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా గౌరవ స్పీకర్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు పున్నమి ఘాట్, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఎంజీ రోడ్, ఘంటసాల సంగీత కళాశాల, విజయవాడ ఎక్స్పో వేదికలపై జరిగే ఈ ఉత్సవం విజయవాడ సాంస్కృతిక గౌరవాన్ని మరింతగా పెంచుతుందని తెలిపారు. అమ్మవారి దసరా శోభాయాత్రల నడుమ జరుగుతున్న ఈ వేడుకల్లో భాగంగా 'ఒక్క నగరం %-% ఒకే ఉత్సవం' అనే భావనతో నిర్వహణ జరుగుతుందని స్పీకర్ అన్నారు. ఈ ఉత్సవం లో రాష్ట్ర ప్రజలందరూ పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. దేవి కనకదుర్గ అమ్మవారి దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.

## డిజిటల్ పాలన

-మొదటిపేజీ తరువాయి

ఈ-గవర్నెన్సు సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రభుత్వ శాఖల ద్వారా అందే పౌర సేవలను మరింత సమర్థంగా నిర్వహించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ లాంటి సాంకేతికత కీలకమని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఐటీ, ఈ - గవర్నెన్సు అంశాలతో పాలనలో మార్పులు వచ్చాయని ముఖ్యమంత్రి అన్నారు. కమ్యూనికేషన్ సంస్కరణల ద్వారా ప్రజా జీవనంలోనూ విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని స్పష్టం చేశారు. సాంకేతికతను అందిపుచ్చుకుని గతంలోనే ఉమ్మడి ఏపీలో ఈ-సేవ, మీ-సేవ ద్వారా ప్రభుత్వ శాఖలు అందించే పౌర సేవలను ప్రజల దగ్గరకు తీసుకెళ్లామని సీఎం అన్నారు. ఈ-ఫైల్స్, ఈ%-%కేబినెట్ లాంటి అంశాలతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఏర్పడిందని అన్నారు. అలాగే ఈ వ్యవస్థలను అమలు చేసే సమయంలో సైబర్ సెక్యూరిటీ కూడా అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఐటీతో వచ్చిన విస్తత ప్రయోజనాలను అందిపుచ్చు కోగలుగుతున్నామని అన్నారు. ఈ ప్రక్రియను మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు మనమిత్ర వాట్సప్ గవర్నెన్సును అమలు చేస్తున్నామని సీఎం వివరించారు. మొత్తం 751 పౌరసేవల్ని వాట్సప్ ద్వారా పౌరులకు అందిస్తూ పాలనను వారి మొబైల్ ఫోన్ల వరకూ తీసుకెళ్లామని స్పష్టం చేశారు. మరోవైపు సాంకేతికత కారణంగా పొరుగు రాష్ట్రాలతోనూ పోటీ పెరిగిందని సీఎం అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలతో కలిసి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. క్వాంటం కంప్యూటర్ సేవలను ప్రభుత్వాలు, విద్య, వైద్య సంస్థలు వినియోగించుకునే అవకాశం ఉందని సీఎం సూచించారు. క్వాంటం వ్యాలీతో ఇక్కడ ఓ ఎకో సిస్టం ఏర్పాటు అవుతోందని సీఎం తెలిపారు. క్వాంటం కంప్యూటర్లు, పరికరాల తయారీ సంస్థలు కూడా పెట్టుబడులతో ముందుకు వచ్చాయని ముఖ్యమంత్రి వివరించారు. టెక్నాలజీ పరంగా సేవలు, ఉద్యోగాలు, ఉత్పాదన తదితర రంగాలు కూడా వేగంగా మారుతున్నాయని ఈ పరిస్థితుల మధ్య వచ్చే 10 ఏళ్ల కాలం మన దేశానికి అత్యంత కీలకమని ముఖ్యమంత్రి అన్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన స్వదేశీ ఉత్పత్తుల నినాదాన్ని స్వాగతిస్తున్నట్టు తెలిపిన ముఖ్యమంత్రి.. దానికి అనుగుణంగా దేశంలో తయారయ్యే ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్స్ గా మారాలన్నారు. ఏపీలో వైద్య సేవలను టెక్నాలజీతో అనుసంధానం చేసే సంజీవని ప్రాజెక్టు చేపట్టామని ముఖ్యమంత్రి వెల్లడించారు. బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులను రూపొందిస్తున్నామని త్వరలో ఈ వ్యవస్థను మొత్తం దేశానికీ అమలు చేసేందుకు అస్కారం ఉందని అన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజలకు ఏమేరకు ఈజ్ ఆఫ్ లివింగ్ ను చేరువ చేశామన్న అంశాన్ని దష్టిలో ఉంచుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. గతంలో బీపీఓ విధానాన్ని అందిపుచ్చుకోవటం ద్వారా పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయని ఇప్పుడు కొన్ని యాప్ ల ద్వారా వచ్చే ఆర్థిక ప్రయోజనాలు విదేశాలకు వెళ్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. దీనిపై దష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. టెక్నాలజీలో మరో కీలకమైన అంశంగా సెమికండక్టర్ల పరిశ్రమ పైనా దష్టి పెట్టాలని అన్నారు. ఓ సెమీ కండక్టర్ పరిశ్రమను ఏపీకి కేటాయించటంపై ప్రధానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. సమీప భవిష్యత్తులో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్ సిటీ, మెడ్ టెక్ పార్కుల ద్వారా జాతీయ అభివద్ధిలో ఏపీ కూడా ప్రధాన భాగస్వామి అవుతుందని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిజిటల్ ఏపీ సంచికను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ కె.విజయానంద్ తో పాటు కేంద్ర ఐటీ మంత్రిత్వశాఖ, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## కుయ్.. కుయ్.. మూగబోతోంది

-మొదటిపేజీ తరువాయి

ఉరివేస్తోంది" అంటూ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

పాడేరు సమీపంలోని ముల్లుమెట్టకు చెందిన నిండు గర్భిణీని ఆస్పత్రికి తరలించేందుకు 108 రాకపోవడంతో ఆటోను ఆశ్రయించాల్సి వచ్చింది. చివరకు ఆటోలోనే ప్రసవం జరిగింది. వైద్యం అందక ఆటోలోనే శిశువు మరణించింది. వైఎస్సార్‌సీపీ హయాంలో అంబులెన్స్‌లు, పట్టణ ప్రాంతాల్లో ఫోన్‌చేసిన 15 నిమిషాల్లోగా 108 రావాలన్న నిబంధన ఉంటే, దాన్ని అధిగమిస్తూ 12-14 నిమిషాల్లోనే చేరుకునేవి.

..గ్రామీణ ప్రాంతాల్లో 20 నిమిషాల్లో చేరుకోవాలని నిబంధన ఉంటే, 16-17 నిమిషాల్లోనూ, గిరిజన ప్రాంతాల్లో 30 నిమిషాల్లో చేరుకోవాలని నిబంధన ఉంటే, దీన్నికూడా అధిగమిస్తూ 22.12 నిమిషాల్లోనే చేరుకుని 108లు సేవలందించాయి. మరి ఎందుకు ఇప్పుడు చేరుకోవడంలేదు?. ఫోన్ చేసినా ఎందుకు రావడంలేదు?. ప్రభుత్వం అన్నది పని చేస్తేనే కదా?. కలెక్షన్ల మీద తప్ప ప్రజల మీద ధ్యాస ఉంటేకదా?" అంటూ వైఎస్ జగన్ నిలదీశారు.

## 04 పట్టు చీరల కోసం కుస్తీలు

**కాకినాడ :** పట్టు చీరలంటే మహిళలకు విపరీతమైన పిచ్చి.. అలాంటి పట్టు చీరలు ఉచితంగా ఇస్తానంటే ఎవరు వద్దంటారు. అసలే వచ్చేది దసరా.. అమ్మవారి ఆలయానికి పట్టుచీరలో వెళ్లాలని ప్రతి మహిళ అనుకుంటుంది. అలాంటి పట్టు చీరల ఫ్రీగా వస్తున్నాయని తెలియడంతో భారీగాతరలి వచ్చారు అక్కడి మహిళలు. దీంతో అనుకున్నవాటి కంటే ఎక్కువ చీరలు తెప్పించి పంపిణీ చేశారు దాతలుతూర్పుగోదావరి జిల్లా, గోకవరంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దసరా కానుకగా మహిళలకు పట్టు చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ విషయం తెలిసిన స్థానికంగా ఉన్న మహిళలు చీరల కోసం భారీగా తరలి వచ్చారు. అయితే ఇక్కడ 2వేల పట్టు చీరలు పంపిణీ చేయాలనుకున్న ఆయన మహిళలు భారీగా రావడంతో వాటి సంఖ్యను.. మరిన్ని చీరలు తెప్పించి ఐదువేల చీరల వరకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో అమ్మవారి హంసగా ప్రతి ఒక్క మహిళ కూడా పట్టుచీరలు ధరించి భక్తి శ్రద్ధలతో హిందూ ధార్మికతను మరింత పెంపొందించాలనే ఉద్దేశంతోనే ఈ చీరలు పంపిణీ కార్యక్రమానికి ముందడుగు వేశానంటూ కంబాల శ్రీనివాసరావు వెల్లడించారు.గత మూడు రోజుల కిందట ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కుల మతాలకు అతీతంగా 8,000 మందికి పైగా పట్టుచీరలు పంపిణీ కార్యక్రమం చేశామని, ఇందులో భాగంగానే దసరా ఉత్సవాలకు కూడా మరో రెండు వేల మంది మహిళలకు చీరల పంపిణీ చేయడానికి శ్రీకారం చుట్టామన్నారు. బంగారు వరలక్ష్మి కానుక ద్వారా 600 మందికి బంగారు రూపంలో పంపిణీ చేసిన.. రెండు నెలలు గడవక ముందే మళ్లీ కంబాల కానుక.. వనితల వేడుక అనే కార్యక్రమం ద్వారా పట్టుచీరల పంపిణీ చేశామని తెలిపారు.మహిళల్లో ఆధ్యాత్మికంగా చైతన్యం పెంపొందించేందుకు నిరంతరం సేవ చేసుకుంటాననంటూ, వారికి ఏ సహాయం కావాలన్నా కంబాల కార్యాలయం ఎప్పుడూ తెరిచి ఉంటుందని ఆయన అన్నారు.

## సంపాదకీయం

# గేమ్ ఛేంజర్‌గా జీఎస్టీ సంస్కరణ

పెద్ద నోట్ల రద్దు, కరోనా పీడ దినాలు.. ఇలా అనేక సందర్భాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన అలా ప్రసంగించిన ప్రతి సందర్భంలోనూ సంచలన విషయాలను పంచుకున్నారు. ఆ విషయాలన్నీ జాతిని జాగృతం చేసే దిశగా నడిచాయి. విప్లవాత్మక మార్పులకు నాంది పలికాయి. తాజాగా నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈసారి కూడా సంచలన విషయాలను పంచుకున్నారు.అమెరికా హెచ్ వన్ బీ వీసాల మీద తీసుకున్న నిర్ణయం.. ఓట్ చోరీ.. నేపాల్ దేశంలో ఆందోళనలు.. ఇన్ని పరిణామల మధ్య నరేంద్ర మోడీ ఏదో ఒక కీలక విషయాన్ని వెల్లడిస్తారని.. సంచలన విషయాలను ప్రకటిస్తారని ప్రచారం జరిగింది. దానికి తగ్గట్టుగానే నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. సంచలన విషయాలను వెల్లడించారు.. ఇటీవల కాలంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భారతదేశంలో కూడా నేపాల్ మాదిరిగానే జెడ్ జనరేషన్ ఉద్యమం వస్తుందని వ్యాఖ్యానించారు . ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని.. ఏ క్షణమైనా సరే మనదేశంలో పెను ప్రకంపనలు చోటు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ మాటలు ఏ రాజకీయ నాయకుడు అన్నా పెద్దగా పట్టింపు ఉండేది కాదు. రాహుల్ గాంధీ ఈమాటలు అనడంతో సాధారణంగానే చర్చ మొదలైంది. దీనిపై బీజేపీ కూడా ఘాటుగానే స్పందించినప్పటికీ.. మోడీ మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడలేదు. దేశంలో నవరాత్రి ఉత్సవాలు మొదలవుతున్నాయి. దాంతోపాటు జీఎస్టీ బచత్ ఉత్సవం కూడా మొదలవుతుంది. ఐదు శాతం, 18% జిఎస్టి స్లాబులు మాత్రమే అమల్లోకి వస్తాయి. దీంతో ప్రతి ఇంట్లో సంతోషం వెల్లి విరుస్తుంది. ఈ సంస్కరణ భారతదేశ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుంది. ఆత్మనిర్భర్ దిశగా ఇది కీలకమైన ముందడుగు. గతంలో ప్రతి చోట రకరకాల పన్నులు విధించేవారు. ప్రజలను ఇబ్బందులు పెట్టేవారు. ప్రజలను గందరగోళం నుంచి బయటపడడానికి జీఎస్టీ అమల్లోకి వచ్చింది. వన్ నేషన్ వన్ టాక్స్ స్వప్నం సాకారం అయింది. సరికొత్త చరిత్ర సృష్టించేందుకు ఈ సంస్కరణలు తోడ్పడతాయి. ఫలితంగా పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుందని నెక్ట్స్ జెన్ జీఎస్టీ ఉత్సవం ప్రారంభమవుతుందని" నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో రాహుల్ గాంధీ సమయం దొరికిన ప్రతి సందర్భంలోనూ జనరేషన్ జెడ్ తరాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. వారిలో నేపాల్ తరహాలో ఉద్రేకాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రధాని మాత్రం అలాంటివి చేయకుండా ఈ జనరేషన్ కు జీఎస్టీ మార్పుల వల్ల లాభం జరుగుతుందని పేర్కొన్నారు. యువత వల్లే దేశం ఈ స్థాయిలో ఉందని.. వారి కోసం ఏమైనా చేస్తామని ప్రకటించారు. తద్వారా రాహుల్ గాంధీ ఆశలపై నీళ్లు చల్లారు నరేంద్ర మోడీ.జీఎస్టీ స్వరూపంలో కేంద్రం కీలక మార్పులు తీసుకొచ్చింది. ఇకపై స్టాండర్డ్ , మెరిట్ పేరుతో జీఎస్టీలో రెండే శ్లాబులు ఉంటాయి. వాటిలో ఒకటి 5% కాగా రెండోది 18%.గుట్కా, పొగాకు, పొగాకు ఉత్పత్తులు, సిగరెట్లపై మినహా మిగిలిన ఉత్పత్తులపై పన్ను మార్పులు అమల్లోకి వచ్చాయి. తలనూనెలు, కార్న్‌ఫ్లేక్స్, టీవీలు, వ్యక్తిగత ఆరోగ్య ఉత్పతులు వంటివాటిపై పన్ను తగ్గనుంది. రోటీ, పరోటాలపై జీఎస్టీ సున్నా. ప్రాణాధార ఔషధాలపై ఎటువంటి పన్ను లేదు. ఖరీదైన కార్లు, పొగాకు ఉత్పత్తులు-సిగరెట్లపై ప్రత్యేకంగా 40 శాతం స్లాబును ప్రతిపాదించారు. దాదాపుగా వ్యక్తిగత వస్తువులన్నింటికీ పన్ను తగ్గించడం ద్వారా దేశీయ వినిమయాన్ని పెంచి.. అమెరికా సుంకాల భారం నుంచి కొంత ఉపశమనం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశీయ వాణిజ్యాన్ని పరుగు పెట్టించేందుకు, వినియోగాన్ని గణనీయంగా ప్రోత్సహించే దిశగా నిర్ణయాలు తీసుకున్న జీఎస్టీ మండలి.. పండగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చింది. వ్యక్తిగత, ఆరోగ్య బీమా పథకాలపై జీఎస్టీ రద్దు చేయడం.. కోట్ల మందికి బీమాను చేరువ చేసేందుకు ఉపయోగపడనుంది. అన్ని నిర్ణయాలనూ ఏకాభిప్రాయంతో తీసుకున్నామని, ఏ ఒక్క రాష్ట్రం వీటిని వ్యతిరేకించలేదని నిర్మలా సీతారామన్ తెలిపారు.సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై స్థూలంగా ఒక ప్రతిపాదనను కేంద్రం రూపొందించింది. దీనిపై జీఎస్టీ మండలి ఉమ్మడిగా నిర్ణయం తీసుకుంది. జీఎస్టీ రేట్లలో కొత్త మార్పులతో చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు జరుగుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రధానంగా ఇన్సూరెన్స్ రంగానికి జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. అన్ని రకాల హెల్త్, లైఫ్, టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీలపై జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. ఈ క్రమంలో ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గుతుంది బీమా రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ తగ్గింపు పూర్తిస్థాయిలో అమలు కాకపోవచ్చనే అంచనాలూ లేకపోలేదు. రాష్ట్రాల ఆదాయాన్ని 14 శాతం పెంచి, రక్షించాలని జీఎస్టీ విధానాన్ని రూపొందించగా.. గత అయిదేళ్లలో రాష్ట్రాలు రూ.63,265 కోట్లు అదనంగా పొందాయని తెలిపింది. జీఎస్టీ ఆదాయం పెంచుకోవడం ద్వారా ప్రతి రూ.100 జీఎస్టీలో రాష్ట్రాలకు దాదాపు రూ.70.5 వస్తున్నట్లు వివరించింది. జీఎస్టీ ప్రవేశ పెట్టినప్పుడు రాష్ట్రాలకు అయిదేళ్ల వ్యవధిలో 14 శాతం వార్షిక ఆదాయ పెరుగుదలకు హామీ ఇచ్చారు. విలాస వస్తువులు, హానికర ఉత్పత్తులపై సెస్ వసూలు చేసి, ఆదాయ లోటును భర్తీ చేస్తామనీ పేర్కొన్నారు. కానీ, కరోనా మహమ్మారి కారణంగా ఆదాయ లోటు పెరిగింది. కేంద్రం రూ.2.69 లక్షల కోట్ల రుణాలు తీసుకుని, ఆ మొత్తాన్ని రాష్ట్రాలకు అందించింది. మొత్తంగా రాష్ట్రాలు రూ.9.14 లక్షల కోట్ల పరిహారం పొందాయి. ఇది హామీ ఇచ్చిన మొత్తంతో పోలిస్తే రూ.63,265 కోట్లు అధికమని ఎస్‌బీఐ రీసెర్చ్ పేర్కొంది.2025-26 ఆర్థిక సంవత్సరంలోనూ రాష్ట్రాలు జీఎస్టీ పేరంగా నికర ఆదాయంతోనే ఉంటాయని ఎస్‌బీఐ రీసెర్చ్ అంచనా వేసింది. 9.5 శాతం నికర జీఎస్టీ రేటుతో అదనంగా రూ.52,000 కోట్ల ఆదాయం వస్తుందని, దీంట్లో రాష్ట్రాలకు, కేంద్రానికి రూ.26,000 కోట్ల చొప్పున వస్తుందని వివరించింది. రాష్ట్రాల వారీగా అంచనాలు కూడా నివేదికలో పేర్కొంది. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌కు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ అంచనా ఆదాయం రూ.35,863 కోట్లుగా ఉండగా, జీఎస్టీ సవరణ అనంతరం రూ.52,622 కోట్ల వరకూ ఆదాయం లభిస్తుందని ఎస్‌బీఐ రీసెర్చ్ అంచనా వేసింది. అంటే, రూ.16,759 కోట్ల వరకూ ఆదాయం పెరగనుందని పేర్కొంది. తెలంగాణ విషయానికి వస్తే.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ఆదాయం రూ.42,075 కోట్లు వచ్చే అవకాశం ఉండగా, సవరణ తర్వాత రూ.8,705 కోట్లు అదనంగా మొత్తం రూ.50,779 కోట్లు రావొచ్చని నివేదిక వెల్లడించింది. గతంలో జులై 2018, అక్టోబరు 2019లో రేట్లు తగ్గించినప్పుడు తాత్కాలికంగా 3-4% రాబడి తగ్గినా తర్వాత 5-6% వృద్ధితో రాష్ట్రాలకు మరింత ఆదాయం వచ్చిందని పేర్కొంది. మొత్తంగా రూ.లక్ష కోట్ల అదనపు ఆదాయం వచ్చిందని పేర్కొంది. జీఎస్టీ వ్యవస్థ గిరాకీని పెంచడమే కాకుండా, పన్ను వ్యవస్థను సరళీకరించిందని తెలిపింది.గత ఎనిమిదేళ్ల జీఎస్టీ ఆదాయాన్ని విశ్లేషించినా అంత కంగారు పడాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. దేశంలో జీఎస్టీ ప్రవేశపెట్టినప్పుడు కూడా పలురకాల పన్నులు ఎత్తేసి.. ఒకటే పన్ను అంటే ఆదాయం తగ్గుతుందని భయపడ్డారని గుర్తుచేశాయి. కానీ వాస్తవం వేరేగా ఉందని గణాంకాలు రుజువు చేశాయని తెలిపాయి. జీఎస్టీ ఆదాయ స్థిరీకరణకు కాస్త సమయం పట్టిందని, ఒక్కసారి జీఎస్టీ ఆదాయ స్థిరీకరణ జరిగిన తర్వాత.. పన్ను వసూళ్లు క్రమంగా పెరిగాయని విశ్లేషించాయి. ఇప్పుడు కూడా నష్టాలు, వాటిని పూడ్చుకోవడంపై పక్కా అంచనాలు వేసుకున్నాకే.. కేంద్రం జీఎస్టీ హేతుబద్ధీకరణ నిర్ణయం తీసుకుందని చెబుతున్నాయి.

# విప్లవమా.. సాధ్యమా?





నేపాల్‌లో అరాచక విప్లవంతో పార్లమెంటు, సుప్రీంకోర్టును తగులబెట్టి, పాలకులను సజీవంగా దహనం చేసిన తరువాత చాలామంది చిత్రమైన మేధావులు ఇండియాలో కూడా ఇలాంటి విప్లవం వస్తుందా? అనే చర్చలు సాగిస్తున్నారు. అధికారంలో ఉన్న రాజకీయ పక్షం అందరికీ నచ్చవచ్చు, నచ్చకపోవచ్చు. కానీ ఈ దేశంలో నేపాల్ తరహా విప్లవం ఎప్పటికీ రాదు. నేపాల్ అనేది మన దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఒక రాష్ట్రం లాంటిది. ఒక రాష్ట్రంలో నేపాల్‌ను మించిన విధ్వంసం జరగవచ్చు.. కానీ ఇది సువిశాల భారతదేశం. ఇక్కడ ఏదో ఒక రాష్ట్రంలో అల్లర్లు చెలరేగినంత మాత్రాన దేశంలో నేపాల్ లాంటి విప్లవం వస్తుందని కలలు కంటే దేశం గురించి అవగాహన లేనట్టే. ఒకవైపు నేపాల్ తరహా విప్లవం గురించి చర్చలు జరుగుతున్న సమయంలోనే మావోయిస్టుల నుంచి ఆసక్తికరమైన ప్రకటన వచ్చింది. రెండుమూడు దశాబ్దాల క్రితం జర్నలిస్టులు నక్సల్ నాయకుడిని ఇంటర్వ్యూ చేసి వస్తే హీరో ఇమేజ్ వచ్చేది. నక్సల్ నాయకుడి ఇంటర్వ్యూ మీడియాలో హైలైట్ అయ్యేది. అలాంటిది మావోయిజానికి ఆయుధం ఊపిరి లాంటిది. అలాంటి ఊపిరినే వదిలేస్తాం అని మావోయిస్టులు ప్రకటిస్తే మీడియాలో పెద్దచర్చలు లేవు. ఒకరోజు మామూలు వార్త తప్ప అంతకుమించి ప్రచారం లేదు. ఒకవేళ ఈ ప్రకటన మావోయిస్టుల పేరుతో ఎవరో విడుదల చేసిన తప్పుడు ప్రకటనా? అనే అనుమానం రావడం సహజం. అలా తప్పుడు ప్రకటన అయి ఉంటే అదేరోజు లేదా మరుసటి రోజు 'ఆ ప్రకటన మేం విడుదల చేయలేదు, తప్పుడు ప్రకటన' అని మావోయిస్టులు ఖండన విడుదల చేసేవారు. సెప్టెంబర్ 17న ప్రకటన విడుదలైతే ఐదురోజులు గడిచినా వారి నుంచి ఖండన ప్రకటన రాలేదు. కాబట్టి అది మావోయిస్టుల ప్రకటన అనే నిర్ధారణకు రావచ్చు. ఆయుధ పోరాటాన్ని నిలిపివేసి, శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నామని మావోయిస్టు అధికార ప్రతినిధి అభయ్ ప్రకటించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, లేదా వారి ప్రతినిధులతో చర్చలకు సిద్ధంగా ఉన్నట్టు మావోయిస్టులు ప్రకటించారు. దీనిపై కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదు. ఈ ప్రకటనకు ముందే అమిత్ షా గతంలో దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 ఉంటే ఇప్పుడు ఆరుకు పడిపోయాయని, 2026 మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించనున్నట్టు ప్రకటించారు. నక్సలిజం సంపూర్ణ నిర్మూలనకు కేంద్రం దూకుడుగా వ్యవహరిస్తుండటం తో కొంత ఊపిరి పీల్చుకొనే అవకాశం కోసం మావోయిస్టులు ఆయుధాలు వదిలి శాంతి చర్చలకు సిద్ధం అవుతున్నట్టు భావించవచ్చు.

అయితే 'పూర్తిగా నిర్మూలించే అవకాశం చేతిలో ఉన్నప్పుడు చర్చలు ఎందుకు? సమస్యను శాశ్వతంగా లేకుండా చేసుకోవాలి' అనేది కేంద్ర ప్రభుత్వం ఉద్దేశం కావచ్చు. అందుకే స్పందించడం లేదేమో. నేపాల్‌లో కూలిపోయిన ప్రభుత్వం అంతకుముందు తీవ్రవాదాన్ని నమ్ముకొన్న నక్సలైట్లదే. ఓ రెండు మూడు దశాబ్దాల క్రితం ఆంధ్రప్రదేశ్ నేపాల్ కారిడార్, శ్రీలంక కారిడార్ అంటూ నక్సల్స్‌కు సంబంధించిన వార్తలు తెలుగు మీడియాలో సైతం తెగ కనిపించేవి. ఆంధ్రప్రదేశ్ %-% నేపాల్ మావోయిస్టుల మధ్య బంధం ఎంత బలంగా ఉండేదో కానీ తెలుగు మీడియాలో మాత్రం వీరి బంధంపై కథలుకథలుగా వార్తలు కనిపించేవి. నక్సల్స్ చేతికి అధికారం వస్తే ఎలా పాలిస్తారో నేపాల్ పాలకులు బాగా అర్థం అయ్యేట్టు చూపించారు.

ప్రజాస్వామ్యంలో ఎన్ని లోపాలు ఉన్నా ప్రజలకు తమ ఓటు ద్వారా పాలకులను శిక్షించే అవకాశం ఉంటుంది. మార్చే అవకాశం ఉంటుంది. ప్రజల అభిమానం పొంది అధికారంలోకి రావడం వేరు, ఆయుధం చేపట్టి భయపెట్టి అధికారం చెలాయించడం వేరు. నేపాల్‌లో నిరుద్యోగం, అవినీతి పెరిగిపోవడం, అదే సమయంలో పాలకుల పిల్లల విచ్చలవిడి జీవన విధానం నేపాల్ నవతరాన్ని విప్లవానికి ప్రేరేపించింది. మన దేశంలో అవినీతి లేదా? నాయకులు, వారి పిల్లలు విలాసవంతమైన జీవితం గడపటం నిజం కాదా? అంటే నేపాల్‌ను మించిన అవినీతి ఉండవచ్చు, నాయకులు, అధికారులు, వారి సంతానం అంతకుమించి అక్రమ సంపాదనతో విలాసవంతమైన జీవితం గడుపుతూ ఉండవచ్చు. అయినా ఇక్కడ విప్లవం రాదు. దేశంలోని మెజారిటీ ప్రజలు సంస్కరణలను స్వాగతిస్తారు. ఈ దేశం జీన్స్‌లోనే మార్పునకు, సంస్కరణలకు స్వాగతం పలికే తత్త్వం ఉంది.మార్పునకు స్వాగతం పలికే తత్త్వం, సంస్కరణలను స్వీకరించే తత్త్వం ఉన్న చోట విప్లవానికి అవకాశం లేదు. అత్యవసర పరిస్థితిని దేశమంతా వ్యతిరేకించి, శక్తివంతమైన నాయకురాలు ఇందిరాగాంధీని సైతం ఓడించారు. రెండేండ్లు గడిచిన తర్వాత అదే ఇందిరాగాంధీని అందల మెక్కించారు. నేపాల్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, శ్రీలంక తరహాలో పాలకులను హత్య చేయడం, ఉరి తీయడం, పార్లమెంట్ భవనాన్ని తగులబెట్టడం ఇక్కడ ఊహించలేం. లోపాలుంటే ఉండవచ్చు, నిరక్షరాస్యత ఉండవచ్చు. కానీ మన దేశంలో ప్రజాస్వామ్యం ఎంతో కొంత పరిణతి చెందింది. పార్లమెంటు, సుప్రీంకోర్టు అంటే మనకు దేవాలయాలంత పవిత్రమైనవి. మరోవైపు ఆర్థిక సంస్కరణల తర్వాత దేశంలోని యువతలో ఎక్కువగా కెరీర్ పట్ల ఆసక్తితో పెరిగింది. తెలంగాణలో ఒకప్పుడు తీవ్రవాద ప్రభావం ఎక్కువగా ఉండేది. ఆర్థిక సంస్కరణల తరువాత పూర్తిగా మారింది. గతంలో తెలంగాణలో ఏ గ్రామానికి వెళ్లినా తీవ్రవాదుల ప్రభావం కనిపించేది. ఇప్పుడు తెలంగాణలో ఏ మారుమూల గ్రామానికి వెళ్లినా అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో మంచి ఉద్యోగాల్లో ఉన్న యువత గురించి వింటున్నాం. అంతేకాకుండా మన దేశంలోని ఒక రాష్ట్రం అంత ఉండే నేపాల్‌లో విప్లవం పేరుతో అరాచకం సాధ్యమైంది. కానీ, సువిశాల భారతదేశంలో సాధ్యం కాదు. మణిపూర్, పంజాబ్, కాశ్మీర్ వంటి రాష్ట్రాల్లో కొన్ని అరాచక సంఘటనలు జరగకపోలేదు. ఇలాంటి సంఘటనలు ఆ ఒక్క రాష్ట్రమే కాదు మొత్తం దేశం తన శక్తిని ఉపయోగించి అణచివేస్తుంది. అందువల్ల నేపాల్ విప్లవ ప్రభావం మీడియా వార్తల్లో తప్ప ప్రజల్లో పెద్దగా ఉండదు. ఇప్పుడు యువత అడవుల గురించి కాదు కెరీర్ గురించి ఆలోచిస్తోంది.

# దయనీయుడు కాకూడదు!

'మానవుడే మహనీయుడు, శక్తియుతుడు, యుక్తిపరుడు, మానవుడే మాననీయు'డంటాడు కవి ఆరుద్ర ఒక సినీ గీతంలో! సందేహమేముంది? ఆయనే అన్నట్టు, మంచిని తలపెడితే మనిషికి అడ్డే లేదు, దివిజ గంగ భువి దించిన భగీరథుడు మానవుడే, సృష్టికి ప్రతిసృష్టి చేయు విశ్వామిత్రుడు నరుడేబీ చంద్రలోకమైన, దేవేంద్రలోకమైన బొందితో జయించి భువికి తిరిగి రాగలిగినవాడూ మానవుడే! కానీ, అంతటి మహనీయుడు కూడా ఒక్కోసారి దయనీయుడై పోతాడు. ఎంతో ముందుకు చూడగలిగి కూడా తరచూ హ్రస్వ దృష్టికి లోనవుతాడు. పదిమందికీ మంచిని తలపెట్టేవాడు కూడా స్వప్రయోజనాన్ని మరిగి చివరికి సొంతానికే చేటు తెచ్చుకుంటాడు. సర్వతోముఖ వికాసం మనిషికి వరమే కానీ, తనకు తనే చెరుపు చేసుకునే బహుముఖ వైఫల్యం పెనుశాపం. అసాధారణ వర్షాల కారణంగా హిమాలయ ప్రాంత రాష్ట్రాలు అతలాకుతలమవుతున్నాయి. హఠాత్తుగా అతివృష్టి, మెరుపు వరదలు, మట్టిపెళ్ళలు విరిగిపడటం వగైరా ఉత్పాతాల కారణంగా ఈ సంవత్సరం ఇప్పటికి దాదాపు మూడు వేల మంది మరణించారు, లక్షల కోట్ల విలువైన ఆస్తినష్టం సంభవించింది. అడ్డూ అదుపూ లేని పట్టణాభివృద్ధి, అడవుల నిర్మూలన, రోడ్ల నిర్మాణం, విస్తరణ, మౌలిక సదుపాయాల కల్పన మొదలైన అభివృద్ధి చర్యలను ఇందుకు కారణంగా పర్యావరణ వాదులు ఎత్తిచూపుతున్నారు. ఇటువంటివి లేని రోజుల్లో కూడా ఇలాంటి ప్రమాదాలు జరిగిన సంగతిని కొందరు ఉదాహరిస్తున్నారు. కారణమేమైనా ప్రాణనష్టం, ఆస్తినష్టం కళ్లముందు కటిక నిజాలు. పటిష్ఠమైన ముందస్తు హెచ్చరిక యంత్రాంగాన్ని ఇప్పటికీ ఏర్పరచుకోలేక పోవడం %-% దీనంతటి వెనుకా మహనీయుడైన మానవుడి పరంగా చెప్పుకోవలసిన ఒకానొక వైఫల్యం. దీనికితోడు, దేశంలో ప్రకృతి విపత్తులకు గురికాగల ప్రాంతాల గురించిన గణాంకాలు గుండె గుభేలుమనిపిస్తాయి. ఏకంగా 27 రాష్ట్రాలూ, కేంద్ర పాలిత ప్రాంతాలూ ఇందులోకి వస్తాయి. వ్యవసాయ యోగ్యమైన 68 శాతం భూమి ఏ క్షణంలోనైనా అనావృష్టికి గురికావచ్చు, 15 శాతం ప్రాంతంలో ఉన్నట్టుండి రాళ్ళవర్షం కురవచ్చు, 12 శాతం ప్రాంతంలో మెరుపు వరదలు సంభవించవచ్చు. ఈ విపత్తులు ఏటా పెరగడమే తప్పే తగ్గే అవకాశం లేదట! శాస్త్ర, సాంకేతిక, పారిశ్రామిక అభివృద్ధిలో మానవుడి బుద్ధి ఎంతో చురుగ్గా పని పనిచేయడం ఎంతైనా శ్లాఘనీయమేబీ అభివృద్ధిని ప్రజలకు మరింత సుఖమయ జీవన యోగ్యంగా మలచే దిశగా శరవేగంతో కదలడమూ అభినందనీయమేబీ కానీ, దానిని అంటిపెట్టుకుని వచ్చే సమస్యల నివారణలో మాత్రం అతని అడుగు చురుగ్గా పడటం లేదు. దాంతో అభివృద్ధి అస్తవ్యస్తానికీ, అభద్రతకూ చిరునామా అవుతోంది. దేశంలోని మహా నగరాలలో రోడ్ల



పరిస్థితే ఇందుకు మరో ఉదాహరణ. ఆయా నగరాలలో జనాభా పెరుగుదలా, కొత్త జనావాసాల విస్తరణా, రాకపోకల అవసరాలూ, వాహనాల పెంపూ విమాన వేగాన్ని అందుకున్నాయిబీ కానీ, ఆ దామాషాలో రోడ్ల నిర్వహణా, ఇతర వసతుల కల్పనలో ప్రభుత్వాల ప్రణాళికలు ఎడ్లబండి వేగంతో నడుస్తున్నాయి. అనేక నగరాలలో రాకపోకల రద్దీ ఎంతటి సమస్యాత్మక స్థాయికి చేరిందంటే, జనం గంటల తరబడి కాలాన్ని ట్రాఫిక్ జామ్ లోనే గడపవలసి వస్తోంది, ఎంతో విలువైన ఉత్పాదక సమయం రోడ్లపాలైపోతోంది.

రకరకాల జీవనోపాధి పనుల మీద తిరిగే జనాలను అది మానసికంగా విపరీతమైన ఒత్తిడికి గురిచేసి ఆర్థిక సమస్యలతోపాటు ఆరోగ్య సమస్యలనూ తెచ్చిపెడుతోంది. ఈ ఏడాది తొలి అయిదారు మాసాల్లోనే దేశవ్యాప్తంగా నగరాల రోడ్లపై సంభవించిన దుర్ఘటన మరణాలు వేలసంఖ్యను దాటిపోయాయి. అయినాసరే, పౌరరవాణా సదుపాయాల అభివృద్ధీ వగైరాలు కాగితాల దశను దాటి కార్యరూపం ధరించడానికి ఏళ్లూపూళ్లూ పట్టిపోతోంది. మొత్తంమీద కవి చెప్పినట్టు గ్రహరాశుల నధిగమించి ఘనతారల పథము తొక్కగలిగిన మహనీయుడే తన లోకాన్ని సర్వతోభద్రంగా మార్చుకోవడంలో విఫలమవుతున్నాడు. మనిషి జైత్రయాత్రలో ఎక్కడో అడుగు తడబడి అపజయపు దారి పడుతోంది. తనను దయనీయుడిగా రూపుకట్టే ఆ తడబాటును సరిదిద్దుకుని మహనీయుడన్న ఖ్యాతి నిలుపుకోవడం మనిషి తక్షణావసరం

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఉపసంహరించండి

**ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ నిరసన**




**రాయచోటి సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన మెడికల్ కళాశాలల పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ష షిప్ (పీపీపీ) విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని,ప్రభుత్వ రంగంలోనే వైద్య విద్య ప్రజారోగ్యం కొనసాగించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, సాంబశివ డిమాండ్ చేశారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా వైద్య విద్యను(పిపిపి) పద్ధతిలో నిర్వహించాలని కూటమి ప్రభుత్వం తీసుకుందని ఈ నిర్ణయం పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు విలువైన ప్రజాధనాన్ని ప్రైవేట్ వారికి అతి చౌకగా కట్టబెట్టే పిసిపి విధానం వైద్యరంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరించడంలో భాగమని విమర్శించారు.ప్రభుత్వ రంగంలో ప్రారంభమైన కళాశాలలను ప్రైవేట్వరం చేయడం దారుణమని అన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం పిపిపి విధానానికి కొత్త భాష్యం చెబుతూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రైవేట్ వారికి అప్పగించడం లేదని, ప్రభుత్వ రంగంలోనే ఉంటుందని, కేవలం నిర్మాణాలు మాత్రమే ప్రైవేట్ చేస్తోందని చెప్పి సమర్థించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం మెడికల్ కాలేజీల భవనాల నిర్మాణాలను కొంతవరకు పూర్తి చేసిందని, వాటిని చూపకుండా ఖాళీ స్థలాలను చూపిస్తూ తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.కళాశాలల ప్రవేటీకరణకు జారీ చేసిన పిపిపి నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఆరోగ్య సంరక్షణ, వైద్య విద్యను ప్రభావితం చేసే ఏ విధమైన మార్పులనైనా చేపట్టే ముందు పౌర సమాజం, నిపుణులు, భాగస్వాములతో సంప్రదింపులు జరపాలన్నారు. ప్రైవేటు సంస్థలు లాభం కోసం మాత్రమే పని చేస్తాయని, మానవత, సేవా దృక్పథం తక్కువ అని అన్నారు. ఇప్పటికే ఉన్న ప్రైవేటు వైద్య కళాశాలల్లో సీటు రూ. కోటికి పైగా చేరుకుందన్నారు. సంపన్నులకు మాత్రమే వైద్య విద్య అందుబాటులో ఉంటుందన్నారు. ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీలు, మహిళలు, వికలాంగులకు, ఆర్థికంగా బలహీన వర్గాలకు రిజర్వేషన్ల అమలుకు ఇబ్బంది నెలకొంటుందన్నారు. వైద్య సేవల్లో ఇప్పటికే ప్ర తీవ్రమైన కొరతతో సతమతమవుతున్న రాష్ట్రానికి వైద్య కళాశాలల ప్రైవేటీకరణ చర్య అసమానతలను మరింత పెంచుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి సలీం భాషా, వేణు గోపాల్ రెడ్డి,ముభారక్,బత్తల వెంకటరమణ, నర్సింహులు, తిరుమల, దేవా, తదితరులు పాల్గొన్నారు

# నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతూ, ప్రమాదాలకు నిలయంగా మారిన జిల్లో లోని జాతీయ రహదారులు.



**సెప్టెంబర్ 22 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన జిల్లా రహదారి భద్రతా మండలి నామ మాత్రంగా మిగిలిపోయింది. రోడ్డు ప్రమాదాల సంఖ్య రోజు,రోజకి పెరుగుతున్న వాటిని నివారించవలసిన జిల్లా రహదారి భద్రతా మండలి సోద్యం చూస్తుంది. జిల్లాలో 90 శాతం ప్రమాదాలు జాతీయ రహదారులపైనే జరుగుతున్న, ఆ శాఖ అధికారులలో కనీస స్పందన కూడా లేదు. నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్, ఎస్పీ గారు తక్షమే జిల్లా రహదారి మండలి సమావేశం ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి–చేజర్ల కోవూరు లోని తన కార్యాలయం ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో నెల్లూరు జిల్లా పరిధిలోని జాతీయ రహదారులు ప్రమాదాలకు నిలయంగా మారాయి .ప్రతి రోజూ ఏదో ఒక చోట ప్రమాదాలు జరిగి అనేకమంది విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు. నెల్లూరు జిల్లా పరిధిలో 2020 లో 943 రోడ్డు ప్రమాదాలు జరిగి 398 మంది చనిపోగా,2021 లో 977 ప్రమాదాలు జరిగి 466 మంది చనిపోయారు.2022 లో 884 ప్రమాదాలు జరిగి 368 మంది,2023 లో 894 ప్రమాదాలు జరిగి 433 మంది,2024 లో 820 ప్రమాదాలు జరిగి 450 మంది చనిపోయారు.ఈ ఏడాది ఇప్పటికే 663 ప్రమాదాలు జరిగి 384 మంది చనిపోయారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, తెల్లవారు జామున ప్రయాణాలు,మితిమీరిన వేగం, మద్యం మత్తులో వాహనాలు నడపడం,ఓవర్ టేక్ తదితర కారణాల వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. జిల్లాలో ప్రతి ఏడాది రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న వాటిని నివారణ కు చర్యలు తీసుకోవల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మూడు క్యాలండర్ సంవత్సరాల్లో ముగ్గురు కంటే ఎక్కువగా, ఒకే ప్రాంతంలో జరిగిన ప్రమాదాల్లో మరణించివుంటే, ఆ ప్రాంతాన్ని బ్లాక్ స్పాట్ గా గుర్తించి, ఆ ప్రాంతంలో ప్రమాదాలు నివారణ కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవలసి ఉండగా, జాతీయ రహదారులు అధికారులు అటువంటి చర్యలు తీసుకోవడం లేదు.ఈ ప్రాంతాల్లో ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం వలన బ్లాక్ స్పాట్ గుర్తించిన ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. జాతీయ రహదారుల అధికారులు నిర్లక్ష్యం వలన విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు జిల్లా స్థాయిలో కలక్టర్ గారు కన్వీనర్ గా ఎస్పీ గారి తో పాటు వివిధ శాఖల అధికారులతో జిల్లా రహదారి భద్రత మండలి ఉంది. ఈ భద్రత మండలి ఎప్పటికప్పుడు సమావేశమై జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి చర్చించి,ప్రమాదాల నివారణ కు చర్యలు తీసుకోవాల్సి ఉండగా,సమావేశాలు జరపడటం తప్ప చర్యలు మాత్రం తీసుకోవడం లేదు.ఈ సమావేశాల్లో రూపొందించిన కార్యాచరణ మాటలకే పరిమితం అవుతుంది.అందువలన నిత్యం ప్రమాదాలు జరుగుతూ రోడ్డు ప్రమాదాలలో చనిపోతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది.విలువైన ప్రాణాలు కోల్పోయి బాధిత కుటుంబాలలో విషాదం నెలకొంటుంది. జిల్లాకు నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ గారు, ఎస్పీ గారు జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల పై ప్రత్యేక దృష్టి సారించి,వెంటనే జిల్లా రహదారి భద్రత మండలి సమావేశం ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణ కొరకు అవసరమైన చర్యలు తీసుకోవాలి.రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ హావర్ లో చికిత్స అందించేందుకై కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నగదు రహిత ఉచిత చికిత్స గురించి కూడా అందరికీ అవగాహన కలిగించాలి.

# డ్రైవర్లకు ఏటా 15000 రూపాయలు ఇస్తామన్న హామీని ప్రభుత్వం నెరవేర్చాలని కలెక్టరేట్ వద్ద ధర్నా







**సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ అన్నమయ్య**

**జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్**

**రాయచోటి సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** ఎన్నికల ముందు ప్రతి డ్రైవర్ కు ఇచ్చిన హామీ ఏటా 15 వేల రూపాయలు తక్షణమే ఇవ్వాలని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ అన్నారు సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ వద్ద సిపిఐ(ఎంఎల్ ) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా రంగం డ్రైవర్ సాధికార సంస్థ ఏర్పాటు చేసి అన్ని వర్గాల డ్రైవర్లకు ప్రమాద బీమా హెల్త్ ఇన్సూరెన్స్ విద్యా రుణాల వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేపట్టాలని ఆయన కోరారు డ్రైవర్లను ఓనర్ల చేసే లక్ష్యంతో వాహన కొనుగోళ్లకు నాలుగు లక్షల రూపాయల వరకు ఐదు శాతం పైబడిన వడ్డీ సబ్సిడీ కల్పించాలన్నారు బ్యాడ్జి కలిగిన ప్రతి ఆటో డ్రైవర్ కు అలాగే టాక్స్ డ్రైవర్ కు హెవీ లైసెన్స్ కలిగిన ప్రతి లారీ టిప్పర్ డ్రైవర్లకు ఏటా 15000 చొప్పున తక్షణమే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు డ్రైవర్లపై కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఆయన కోరారు అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ మధుసూదన్ గారికి వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్ )లిబరేషన్ ఏరియా నాయకులు రమణ టిప్పర్ల డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు వెంకటరమణ కార్యదర్శి వి మనోహర్ కమిటీ సభ్యులు ఓబులేసు రెడ్డప్ప రెడ్డి తదితర డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..

**ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో జనసేన నేతలు కంప్లైంట్..**



**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** గత కొద్దిరోజులుగా తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు పై వైసీపీ నేతలు కొందరు రాజకీయ లబ్దికోసం పనికట్టుకొని మరీ సోషల్ మీడియా మాధ్యమాలలో భూ కబ్జాలని వివిధ రకాలుగా అసత్య ప్రచారాలు, ఆరోపణలు చేస్తున్నారని, వారిని విచారించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారి వెనుక ఎవరు ఉన్నా, నిజానిజాలను తెలుసుకోకుండా మరోసారి జనసేన పార్టీపై, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పై అసత్య ప్రచారాలు చేసేవారిపై మీరు తీసుకునే చర్యల వల్ల, మరొకరు ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడకుండా ఉంటారని.. సోమవారం ఈస్ట్ పోలీస్ స్టేషన్ నందు.. జనసేన నగర అధ్యక్షుడు రాజా రెడ్డి, సుమన్ బాబు, ఆకేపాటి సుభాషిని, తదితరులు సీఐ శ్రీనివాసులు కు కంప్లైంట్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసులు సానుకూలంగా స్పందించి, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని జనసేన నేతలకు హామీ ఇచ్చారు. అనంతరం మీడియాతో రాజారెడ్డి మాట్లాడుతూ.. మా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసుల పై, వారి కుటుంబ సభ్యులపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో సీఐ శ్రీనివాసులు కు జనసేన నేతలలో కలిసి కంప్లైంట్ ఇవ్వడం జరిగిందన్నారు. వైసీపీ నాయకులు చేసిన తప్పులను తప్పిపుచ్చుకోవడానికే మా ఎమ్మెల్యే పై ఇలాంటి అసత్య ఆరోపణలకు పాల్పడుతున్నారన్నారు.

## దేవి శరన్నవ రాత్రి దసరా మహా ఉత్సవాలకు 50 వేల విరాళం అందించిన గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని కసాపురం రోడ్డు నందు గల శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నందు 11 రోజుల వరకు నిష్టగా,భక్తిశ్రద్ధలతో జరిగే దేవి శరన్న రాత్రి దసరా మహోత్సవాలకు గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి 50వేల రూపాయలు విరాళం దేవాలయ ఉత్సవ మహిళ కమిటీ సభ్యులకు అందించా రు.ఈ సందర్భంగా గుమ్మనూ రు నారాయణ స్వామి దేవి నవరాత్రుల మొదటి రోజు సందర్భంగా బాలత్రిపుర సుందరి దేవి అలంకారము ఉన్న అమ్మవారికి పూలమా లలు సమర్పించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.గత సంవత్సరంలో కూడా దేవి దసరా నవరాత్రుల మహోత్స వానికి 50 వేల రూపాయలు మరియు ఈ సంవత్సరం 50 వేల రూపాయలు అందించినం దుకు ఆలయ కమిటీ సభ్యులు గుమ్మనూరు నారాయణ స్వామికి కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ముక్కన్న గారి గుణశేఖర్, మండల కన్వీనర్ రామన్న చౌదరి,సొసైటీ చైర్మన్ తలారి మస్తానప్ప, కాంట్రాక్టర్ గోపాల్, 18వ వార్డు మాజీ కౌన్సిలర్ సరోజమ్మ,మరియు తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణలపై దసరా నుంచి దీపావళి వరకు విస్తృత ప్రచార కార్యక్రమాలు.

**గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు**


**జీఎస్టీ సంస్కరణలపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశం**



**విజయవాడ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలు ప్రతిఒక్కరికి అందేలా గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కూటమి ప్రభుత్వం విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టనుంది. ఈ మేరకు అసెంబ్లీలోని తన చాంబర్ లో మంత్రి నారా లోకేష్ అధ్యక్షతన జీఎస్టీ సంస్కరణలపై ఏర్పాటుచేసిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. జీఎస్టీ 2.0 సంస్కరణలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలపై మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు, అధికారులు విస్తృతంగా చర్చించారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను గౌరవ సీఎం చంద్రబాబునాయుడు గారికి నివేదించనున్నారు. దసరా నుంచి దీపావళి వరకు నెలరోజుల పాటు జీఎస్టీ సంస్కరణలపై విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు ఆదేశించారు. జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలకు, వ్యాపారులకు కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించాలని, ఇందుకు సంబంధించి కార్యాచరణ రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఇతర మంత్రులు వంగలపూడి అనిత, కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బతుకులపై బూడిద..


**వాయు కాలుష్య కేంద్రంగా ఎన్టీటీపీఎస్ మంచులా కమ్మేస్తున్న బూడిద!**
**ఆస్పత్రులపాలవుతున్న కొండపల్లి, ఇబ్రహీంపట్నం, సమీప గ్రామాల ప్రజలు!**
**ఎన్టీటీపీఎస్ కాలుష్యం వల్ల చిరవకు బూడిదే మిగిలింది!**
**భూములిచ్చిన స్థానికులకు ఉద్యోగాలకు బదులు బూడిదే మిగిలింది!**
**స్థానికులకు ఉచితంగా బూడిద లోడింగ్ చేయాలి!**
**అవసరమైతే 2.8 కోట్లు రూపాయలు నేను కడతా!**
**ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యే వసంత !**




**జి.కొండూరు:(సెప్టెంబర్ 22,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి. నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బూడిద సమస్యపై మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ .. డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ నుంచి విడుదలవుతున్న బూడిద కాలుష్యం కారణంగా మైలవరం నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాల ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని, చివరకు అందరికీ బూడిద మిగిలిందని,ఆ బూడిదని కూడా టెండరింగ్ పెట్టి అమ్మేయడంతో స్థానికులకు ఉపాధి అవకాశాలు కరవైనట్లు ఎమ్మెల్యే వసంత ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే 1980లో ఇబ్రహీంపట్నంలో విటిపిఎస్ 210 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యంతో రెండు యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించిందనీ,కాలక్రమంలో స్టేజ్ 5 వరకు విస్తరణ జరిగి ప్రస్తుతం 2560 మెగావాట్ల విద్యుత్తు ఉత్పాదన జరుగుతుందన్నారు.దీనివల్ల ప్రతిరోజు 35,000 టన్నుల బొగ్గును వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు.ఒకప్పుడు వీటిపిఎస్ కు ఆసియాలోనే అత్యుత్తమ విద్యుత్పాదన పరిశ్రమగా అవార్డులు వచ్చాయనీ, కానీ 45 ఏళ్ల కాలంలో సరైన లేక ప్రస్తుతం కాలుష్యానికి ఈ పరిశ్రమ కేంద్ర బిందువుగా మారిందన్నారు. అలాగే గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలోని ఐదేళ్ల కాలంలో సరైన నిర్వహణ లేదనీ,ఫలితంగా వందల రెట్ల కాలుష్యం విపరీతంగా పెరిగిందన్నారు. వాస్తవానికి ఈ ఏడాదిలోనే పరిశ్రమ కాలవ్యవధి ముగిసినప్పటికీ విద్యుత్ వినియోగానికి పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా మరో 5 ఏళ్ల పాటు పరిశ్రమ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం పొడిగించిందని ఎమ్మెల్యే వసంత తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 119 కోట్ల రూపాయలతో నిర్వహణ పనులు ప్రారంభించక ఇప్పటివరకు దాదాపు 50 కోట్లు రూపాయలు ఖర్చుపెట్టినట్లు వెల్లడించారు. దీని నుంచి వెలువడుతున్న బూడిదను ఇటుకల పరిశ్రమలకు, హైవేల నిర్మాణానికి, నిర్మాణరంగంలో ఇతరత్రా అవసరాలకు వినియోగిస్తున్నట్లు ఎమ్మెల్యే వసంత వెల్లడించారు.దీనివల్ల ఇబ్రహీంపట్నం, కొండపల్లి, ఈలప్రోలు, గుంటుపల్లి, తుమ్మలపాలెం, కిలేసపురం, మూలపాడు, జూపూడి గ్రామాలలో ప్రజలు కాలుష్యం బారిన పడి ఎన్నో అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని,క్యాన్సర్, ఊపిరితిత్తులు, చర్మ సంబంధిత వ్యాధులకు గురవుతున్నారని ఎమ్మెల్యే వసంతం పేర్కొన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి కూడా ఈ పరిశ్రమ కేవలం 5 కిలోమీటర్ల దూరంలోనే ఉందని, దీని కాలుష్యం నివారించాలంటే స్థానికంగా ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు జరుగుతున్నాయన్నారు.దీని కాలుష్య నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే వసంత విజ్ఞప్తి చేశారు.విటీపీఎస్ నుంచి సి.ఎస్.ఆర్ నిధులు కూడా సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. స్టేజ్ 5 ఏర్పాటు సందర్భంగా ఏడాదికి 3 కోట్ల రూపాయలు ఫండ్స్ ఇస్తామని చెప్పి ఇప్పటికి 9 కోట్లు మాత్రమే ఇచ్చారని అన్నారు.స్థానికులు సంస్థ భూముల ఆక్రమించుకున్నారని,మరో ఐదున్నర కోట్ల రూపాయలు లెక్కలు చూపించారన్నారు. స్టేజ్ 5 నిర్మాణ దశలో ఉండగా స్థానికంగా అభివృద్ధి పనులకు 21 కోట్ల రూపాయలు ఇస్తామని ఒక చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదని... ఇదిగాక ప్రతి సంవత్సరం స్థానికంగా 4.2 కోట్లు రూపాయలు అభివృద్ధికి నిధులు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వలేదన్నారు. అలాగే ఇవేమీ ఇవ్వకపోగా 45 ఏళ్ల నుంచి ప్లాంట్ నుంచి వస్తున్న బూడిదను యాష్ పాండ్ నుంచి బయటకు పంపించడానికి స్థానికులతో లారీలు కొనిపించి బూడిదను డిస్పోజ్ చేస్తున్నారన్నారు.అలాగే స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అప్పట్లో పరిశ్రమకు భూములను సేకరించి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదన్నారు. ఆఖరికి ఈ ప్రాంతంలోని వారికి "బూడిదే" మిగిలిందన్నారు. కానీ ఇప్పుడు కొత్తగా బూడిదను తరలింపుకు జెన్ కో వాళ్ళు కొత్తగా టెండర్లు పిలిచి ఒక టన్నుకు మూడు రూపాయలు చొప్పున నిర్ణయించారనీ,లారీకి 8 టన్నులు లోడు వేస్తే 24 రూపాయలు చెల్లించి, ఒక్కో లారీ 2 వేల రూపాయలకు అమ్మేందుకు లాబీయింగ్ జరుగుతుందన్నారు. దీనివల్ల స్థానిక లారీ వర్కర్లు, బూడిద రవాణాపై ఆధారపడి జీవిస్తున్న ఎంతో మందికి ఉపాధి దెబ్బతింటుందన్నారు. అలాగే సిఎస్ఆర్ నిధులు ఇవ్వకపోగా,ఆసుపత్రి నిర్మాణం జరగకపోగా, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించకపోగా, ఇప్పుడు కొత్తగా బూడిదను అమ్మే కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు .అసలే బూడిద కాలుష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, బూడిద టెండర్ వల్ల వారికి ఉన్న ఉపాధి కూడా పోతుందన్నారు. ఒకపక్క పి-4 తో సీఎం చంద్రబాబు ఉపాధి అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటుంటే, ఇలా స్థానికంగా ఉపాధి అవకాశాలు దెబ్బతీయటం చాలా బాధాకరమన్నారు. అలాగే జెన్ కో వాళ్లు మూడేళ్ల కాలపరిమితికి 12 కోట్ల రూపాయలతో బూడిద టెండర్లు పిలిచారని,ఇందులో బూడిద చెరువుకు సంభందించి 2.80 కోట్లు రూపాయలు ఉందన్నారు.దీనివల్ల అన్ని విధాలా మన ప్రభుత్వానికి, పార్టీకి నష్టమనీ ఎమ్మెల్యే వసంత తెలిపారు.అవసరమైతే యాష్ పాండ్ కు సంబంధించిన సొమ్ము 2.8 కోట్లు రూపాయలు తన స్వంత సొమ్ము ఇస్తానని, స్థానికులకు ఉచితంగా బూడిద తీసుకెళ్లే అవకాశాన్ని పునరుద్ధరించాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు.

# బాధితులకు సత్వర న్యాయం అందించాలి






**పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్**

**రాయచోటి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** ప్రజల సమస్యలు వినడం, వాటికి తక్షణ పరిష్కారం చూపించడం అన్నది పోలీస్ వ్యవస్థలో అత్యంత ప్రధానమైన బాధ్యత అని జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్.స్పష్టం చేశారు.జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్పీ గారు స్వయంగా అర్జీలు స్వీకరించారు. ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు విన్నవించుకునే హక్కు అందరికీ ఉందని ఎస్పీ గారు స్పష్టం చేశారు.వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు వంటి వర్గాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అర్జీదారులు జిల్లా కేంద్రానికి రాలేనివారు, తమ సమీప పోలీస్ స్టేషన్, సర్కిల్ లేదా సబ్ డివిజన్ కార్యాలయంలో అర్జీలు సమర్పించవచ్చని తెలిపారు.ప్రతి ఫిర్యాదు నిర్ణీత గడువులో పరిష్కరించాలని, బాధితులకు న్యాయం ఆలస్యమవకూడదని స్పష్టంగా ఆదేశించారు. మానవత్వం పరిమళించిన వేళ: నడవలేని స్థితిలో ఉన్న బాధితులను చూసి, ఎస్పీ స్వయంగా వారివద్దకే వెళ్లి పిర్యాదులు స్వీకరించారు.ముఖ్యమైన ఫిర్యాదులు ఎస్పీ గారి ఆదేశాలు:రైల్వే కోడూరు మండలం బత్తల ఈశ్వరమ్మ:తన సమస్యను వివరించగా, ఎస్పీ వెంటనే రాజంపేట ఏఎస్పీకి పరిష్కరించమని ఆదేశించారు. పుల్లంపేట మండలం చింతారెడ్డి వెంకటరెడ్డి:సమస్యను వినగానే, ఎస్పీ వెంటనే రాజంపేట ఏఎస్పీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సుండుపల్లి మండలం కె. చిన్నయ్య:తన ఇబ్బందులను వివరించగా, ఎస్పీ రాయచోటి రూరల్ సీఐకి బాధ్యత అప్పగించారు. రామసముద్రం మండలం ఎం. కదిరప్ప:తన ఫిర్యాదును సమర్పించగా, ఎస్పీ దరఖాస్తును పరిశీలించి మదనపల్లి రూరల్ సీఐకి వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజలు ఎలాంటి సమస్య అయినా భయపడకుండా పోలీసుల వద్దకు రావాలని ఎస్పీ సూచించారు.నేరాలు, వేధింపులు, కుటుంబ సమస్యలు లేదా ఇతర ఇబ్బందులు ఉన్నా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు."పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉన్నారు, న్యాయం ఆలస్యం కాకుండా అందిస్తాం" అని ధైర్యం కలిగించారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం బాగుంటుంది

వైద్యాధికారి శ్రీనివాసులు



**బద్వేల్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్)** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం బాగుంటుందని వైద్యాధికారి శ్రీనివాసులు అన్నారు. మండలంలోని రాజుపాలెంలో విలేజ్ హెల్త్ క్లినిక్ లో సోమవారం స్వస్థనారి స్వశక్తి పరివార అభియాన్ వైద్య శిబిరాన్ని సర్పంచ్ రమాదేవి, వైద్యాధికారి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజలు వైద్యుల వద్ద చూపించుకొని వారికి ఉచితంగా మందులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ క్యాన్సర్ కు భయపడవలసిన అవసరం లేదన్నారు. ప్రాథమిక దశలోనే ఆ వ్యాధిని నివారించవచ్చు అన్నారు. ప్రజలు ఆహార ఆరోగ్య అలవాట్లను మార్చుకుంటే ఆరోగ్యంగా జీవించగలుగుతానన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని జబ్బులకు పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు. కాన్పులను కూడా ప్రైవేట్ ఆసుపత్రులకు పోవద్దన్నారు. అన్ని వసతులు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్నాయన్నారు. ఈ పరీక్షలు అక్టోబర్ రెండవ తేదీ వరకు జరుగుతాయని, ఎవరికైనా అనారోగ్యంగా ఉంటే పరీక్షలు చేయించుకోవచ్చని ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చంద్రావతి, సూపర్వైజర్ వెంకటమ్మ వైద్య సిబ్బంది వీరి జనార్దన్ రావు, రాధా శాంతి, అంగన్వాడీ సూపర్వైజర్ సువర్ణ, పంచాయతీ సెక్రటరీ లక్ష్మీ ప్రసన్న, ఆశలు పాల్గొన్నారు.

## జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు

**46వ నెల్లూరు జిల్లా జే సీ గా ఎం వెంకటేశ్వర్లు బాధ్యతలు**
**జిల్లా అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా**
**జిల్లా అదనపు మెజిస్ట్రేట్ ఎం వెంకటేశ్వర్లు**



**సెప్టెంబర్ 22 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు, జిల్లాలోని ప్రజా ప్రతినిధుల సహకారంతో జిల్లా అభివృద్ధికి పాటుపడతానని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం వెంకటేశ్వర్లు తెలిపారు.నూతన జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు కలెక్టరేట్లోని వారి చాంబర్లో వేద పండితుల ఆశీర్వచనాలతో ఉదయం 10:20 గంటలకు పదవీ బాధ్యతలు స్వీకరించారు. జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్ పుష్పగుచ్చంతో ఆహ్వానం పలికి శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా నూతన జెసి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో జిల్లాలో తహసిల్దారుగా పనిచేసిన అనుభవం ఉందని, నిబంధన మేరకు పనిచేస్తూ, ఎటువంటి ఫైల్స్ పెండింగ్లో ఉండకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు పాటిస్తూ, జిల్లాలోని మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధుల సహకారంతో జిల్లా అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి విజయ్ కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో మొట్టమొదటి పీ జి ఆర్ ఎస్ అర్జీని స్వీకరించిన కలెక్టర్



**సెప్టెంబర్ 22 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** నా కుమారుడు ఇంటి నుంచి గెంటి వేశాడు న్యాయం చేయండి. తక్షణం న్యాయం చేస్తామని మానవత్వంతో స్పందించిన కలెక్టర్ ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లా నలమూరు నుండి అనేకమంది సమస్యలు జిల్లా కలెక్టర్ కు చెప్పుకొని ష్కరించాలని కలెక్టర్ కార్యాలయానికి పెద్ద ఎత్తున వస్తున్న అర్జీదారులలో కావలి కి చెందిన రమా జ్యోతి అనే వృద్ధురాలు నడవలేని స్థితిలో కింద కూర్చొని ఉండగా అటుగా వెళుతున్న కలెక్టర్ గమనించి నేరుగా ఆమె వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు ,జిల్లాలో మొట్టమొదటి అర్జీని ఆమె వద్ద నుండి స్వీకరించారు ఆమె పెద్ద కొడుకు తనను మభ్యపెట్టి నివసిస్తున్న ఇంటిని తన పేరు మీద రాయించుకుని నన్ను ఇంటి నుంచి వెళ్ళగొట్టాడు. అని అనేక ఇబ్బందులు పడుతున్నాను. నిలువ నీడ లేకుండా చేశాడు అని.. అయ్యా నన్ను మభ్యపెట్టి రాయించుకున్న ఇంటి రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసి నాకు న్యాయం చేయాలని ,కలెక్టర్కు మొరపెట్టుకుంది తక్షణమే స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులు పిలిచి ఆమెకు వెంటనే న్యాయం చేయాలని అధికారులను సూచించారు కలెక్టర్ స్వయంగా ఆమె వద్దకు వచ్చి అర్జీ తీసుకున్న విధానాన్ని అక్కడ వాళ్ళని అందరి హృదయాలని కలిచి వేసింది.

## హైడ్రో పవర్ ప్రాజెక్టులు నిర్మాణాలకు వ్యతిరేకంగా అనంతగిరి మండల కేంద్రంలో మహా ధర్నా


**నిర్వహించిన గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్న ప్రజానీకం.**



**అనంతగిరి మండలం సెప్టెంబర్ 22. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పేరు వినిపిస్తే చాలు గిరిజన సంఘాలప్రతినిధులు. గిరిజన నాయకులు. ప్రజలు బగ్గుమంటు గిరిజన సంప్రదాయ ఆయుధాలతో రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరిమండలం. అనంతగిరి మండల కేంద్రంలో సోమవారం నాడు ప్రజా సంఘాల ప్రతినిధులు ప్రజలు ఏకమై హైడ్రో ప్రాజెక్టుల నిర్మాణాలకు వ్యతిరేకంగా మహా ధర్నా కార్యక్రమం చేపట్టి అనేక నినాదాలు చేశారు. హైడ్రో ప్రాజెక్టులు వద్దు.మా భూములుమాకుముద్దు అం టుగిరిజనుల గొంతులలో నుండి వచ్చిన నినాదాలు అనంతగిరి కేంద్రంలో మారుమోగాయి. ధర్నా కార్యక్రమం అనంతగిరి ప్రధాన రహదారి నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు కొనసాగింది ఎమ్మార్వో కార్యాలయం వద్ద కొంతసేపు నిరసన తెలిపి ఎమ్మార్వోకిగిరిజన ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి అనంతగిరి జెడ్పిటిసి గంగరాజు ప్రాతినిధ్యం వహించారు కార్యక్రమంలో ప్రజలు.ప్రజాప్రతినిధులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకూడదు

**పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు**



**బద్వేల్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్)** విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకూడదని పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు తెలిపారు అందులో భాగంగా కడప కడప జిల్లా ఎస్.పి. నచికేత్ విశ్వనాథ్ గారి ఉత్తర్వు మేరకు, మైదుకూరు డి ఎస్ పి జి. రాజేంద్ర ప్రసాద్ గారి ఆదేశానుసారం కడప పోలీస్ కళాజాత బృందం వారు జి. నర్సరామ్ గారి ఆధ్వర్యంలో పోరుమామిళ్ల టౌన్ లోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో యువతా మేలుకో అనే శీర్షికన మాదక ద్రవ్యాలు (ముఖ్యంగా గంజాయి)వాటి వాడకం వల్ల కలిగే అనర్థాలు, వాటి నుండి ఎలా బయటపడాలి మొదలగు వాటి గురించి ఒక నాటక రూపం లో కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రతి కాలేజీలోనూ ఒక ఈగిల్ టీంను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ మత్తు పదార్థాల గురించి సమాచారం ను ఈగిల్ టీం కు కానీ, పోలీస్ వారికి కానీ తెలియపర్చాలి ఎవరైనా పోరుమామిళ్లలో మత్తు పదార్థాలు అమ్మినా, మత్తు పదార్థాలు తాగుతున్నట్టు సమాచారం వచ్చిన వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరమామిళ్ల సిఐ డి. శ్రీనివాసులు, పోరుమామిళ్ల ఎస్ ఐ కొండారెడ్డి, కళాశాల యాజమాన్యం ఓబుల్ రెడ్డి , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను సకాలంలో నాణ్యతతో పరిష్కారం చూపాలి.

**జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్.**
**అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జాయింట్ కలెక్టర్**



**రాయచోటి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** పిజిఆర్ఎస్ అర్జీలను సకాలంలో, నాణ్యతతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణచేయడంజరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జాయింట్ కలెక్టర్ ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జాయింట్ కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు రాయచోటి మండలం పెమ్మాడపల్లి గ్రామం పంచాయతీ పరిధిలోని గరుగుపల్లికు చెందిన ఉండు పల్లపు చిన్నిమ్మి ఇల్లు మంజూరు చేయవలసిందిగా జాయింట్ కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.వీరపల్లి మండలం, గుర్రప్ప గారి పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చమర్తి వాండ్లపల్లి కు చెందిన చమర్తి వెంకటసుబ్బమ్మ నా వయస్సు 72 సంవత్సరాలని నా భర్త తేదీ 25.12.2021 న మరణించడం జరిగిందని నాకు ఎలాంటి జీవనాధారం లేదని నాకు వితంతు లేదా వృద్ధాప్య పెన్షన్ ఇప్పించవలసిందిగా జాయింట్ కలెక్టర్ కు విన్నవించుకున్నారు. చిన్నమండెం మండలం ఎర్ర గట్ల వాండ్లపల్లె పంచాయతీ పరిధిలోని వండాడి కి చెందిన జి. చంద్రమోహన్ వృద్ధాప్య పెన్షన్ ఇప్పించవలసిందిగా జాయింట్ కలెక్టర్ కువిన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు అర్జీలు సమర్పించారు. సదరు సమస్యలన్నింటిని నిర్ణీత గడువుగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# రైతులకు ఆర్థిక రక్షణ కల్పించడానికే ఇన్సూరెన్స్

**సొసైటీ అధ్యక్షులు నక్క వేదవ్యాస శాస్త్రి.**



**పెనుగొండ ప్రజాజ్యోతి ప్రతినిధి :** ఆరుగాలం ఎండనక వాననక కష్టపడి పంటను పండించే రైతుకు ఏదైనా ప్రమాదం అనుకోని సంఘటన సంభవించి దురదృష్టకరమైన వార్త వినవలసిన సమయంలో అటువంటి రైతు కుటుంబానికి ఆర్థిక భరోసా రక్షణ కల్పించడానికి ఇన్సూరెన్స్ లు ఉపయోగపడతాయని పెనుగొండ సొసైటీ అధ్యక్షులు నక్క వేదవేశ శాస్త్రి అన్నారు.పెనుగొండ వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో సభ్యుల భద్రతకోసం అమలు చేస్తున్న జనతా ఇన్సూరెన్స్ పథకం ద్వారా ఒక కుటుంబానికి ఆర్థిక సహాయన్ని సోమవారం సొసైటీ అధ్యక్షులు నక్క వేదవ్యాసశాస్త్రి చేతుల మీదగా లబ్ధిదారులకి అందజేశారు. సొసైటీ సభ్యురాలు సిరికి ధనలక్ష్మి వ్యవసాయ రుణం తీసుకుని సకాలంలో వడ్డీలు క్రమం తప్పకుండా చెల్లించారు.ఆమెకు ఇన్సూరెన్స్ వర్తించడం వల్ల, ఇటీవల జరిగిన దురదృష్టకరమైన ప్రమాదంలో ఆమె పరమపదించడంతో,సంఘం తరపున భర్త సిరికి గోవిందరావు కి రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ నగదును అందజేశారు.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు నక్క వేదవ్యాస శాస్త్రి మాట్లాడుతూ సొసైటీ సభ్యులు రుణాలను తీసుకుని సకాలంలో వడ్డీ చెల్లించినట్లయితే ప్రతి ఒక్క సభ్యునికి ఇన్సూరెన్స్ సౌకర్యం లభిస్తుందని తద్వారా అనుకోని ప్రమాద సంఘటనలు ఏమైనా జరిగితే తదనంతరం ఇన్సూరెన్స్ ద్వారా వచ్చే నగదు కుటుంబానికి ఆర్థిక భరోసా ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతి రైతు కుటుంబానికి అవసరమైన ఆర్థిక రక్షణ కల్పించడానికి ఇన్సూరెన్స్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. అలాగే భవిష్యత్తులో రైతులకు ఉపయోగపడే విధంగా వారి సంక్షేమానికి సొసైటీ మరిన్ని పథకాలను రూపొందించి అందుబాటులోకి తీసుకురానుందని తెలియజేశారు.ఈ కార్యక్రమనికి సంఘం డైరెక్టర్లు వేంద్ర మురళి,కానూరి వెంకట సత్యనారాయణ సహకరించారు.అలాగే సీఈవో సుర్నీడి శ్రీ రంగ సాయి పవన్ కుమార్ తో పాటు పలువూరు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి బేషరతుగా కరెంట్ మీటర్లు ఇవ్వాలి





**ఐలమ్మ కాలనీ జ్యోతి బస్ కాలనీ సుందరయ్య కాలనీ లోని ప్రతి కుటుంబానికి పొజిషన్ సర్టిఫికేట్ ఇవ్వాలి.**
**పక్కా బిల్డింగులు మంజూరు చేయాలి. తక్షణం స్మశానవాటిక ఏర్పాటు చేయాలి.**
**రెవిన్యూ డివిజన్ ఆఫీస్ ఎదుట మహా ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్.**

**బద్వేల్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్)** సోమవారం నాడు బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని 18 వ 20,21 వార్డు, పుచ్చలపల్లి సుందరయ్య నగర్ ఐలమ్మ కాలనీ జ్యోతి బస్ కాలనీ మహమ్మద్ కాలనీ ప్రజలు లో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం బద్వేలు పట్టణ కమిటీ బద్వేల్ రూరల్ కమిటీ పట్లూరు మండల కమిటీ ఆధ్వర్యంలో, సిఐటి ఆఫీసు నుండి రెవిన్యూ డివిజనల్ ఆఫీస్ వరకు ప్రదర్శనగా వెళ్లి, ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ధర్నా ఉద్దేశించి మాట్లాడుతూ... భారతదేశ మొదటి ప్రతిపక్ష నాయకులు, కమ్యూనిస్టు గాంధీగా పిలవబడ్డ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య పేరుతో 2001 డిసెంబర్లో "భూ పోరాటం" నిర్వహించి, సిపిఎం నాయకులు, కార్యకర్తలు 18 రోజులు సెంట్రల్ జైలు జీవితం అనుభవిస్తే, 3600 కుటుంబాలకు ఇళ్లస్థలాలు పంపిణీ జరిగిందని, ఐలమ్మ కాలనీ జ్యోతి బస్ కాలనీ నాటికే ఆ భూమిలో ఉన్న భూకబ్జా దారుల నకిలీ పట్టాలన్నిటిని, తర్వాత కాలంలో రెవెన్యూ అధికారులు రద్దు చేశారన్నారు. 2025 నాటికి 4 రాష్ట్ర ప్రభుత్వాలు, మూడు రాజకీయ పార్టీల పరిపాలన మారినా? ఏడు మంది సీ.ఎం.లు మారినా? 9 మంది కలెక్టర్లు మారినా? 15 మంది ఎమ్మార్వోలు మారినా? ఇప్పటికీ పి.ఎస్.నగర్ ప్రజలకు కనీస మౌలిక సౌకర్యాలు పూర్తిగా అందడం లేదన్నారు. భారత రాజ్యాంగం చే గుర్తించబడ్డ ట్రాన్స్ఫర్ ఆఫ్ ప్రాపర్టీ యాక్ట్ ప్రకారం 12 సంవత్సరాలు ప్రభుత్వ భూమిలో ప్రైవేటు వ్యక్తులు ఉంటే ఆ భూమి వారికి పట్టాగా ఇవ్వాలని చట్టం చెప్తున్నా ఇప్పటివరకు పట్టాలు ఎందుకు మంజూరు చేయలేదని వారు ప్రశ్నించారు. పి ఎస్ నగర్ అభివృద్ధి కొరకు ప్రజలందరూ పోరాటమార్గా నేర్చుకోవాలని, పాలకుల, అధికారుల పై ప్రజా ఉద్యమ ఒత్తిడి పెరుగుతేనే అభివృద్ధి జరుగుతుందని వారు గుర్తు చేశారు. సీఎం గారు కామన్ మ్యాన్ గా ప్రతిరోజు వీడియోలో చెప్తున్నారని పి.ఎస్. నగర్ జ్యోతి బస్సు కాలనీ ఐలమ్మ కాలనీలోని కామన్ మ్యాన్ కష్టాలు వారి దృష్టికి స్థానిక టిడిపి నాయకులు ఎందుకు తీసుకువెళ్లడం లేదని వారు నిలదీశారు. అధికారంలోకి ఏ రాజకీయ పార్టీ వచ్చినా రాజకీయాలకు అతీతంగా ప్రజాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని దానికి భిన్నంగా బద్వేల్ నియోజకవర్గంలో అధర్మం నాలుగు పాదాలపై ఉందని విమర్శించారు. అన్యాయాలకుగురయే ప్రజలు ఉద్యమ స్ఫూర్తి ఆయుధాలుగా మారకముందే ప్రజల అసంతృప్తిని తెలుసుకొని, ప్రజా రంజకంగా పరిపాలన సాగించడం మంచిదని హితవు పలికారు. బద్వేలు పట్టణం రాజకీయ చైతన్యం కలిగిన ప్రజలతో నిండిన పట్టణమని వారు గుర్తు చేశారు. బద్వేల్ పట్టణంలోని జనాభాలో 30% కమ్యూనిస్టులు వేసిన కాలనీలలో జీవిస్తున్న వాస్తవాన్ని పాలకులు ఉన్నతాధికారులు గమనించాలన్నారు. ఆరు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని స్థానిక ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే జవాబుదారీతనం లేకపోతే పాలక ప్రతిపక్ష పార్టీలకు ప్రజలు గుణపాఠం నేర్పిస్తారని హెచ్చరించారు. ధర్నా అనంతరం గోపవరం ఎమ్మార్వో త్రిభుషన్ రెడ్డి గారికి ప్రజల యొక్క ఇళ్ల స్థలాల పట్టాల దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. ఒక నెల రోజుల లోపే ఈ అప్లికేషన్ లన్ని ఆన్లైన్ చేసి ఎంక్వయిరీ కి పంపిస్తానని రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ గారు హామీ ఇవ్వడంతో ధర్నా ముగించారు..ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి శివకుమార్ జిల్లా కమిటీ సభ్యులు పి.చాన్ బాషా బద్వేల్ పట్టణ కార్యదర్శి కే శీను పట్టణ కమిటీ సభ్యులు చిన్ని సుబ్బరాయుడు శివ మోక్షమ్మ బాబు కైరోన్ బి షరీఫ్ మండల కారు కన్వీనర్ ఈ రమణయ్య గోపవరం నరసింహులు శాఖ కార్యదర్శిలు బాలమ్మ మురాప్రసాద్ మస్తాన్ బి పార్టీ సభ్యులు మహబూబ్ బాషా శ్రీను నాగార్జున సుబ్బరాయుడు గంపా సుబ్బరాయుడు వెంకటేశ్వర్లు వెంకటపతి జ్ఞా నయ్య రోషమ్మ మాధవి ఫాతిమాలక్ష్మీదేవి కాంతమ్మ ఫాతిమా అంజి రాజగోపాల్ రామయ్య బాలస్వామి రత్నమ్మ సుందరయ్య కాలనీ జ్యోతి బస్ కాలనీ ఐలమ్మ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కలను నాటడమే కాదు వాటి సంరక్షణ కూడా చూడాలి




**తాళ్లపూడి, సెప్టెంబర్22,ప్రజాజ్యోతి న్యూస్** ప్రభుత్వం మొక్కలు నాటమం ది నాటుతున్నాము అంతవరకే మా పని మా బాధ్యత అన్నట్లు గా ఉంది మండల అధికారుల తీరు. ప్రస్తుత కాలుష్య వాతావ రణంలో కాలుష్యాన్ని తగ్గించే లా చెట్లు నాటాలని ప్రభుత్వం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యం లోనే తాళ్లపూడి మండల కా ర్యాలయ సమీపంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భా గంగా శనివారం మొక్కలు నా టే కార్యక్రమాన్ని తాళ్లపూడి ఎన్.ఆర్. జి.ఎస్. శాఖ ఆధ్వ ర్యంలో ఏ.పి.ఓ సీఎచ్. రమా దేవి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీపీ పోసిరాజు, మరి యు కార్యాలయ సిబ్బంది మొ క్కలు నాటారు. అంతవ రకు బాగానే ఉంది కానీ గత మూ డు నెలల క్రితం కూడా మండల అధికారుల ఆధ్వర్యం లో మం డల కార్యాలయ సమీ పంలో మొక్కలు నాటారు కానీ ఆ మొ క్కలు బ్రతికిన పాపానపోలేదు. వాటికి ట్రీ గార్డులను ఏర్పాటు చేయాలనే ఆలోచన కూడా లేకపోవడం విశేషం. నాటిన మొక్కలు బ్రతికాయో లేదో కూ డా అధికారులకు అనవసరం మొక్కలు వేసామా చేతులు దులిపేసుకున్నామా అనే విధం గా అధికారులు తీరు ఉంది. ప్రభుత్వం ఎన్నో లక్షలు ఖర్చు పెట్టి మొక్కలు నాటే కార్యక్ర మాన్ని మండల అధికారు లు పుణ్యమా అంటూవృధా కార్య క్రమంగా నిలిచిందనడానికి ఏ మాత్రం సందేహం లేదు. మొ క్కలు నాటడమే కాదు అవి బ్రతికాయో లేదో కూడా అధికా రులకు బాధ్యత ఉండేటట్లుగా ఉన్నతాధికారులు చర్యలు తీ సుకుంటే మొక్కలు నాటినందు కు ఫలితం ఉంటుందని గ్రామ స్తుల నుండి పలు విమర్శలు వినబడుతున్నాయి

## పట్టణంలో పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు సిపిఎం వినతి



**గుంతకల్లు సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలని సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో పారిశుధ్య లోపం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని, అనారోగ్యాలకు గురవుతున్నారని, పట్టణంలో ఏ రోడ్ లో చూసిన చెత్త చెందారంతో ఉందని దీనివలన దోమలు బ్రదర్ ఎక్కువ ఉందని ప్రజలు ఆస్పత్రులు చుట్టూ తిరుగుతున్నారని, అలాగే వీధి కుక్కలు,పందులు, ఆవులు నిరంతరం రోడ్డుపై సంచరిస్తూ ప్రజలను చిన్నపిల్లలను కరవడం జరుగుతుంది. ఈ నువ్వు బుజ్జి వాళ్ళను రోడ్ల పైన సంచరిస్తూ ఉండటం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని కావున మున్సిపల్ అధికారులు, సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యవర్గ సభ్యులు కసాపురం రమేష్,సురేంద్ర, రంగమ్మ పట్టణ కమిటీ సభ్యులు షాష,తిమ్మప్ప, శివమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ



**బద్వేల్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్)** ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త నిరసనలో భాగంగా ఈరోజు బద్వేల్ నియోజకవర్గం కలసపాడులో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఓటర్ల జాబితా విషయంలో అవకతవకలు సృష్టించి అనేక దొంగ ఓట్లను నమోదు చేసి ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడుస్తుందని, దీనిపైన కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడుతుందని ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు, ఈరోజు కలసపాడులో సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని ఆమె అన్నారు. జిల్లావ్యాప్తంగా లక్ష సంతకాల సేకరణ చేసి ఓట్ చోరీకి వ్యతిరేకంగా ప్రతి పౌరుడికి తన ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్యం తీసుకువచ్చి, ప్రతి ఓటర్ యొక్క గళాన్ని ఎన్నికల సంఘానికి తెలిసే విధంగా ఈ సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ సభ్యులు డాక్టర్ అన్వర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న రామిరెడ్డి , కలసపాడు మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, బి. కోడూరు మండల అధ్యక్షుడు గుర్రప్ప, కాశినాయన మండలం అధ్యక్షుడు పుల్లూరు ఖాజావలి, కాంగ్రెస్ నాయకులు భాష, కిషోర్, ముజాహిద్ ,సాల్మన్ , నాయబ్ రసూల్, బాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి ఎంఎంఆర్ ట్రస్ట్ అండగా ఉంటుంది

**-వైసీపీ నేత మురళీ కృష్ణం రాజు**



**కాకినాడ జిల్లా సెప్టెంబర్..22( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఎంఎంఆర్ ట్రస్ట్ తరఫున ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తామని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణంరాజు అన్నారు. సోమవారం మండలం లోని ధర్మవరం గ్రామంలో పర్యటించి వాళ్ళ కుటుంబాలను పరామర్శించారు. దీనిలో భాగంగా గ్రామానికి చెందిన నూలు భావన ఋషి ఇటీవల కాలంలో అనారోగ్యంకు గురికావడంతో వారిని పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా మురళీ రాజు మాట్లాడుతూ తమ ట్రస్ట్ తరఫున ప్రతి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవడంతోపాటు అండగా ఉంటానని భరోసా కల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నానిపల్లి చంటి,కోలా తాత బాబు,బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు, రాయుడు దొరబాబు,గుద్దాటి రమేష్,గిడుతూరి రాంబాబు,నూలు రమణ,నూలు నూకరాజు,కేశవరపు శ్రీను,నల్ల వెంకటేష్,దాడి పుత్రయ్య, కడారి వీరబాబు,కడారి శ్రీను, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన దసరా వేడుకలు







**మహాలక్ష్మి దేవాలయం నుండి 102 కలిశాలతో తరలివచ్చిన మహిళలు**
**ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**బద్వేల్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలోని దసరా ఉత్సవాలలో భాగంగా సోమవారం బద్వేల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో వైభవంగా ప్రారంభమయ్యాయి ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు,గౌరవ అధ్యక్షులు కనుమర్లపుటి శ్రీ రామచంద్ర వరప్రసాద్, సెక్రెటరీ ఉరిమి శ్రీనివాసులు, ట్రెజరర్ భూపాలం నాగరాజరావు, జాయింట్ సెక్రెటరీ సగల గోవిందస్వామి, ఉపాధ్యక్షుడు మాలపాటి వెంకటేశ్వరరావు జుటూరు నాగరాజు, యాదాళ్ళ కృష్ణమూర్తి, చలపాటి రవికుమార్, చాటకొండ సత్యనారాయణ ప్రసాద్, దరిశ సుబ్బరాజ, జాయింట్ సెక్రెటరీ లు చిన్ని నరసింహ దిండుకుర్తి సుబ్బరాయుడు, బెస్త మల్ల సునీల్ కుమార్, సగల రాధాకృష్ణమూర్తి, గుబ్బ వెంకటేశ్వర్లు, కొప్పరపు శ్రీనివాసులు, కోలపర్తి వెంకట సుబ్బారావు, తుమ్మలపెంట వెంకటసుబ్బయ్య మరియు కమిటీ సభ్యులు తో పాటు ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే వాసవి మాత అమ్మవారికి వివిధ రకాల విశేష పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు పలువురు భక్తులు భక్తిశ్రద్ధలతో వాసవి మాత అమ్మవారిని తెల్లవారు జామ నుండే దర్శించుకుని తమ భక్తినీ చాటుకున్నారు అనంతరం మహాలక్ష్మి దేవి ఆలయం నుంచి 102 కలశాలతో పవిత్ర గంగా నది జలాన్ని ఆర్యవైశ్య మహిళలు పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకుంటూ గ్రామోత్సవంగా అమ్మవారి శాలకు చేరుకున్నారు అమ్మవారు కలశాల వెంట కోలాటం తో పాటు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి అమ్మవారు కలశాలకు అడుగడుగున మంచినీరు వారు పోసి తమ భక్తి ని చాటుకున్నారు తెల్లవారుజాము నుండి వేద పండితుల ఆధ్వర్యంలో గణపతి హెూమం లక్ష్మి కుబేర హెూమం రుద్ర హెూమం అక్కడికి వచ్చిన భక్తులందరికీ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవత లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, ఆ.పో.పా పాలకవర్గం అధ్యక్షులు నూకల రెడ్డయ్య, మహిళ విభాగ్ ప్రెసిడెంట్ సుధారాణి, తోపాటు కమిటీ సభ్యులు ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టి 2.0 తో పేద, మధ్య తరగతి ప్రజలకు పండుగ



**సెప్టెంబర్ 22 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )–** జీఎస్టీ సంస్కరణల నేపథ్యంలో నెల్లూరు నగరంలో అవగాహన కార్యక్రమం – ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశాలతో ప్రజలకు, చిరు వ్యాపారస్తులకు, దుకాణదారులకు అవగాహన కల్పించిన టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి – పండగపూట.. పసందైన మాట – జిఎస్టి 2.0 తో హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజానీకం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పేద మధ్యతరగతి వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా అమలు చేస్తున్న జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశ వ్యాప్తంగా పండగ వాతావరణం నెలకొందని నెల్లూరు జిల్లా టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి అన్నారు. నేటి నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జీఎస్టీ 2.0 నేపథ్యంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి ఆదేశాలతో కేతంరెడ్డి వినోద్ రెడ్డి నగరంలోని ములుమూడి బస్టాండ్ సెంటర్లో స్థానిక ప్రజలకు, చిరు వ్యాపారులకు, దుకాణదారులకు అవగాహన కల్పించారు. జిఎస్టి తగ్గింపుతో కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రతి దుకాణానికి తిరుగుతూ ప్రజలను పలకరిస్తూ నిర్వహించిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. నేటి నుంచి దేశవ్యాప్తంగా జిఎస్టి బచత్ ఉత్సవాలు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. నవరాత్రుల ప్రారంభం రోజు నుంచే జిఎస్టి సంస్కరణలు అమల్లోకి తేవడం ఎన్డీఏ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. గతంలో ఉన్న పన్ను విధానం సంక్లిష్టంగా ఉండేదని, ఆ చిక్కుముడులను తొలగిస్తూ 2017 లో నాటి ఎన్డీఏ ప్రభుత్వం జిఎస్టి అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. తిరిగి 2025లో జీఎస్టీ లో సంస్కరణ చేస్తూ నాలుగు స్లాబులను రెండు స్లాబ్ లకు తగ్గించి సామాన్య, పేద ప్రజలకు ఎంతో ఊరట కలిగించారన్నారు. ప్రతి ఇంటికి జీఎస్టీ ప్రతిఫలాలు అందించేందుకు కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి, సీఎం చంద్రబాబు నాయుడు గారికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి, ఎంపీ రెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ జీఎస్టీ సంస్కరణల అమలుకు సంపూర్ణ మద్దతు తెలియజేసిన కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. సామాన్య ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నిత్యావసర సరుకులలో 47% వస్తువులను జీఎస్టీ నుంచి మినహాయించడం గొప్ప విషయం అన్నారు. నిత్యం ప్రజలు ఉపయోగించే సబ్బు, షాంపూలు, బ్రష్, పేస్ట్, చీపురు, పప్పు, ఉప్పు, పెన్నులు, పెన్సిల్లు వంటి నిత్యావసరాలపై పన్ను మినహాయింపుతో ప్రతి కుటుంబానికి నెలకు 5 వేల నుంచి 20 వేల వరకు పొదుపు అవుతుందని పేర్కొన్నారు. సామాన్య ప్రజలు కూడా దీని అర్థం చేసుకొని ఎన్డీఏ ఆధ్వర్యంలో తమకు జరిగే మేలును వివరించాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటుందన్నారు. ఇంటి నిర్మాణానికి ఇటుక ఇటుక పేర్చినట్లు దేశ ఆర్థిక రంగ బలోపేతానికి సంస్కరణలు అమలు చేస్తున్న నిజమైన నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ అని చెప్పారు. గతంలో 2 లక్షలు ఆదాయం ఉన్నా ఆదాయపన్ను విధించే వారని, కానీ నేడు సంవత్సరానికి 12 లక్షల ఆదాయం ఉన్నా ఇన్కమ్ టాక్స్ లేదన్నారు. సీఎం చంద్రబాబు గారి పాలనలో రాష్ట్రం పురోగమిస్తోందని, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సారధ్యంలో నెల్లూరు జిల్లా అభివృద్ధిలో ముందుకెళుతుందన్నారు. ఎంపీ సహకారంతో ఇప్పటికే జిల్లాలో పలు ప్రాజెక్టులకు నిధులు సమకూరాలని మరిన్ని ప్రాజెక్టులు తెచ్చేందుకు ఎంపి వేమిరెడ్డి కృషి చేస్తున్నారన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజా సేవ చేస్తూ వందలాది మందికి ట్రై సైకిల్స్ అందించారని, త్వరలోనే విపిఆర్ నేత్ర ద్వారా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించనున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరు కూడా కూటమి ప్రభుత్వానికి తమ మద్దతు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సిద్దు సుబ్బారెడ్డి, ఎల్ సి రమణారెడ్డి, సాయి కృష్ణారెడ్డి, కనకేశ్వరరావు, జాన్ డేవిడ్, ఉడాలి సూర్యనారాయణ, వినయ్, కుక్క ప్రభాకర్, సుభాని, సియోన్, మహిళా నాయకులు శిరీష రెడ్డి, జాన్సీ, భార్గవి, అనుష తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంతక్షణమేఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించాలి ఏపీజీ ఈఏ ?డిమాండ్



**తాళ్లపూడి, సెప్టెంబర్22, ప్రజాజ్యోతి న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు తక్షణమే 12వ పీఆర్సీ పే రివై జన్ కమిషన్ను నియమించా లని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యో గుల సంఘం (ఏపీజీఈ ఏ)డి మాండ్ చేసింది. తూర్పు గోదా వరి జిల్లాలోని తాళ్లపూడి మం డల పరిషత్ కార్యాలయ స మావేశమందిరం లో ఏపీజీ ఈఏ రాష్ట్ర పిలుపులో భాగం గా నిర్వహించిన "రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం" కార్యక్రమంలో డిమాండ్లను వెల్లడించారు.?ఈ సందర్భంగా ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షుడు పి. గిరిప్రసాద్ వర్మ మాట్లాడు తూ, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివ రకు 15 పీఆర్సీలు ఇవ్వాల్సి ఉ న్నా, కేవలం 11 పీఆర్సీలు మా త్రమే విడుదల చేయడం అ న్యాయమని అన్నారు. కనీసం 12వ పీఆర్సీకి కూడా కమిషన్ నియమించకపోవడం ఆందోళ నకరమని,ఈ విషయంలో ఏపీ జీఈఏ ఉద్యోగుల పక్షాన పోరా డుతుందని స్పష్టం చేశారు.అ లాగే, ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన రూ. 25 వేల కో ట్లను వెంటనే విడుదల చేయ డానికితగిన కార్యాచరణ ప్రక టించాలనిఆయన కోరారు. స చివాలయ ఉద్యోగుల కొరకు?కొన్ని ప్రధాన డిమాండ్లను ప్రతి పాదించారు సచివాలయ ఉ ద్యోగులకు తగిన రక్షణ కల్పిం చాలని జిల్లా ఉపాధ్య క్షుడు కె. వెంకటేశ్వరరావు కోరారు. అం బేడ్కర్ కోనసీమ జిల్లాలో విధు లు నిర్వర్తిస్తున్న ఏఎ న్ఎంపై జరిగిన దాడిని ఆయన తీవ్రం గా ఖండించారు. దాడి చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసు కుని అరెస్ట్ చేయాలని డిమాం డ్ చేశారు.?పెండింగ్ బకాయిల చెల్లింపు ఉద్యో గుల డిమాండ్ల పరిష్కారానికి వెంటనే చర్చలు జరపాలని జిల్లా సంయుక్త కా ర్యదర్శి దినేష్ కోరారు.పెండిం గ్ లోఉన్న డి.ఏ. బకాయిల ను విడుదల చేయాలని కోరు కొం డ తాలూకా శాఖ కార్యదర్శి భగవాన్ దాస్ డిమాండ్ చేశా రు. అలాగే?ఆర్టీసీ ఉద్యోగులకు ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంట్ స్కీమ్ను అమలు చేసి ?ప్రభు త్వ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలన్నారు ?వైద్య, ఆరోగ్యరంగాల ఉద్యోగులకు చెల్లించాల్సిన అలవెన్సులు వెంటనే విడుదల చేసి, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాల న్నారు .?ఈ కార్యక్రమంలో ఏ పీ జీఈఏ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆ ర్. సూర్యనారాయణ రూపొం దించిన పీఆర్సీ విధానం, ఏపీ జీఈఏ వైఖరి, అలాగే ప్రభు త్వం చెల్లించాల్సిన రూ. 25 వే ల కోట్ల చెల్లింపుల గురించిన వీడియోలను ప్రదర్శించారు. ఈ సమావేశానికి పోలవరం తాలూకా శాఖ ఆధ్యక్షులు సీని యర్ కామ్రేడ్ మెణ్ణి .వెంకటేశ్వ రరావు అధ్యక్షత వహించారు సమావేశం అనంతరం కొవ్వూ రు తాలూకా శాఖ నాయకులు ఎం. కృపావరం వందన సమ ర్పణ చేశారు. ఈ కార్యక్ర మం లో తాళ్లపూడి మండలం లోని వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యో గులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు

## విద్యార్థులకు వృత్తి రీత్యా కోర్సులపై అవగాహన కలిగి ఉండాలి

**తాళ్లపూడి, సెప్టెంబర్ 22 , ప్రజాజ్యోతి న్యూస్** విద్యార్థులు ఉన్నత చదువుల తో పాటు వృత్తి విద్యా కోర్స్ లు పట్లరిటైల్ మరియుమార్కెటిం గ్ రంగం లో ఉపాధి అవకాశా లు పట్ల అవగాహన కలిగి ఉం డాలని వృత్తి విద్యా ఉపాధ్యా యురాలు పేరాబత్తుల. శశికళ విద్యార్థులకు సూచించారు.పో లవరం మండలం గూటాల జి ల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూరెడ్డి. చంద్ర శేఖర్ మరియు స్కూల్ అసిస్టెంట్ కోరాడ. రాజ రాజేశ్వరి సహకారంతో తాళ్లపూడి లో ఉన్న విక్టరీ బజార్ మరి యు సూపర్ మార్కెట్ , ఎలక్ట్రికల్ షాపులకులకు విద్యార్థుల ను తీసుకెళ్లి వ్యాపారంపై అవ గాహన కల్పించారు. ఇంటర్న్ షిప్ కార్యక్రమం లో చురుకు గా విద్యార్థులు పాల్గొన్నారు. రిటైల్ మరియు మార్కెటింగ్ వృత్తి



విద్య కోర్సులను నేర్చు కొని ఉపాధిలో అవకాశాలు పొందే అవకాశం ఉందన్నారు

## కార్పొరేట్ మంగళ షాపులను తొలగించాలని సంతకాల సేకరణ చేసిన ప్రతులను జిల్లా కలెక్టర్ కి ఇచ్చిన క్షవర వృత్తిదారుల



**గుంతకల్లు సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలో కార్పొరేట్ మంగళ షాపులను తొలగించాలని ప్రజలు,ప్రజా సంఘాల నాయకుల ద్వారా సంతకాల సేకరణ దాదాపు 3,000 మంది ప్రజలు సంతకాలు చేసిన ప్రతులను సోమవారం అనంతపురంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కి క్షవర వృత్తిదారుల ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా క్షవర వృత్తి దారుల సంఘం జిల్లా కన్వీనర్ బి.శ్రీనివాసులు మద్దతు ఇచ్చిన కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య, గుంతకల్లు క్షవర వృత్తిదారుల సంఘం కార్యదర్శి సూరి,అధ్యక్షుడు లక్ష్మీనారాయణ,కోశాధికారి బ్రహ్మ,కలెక్టర్ తో మాట్లాడు తూ గుంతకల్లు పట్టణంలో కార్పొరేట్ మంగళ షాపుల వలన సాంప్రదాయ మంగళ వృత్తి దారుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి, గుంతకల్లు పట్టణం చాలా చిన్నది ఎటువంటి పరిశ్రమలు లేవు ఉపాధి అవకాశాలు కూడా లేవు ఇటువంటి ప్రాంతంలో కార్పొరేట్ మంగళ షాపులు ఉంటే మా జీవనం చాలా కష్టంగా ఉంటుంది. కావున తమరు మా మీద దయవుంచి కార్పొరేట్ మంగళ షాపులను తొలగించి మా కుటుంబాలను ఆదుకోవాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో క్షవర వృత్తిదారుల సంఘం నాయకులు శివ,ఎర్రి స్వామి, సురేంద్ర,రంగా,సాయి బాలకృష్ణ, బాల, శంకర్, వాసు, మధు, నవీన్, మొదలగు వారు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన దసరా ఉత్సవ వేడుకలు



**రాయచోటి సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా రాయచోటిలో దసరా (శరన్నవరాత్రి) ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని ఎన్ఎస్ఎన్ కాలనీలో వెలసిన శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం ప్రధాన అర్చకులు నటరాజ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలతో ఉత్సవాలు మొదలయ్యాయి.మొదట అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అభిషేక కార్యక్రమం జరిపారు. ఈ వేడుకల్లో పట్టణంలోని మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. అభిషేకం అనంతరం అమ్మవారిని భక్తులకు దర్శనమీయించి, తీర్థప్రసాదాలు అందజేశారు.తరువాత అమ్మవారిని శ్రీ దీక్ష బంధర అలంకారంలో అలంకరించడం విశేషంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రతిభా జూనియర్ కళాశాల కరస్పాండెంట్ అరమాటి ఇది శివగంగి రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు.

## కార్మికుల 8గం పని 13 గంటలు పంచిన కుటమి.

**అసెంబ్లీలో పెట్టిన బిల్లు వెంటనే ఉప సంహారించుకోవాలి. సీఐటీయూ.**



**పోదూరు, సెప్టెంబర్ 22,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పారిశ్రామికవేత్తలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 13 గంటలకు పెంచుతూ అసెంబ్లీలో పెట్టిన బిల్లును తక్షణమే విరమించుకోవాలని సిఐటియు మండల కన్వీనర్ బండి రంగారావు అన్నారు. సోమవారం స్థానిక కచేరి సెంటర్లో 13 గంటల పని దినాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వచ్చి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలను నూటికి నూరు శాతం సమర్ధిస్తూ కార్మిక వర్గానికి తీవ్ర దోహం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికులను బానిసలుగా చేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని దీనిలో భాగంగానే మన రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో కార్మికులు రోజుకు 8 గంటల మాత్రమే పనిచేసే నిబంధనను 13 గంటలు పని చేయాలని బిల్లును ప్రవేశ పెట్టడం ధర్మార్గపు చర్య అని అన్నారు. దీనివల్ల కార్మికులు జీవన ప్రమాణం తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పని దినాన్ని ఆరు గంటలకు తగ్గించాలని అనేక చోట్ల పోరాటాలు జరుగుతున్నాయని దీనికి భిన్నంగా 13 గంటలకు పెంచడం ఎవరి ప్రయోజనం కోసం పెంచారని కుటవి ప్రభుత్వం తెలియజేయలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కో కన్వీనర్ నేలపాటి విజయలక్ష్మి, నాయకులు తలుపురి బుల్లబ్బాయి, కుసుమ జయరాజు, పి మోహన్ రావు, రొక్కాల దేవాదానం, దేవా బత్తుల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

**– నాయుడు వీధిలో భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం**





**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** వినాయక నవరాత్రులు ముగించుకుని పొందూరు మండల కేంద్రంలో నాయుడు వీధిలో భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. కీర్తి శేషులు అనకాపల్లి అక్కలనాయుడు మాస్టర్ నాటి నుండి నేటి వరకు ఆయన స్ఫూర్తితో ప్రతీ ఏటా నాయుడు వీధి యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నిమజ్జోనత్సవం అనంతరం నిర్వహించిన ఈ కార్యక్రమానికి టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మీ,రెండవ ఎంపీటీసీ అనకాపల్లి వాణి, రిటైర్డ్ ఉపాద్యాయులు కోరుకొండ విజయ్ కుమార్ ముఖ్య అతిధులుగా పాల్గొని స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు తరలివచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అనకాపల్లి విజయలక్ష్మీ,కోరుకొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ,ప్రతీ జీవి జీవించడానికి అన్నం అవసరమన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం అనేది ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. ప్రతీ ఏటా నాయుడు వీధి యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం విశేషమని తెలిపారు.

# కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలి :

## మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



**ప్రజాజ్యోతి( స్టాఫ్ రిపోర్టర్) , పోడూరు, సెప్టెంబర్ 22 :** మండల, గ్రామ, బూత్ స్థాయి కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు నాయకులకు సూచించారు.పోడూరు మండలం తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలో ఆయన గ్రామ, మండల, బూత్ కన్వీనర్లతో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటి ప్రతిష్టకు బలోపేతానికి కృషి చేసే కార్యకర్తలను ఎంపిక చేసి మండల, గ్రామ, బూత్ లెవెల్లో కమిటీలన్నీ పూర్తి చేయాలన్నారు. ప్రజా పక్షాన ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని ప్రతిపక్షంగా ప్రజా సేవకులుగా మన బాధ్యతని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు సూచించారు. స్థానిక ఎన్నికలకు ప్రకటన వెలువడిన నేపథ్యంలో కమిటీలు పూర్తి చేయాలన్నారు. పార్టీ పిలుపు మేరకు ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏకపక్ష ధోరణి, సూపర్ సిక్స్ పథకాల అమలులో మాయాజాలం ప్రజలు గుర్తిస్తున్నారని తెలిపారు. స్థానిక ఎన్నికలకు సంబంధించి ప్రకటన వెలువడడం అందుకు సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. మండల పార్టీ కన్వీనర్ల గూడూరి దేవేంద్రుడు, నలిమిల్లి బాబిరెడ్డి, దంపనబోయిన బాబురావు, మేడపాటి సాయి చంద్ర మౌళీశ్వర రెడ్డి, పోతుమూడి రామచంద్రరావు, బుర్ర రవికుమార్, చింతపల్లి గురు ప్రసాద్, భూపతిరాజు శ్రీనివాసరాజు, కర్రీ వేణు బాబు,కోట వెంకటేశ్వరరావు, కుక్కల కిరణ్, పిల్లి రుద్ర ప్రసాద్. గుబ్బల వీరబ్రహ్మం, మేడిచర్ల పండు, కుక్కల సూరిబాబు, గొట్టుముక్కల ఏసురత్నం, పులిదిండి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు


# దొంగ ఓట్లకు వ్యతిరేకంగా దౌల్తాపురం ప్రభాకర్ ఆధ్వర్యంలో సంతకాలు సేకరణ



**గుంతకల్లు సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):**ఓట్ల దొంగ గద్దెదిగు దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా రాహుల్ గాంధీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు గుంతకల్లు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దౌల్తాపురం ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు పట్టణము అధ్యక్షులు తగరం రామాంజనేయులు అధ్యక్షతన ఓట్ చోరీ గద్దె చోరీ అనే నినాదంతో సోమవారం గుంతకల్లు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు సంతకాల సేకరణ వేదిక వరకు ర్యాలీ నిర్వహించి, అక్కడ ఏర్పాటుచేసిన వేదిక వద్ద గుంతకల్లు పట్టణ ప్రజల తో సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా ప్రజలు సంతకాల సేకరణకు సహకరించడం జరిగిందని ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా గుంతకల్లు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ప్రభాకర్ మాట్లాడుతూ మోడీ చేస్తున్నటువంటి మోసాలను ప్రజలకు తెలియజేస్తూ గత మూడు పర్యాయాలు కూడా నరేంద్ర మోడీ మోసంతోనే గద్దెనెక్కడం జరిగింది.ఈ నరేంద్ర మోడీకి మోసం చేయ డమే తప్ప ప్రజలకు మంచి చేయడం జరగదు,గత పది సంవత్సరాల నుంచి కూడా జీఎస్టీ 18 28% బాది సుమారు 55 లక్షల కోట్ల రూపాయలు ప్రజల సొమ్మును దోచుకొని ఇప్పుడు తగదనమ్మ అంటూ ఐదు శాతం 12 శాతం నేను పెట్టాను జీఎస్టీ ప్రజలకు ఎంతో సహాయం చేస్తున్న నేను అని చెప్పేసి మాయమాటలు చెప్పడం ప్రజలందరూ కూడా గమనిస్తున్నారు.రాబోయే రోజుల్లో ఈ మోడీకి గుణపాఠం చెప్పి గద్య దించడం ఖాయ మని చెప్పేసి ప్రభాకర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, మాజీ టౌన్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ బాషా,స్టేట్ మైనార్టీ జనరల్ సెక్రెటరీ యూసఫ్ ఖాన్,జిల్లా జనరల్ సెక్రెటరీ పోలికి రామచంద్ర, పట్టణ ఉపాధ్యక్షులు బి. పుల్లన్న,మైనార్టీ నాయకులు రహంతుల్లా, మండల అధ్యక్షులు విజయమోహన్ రెడ్డి,కిసాన్ సెల్ తిమ్మారెడ్డి, ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షులు డి.రవికుమార్, గుమ్మనూర్ ఓబులేసు, మస్తానప్ప, తయిదాసు, మల్లేష్, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సువర్ణ, గుంతకల్లు పట్టణ మహిళా అధ్యక్షురాలు దీప్తి తదితర కార్యకర్తలు పాల్గోన్నారు.

# బోయ వాల్మీకులను ఎస్టీ రిజర్వేషన్ లోకి చేర్చండి :

## బి.వి.ఎస్ మండల అధ్యక్షులు వి.వి.నాయుడు



**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలి లోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ( బోయ వాల్మీకి సమితి ) బి.వి.ఎస్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బి.వి.ఎస్ తుగ్గలి మండల అధ్యక్షులు వి.వి.నాయుడు, తహసిల్దార్ ఎస్.రవి కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బి.వి.ఎస్ మండల అధ్యక్షులు వి.వి.నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బోయ వాల్మీకులు ఉమ్మడి 5 జిల్లాలలో ఎస్టీలుగా, మిగిలిన ఉమ్మడి 8 జిల్లాలలో బీసీలుగా కొనసాగుతున్నారని. రాష్ట్రంలో ఈ విధంగా బోయ వాల్మీకుల మధ్య ప్రాంతీయ బేధాలు ఉండకుండా బిజెపి, టిడిపి, జనసేన మూడు పార్టీలు కూటిమిగా ఏర్పడి 2024 అసెంబ్లీ ఎన్నికల్లో బోయ వాల్మీకులను ఉద్దేశించి కూటమి అభ్యర్థులకు ఓట్లేసి గెలిపిస్తే అధికారం చేపట్టిన ఏడాదిలోపు ఎస్టీ రిజర్వేషన్ లోకి పునరుద్ధరణ చేస్తామని కూటమి నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరమైపోయిన కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడం బోయ వాల్మీకిల్ని మరోసారి మోసం చేయడమేనని వారన్నారు. బోయ వాల్మీకుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలు తూతూ మంత్రంగా అసెంబ్లీలో ప్రస్తానం చేయడం జరుగుతుందని. కూటమి ప్రభుత్వం బోయ వాల్మీకులను ఎస్టీ రిజర్వేషన్ లోకి చేర్చకుండా కాలయాపన చేస్తుందని. ఇదే విధంగా కొనసాగితే రాబోతున్న స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి బోయ వాల్మీకులు పెద్ద దెబ్బ కొడతారు అని వారన్నారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తక్షణమే ఎస్టీ రిజర్వేషన్ వాల్మీకులకు అమలు చేయాలని వారు పేర్కొన్నారు. ఎస్టీ జాబితాలో చేర్చకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని, బోయ వాల్మీకుల దెబ్బ రుచి చూపిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో బి.వి.ఎస్ మండల నాయకులు శేఖర్, లోకేష్, సుంకన్న, వీరేష్, శివశంకర్, రాంప్రసాద్, రామాంజనేయులు, జయరాముడు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలకు అప్రమత్తత అ వసరం

## జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఐపీఎస్

**బాపట్ల సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచార పోస్టర్లు, కరపత్రాలను సోమవారం క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. డిజిటల్ అరెస్ట్ (ఆన్లైన్ వీడియో కాల్ లో అరెస్ట్) అనే పదం భారత చట్టాల్లో లేదని, ఇలాంటి కాల్స్ కు స్పందించవద్దని ఎస్పీ తెలిపారు ఈ డిజిటల్ యుగంలో సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ సైబర్ నేరాలు కూడా అదే రీతిలో పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్ వినియోగం విస్తృతం కావడంతో సైబర్ నేరగాళ్లు ప్రజలను సులభంగా లక్ష్యంగా చేసుకుంటున్నారని చెప్పారు. చీరాలలో ఇటీవల జరిగిన ఒక ఘటనలో విశ్రాంతి ఉద్యోగి డిజిటల్ అరెస్ట్ పేరుతో కోట్ల రూపాయలు కోల్పోయారని గుర్తుచేశారు. ప్రస్తుతం డిజిటల్ అరెస్ట్, నకిలీ పీఎం కిసాన్ యాప్‌లు, ఇన్వెస్ట్మెంట్ మోసాలు, నకిలీ లోన్ యాప్‌లు, ఫేక్ వెబ్‌సైట్లు, బ్యాంకింగ్ మోసాలు, సోషల్ మీడియా మోసాలు వంటి పద్ధతుల ద్వారా ప్రజలను మోసగాళ్లు మభ్య పెడుతున్నారని తెలిపారు. ఈ తరహా మోసాలకు విద్యావంతులు సైతం బలవుతున్నారని ఎస్పీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఎలాంటి వ్యక్తిగత లేదా బ్యాంకింగ్ వివరాలను పంచు కోవద్దన్నారు అనుమానాస్పద లింకులు, నెంబర్లకు స్పందించవద్దు అని సూచించారు. ఓటిపి, పాస్‌వర్డ్ ఎవరికీ చెప్పకూడదని చెప్పారు. అనుమానం కలిగితే వెంటనే కాల్‌ను డిస్కనెక్ట్ చేసి సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలి. సైబర్ నేరాలకు బలైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్లో లో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.




జిల్లాలో పాఠశాలలు, కళాశాలలు, ముఖ్య ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించనున్నామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, చీరాల డిఎస్పీ మోయిన్, ఎస్ బి సి ఐ నారాయణ,సైబర్ సెల్ ఆర్ ఐ శ్రీకాంత్,రూరల్ సర్కిల్ సీఐ హరికృష్ణ, చీరాల వన్ టౌన్ సిఐ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య శ్రీ సేవలను పునరుద్ధరించాలి

- సేవలను నిలుపుదల చేయడంతో పేద వానికి తప్పని ఇక్కట్లు
- కూటమి ప్రభుత్వం ఆరోగ్య శ్రీ సేవలపై దృష్టి పెట్టాలి
- వైసీపీ ఉత్తరాంధ్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు గొర్లె సూర్యారావు



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** ఆంధ్ర రాష్ట్రంలో ఆరోగ్య సేవలు నిలిపివేయడంతో ప్రతీ ఒక్క పేదవాడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని వైసీపీ ఉత్తరాంధ్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు గొర్లె సూర్యారావు అన్నారు. ఇటీవల తన కుమారునికి చెవిలో రంధ్రం కావడంతో శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రిలో చేర్చారు. ఆరోగ్య సేవలు నిలిపివేయడంతో సొంత డబ్బుతో వైద్యం చేయించుకోవాల్సి వస్తుందని వాపోయారు. ప్రతీ పేదవానికి ఆరోగ్య శ్రీ సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. అటువంటి పథకాన్ని కూటమి ప్రభుత్వం నిలిపివేయడంతో ప్రతీ ఒక్కరూ వైద్యం చేయించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని కోటకిబ్రుభుత్వం పరిగణలోకి తీసుకుని ప్రతీ ఒక్క పేద వానికి వైద్య సేవలు అందుబాటులో ఉంచేలా ఆరోగ్య శ్రీ పథకాన్ని మరలా పునరుద్ధరించాలి అని కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న సూర్యారావు తనయుడిని వైసీపీ నేతలు గుడ్ల మోహన్,గాడు నాగరాజు ,రాజా గోపాల్ ,రాంబిల్లి శ్రీనివాస రావు తదితరులు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

# అభివృద్ధిలో బాపట్ల జిల్లా రాష్ట్ర స్థాయిలో టాప్ 3 లో ఉండాలి


: కలెక్టర్ డా.వి.వినోద్ కుమార్



**బాపట్ల సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రేపల్లె, సెప్టెంబర్ 22: రాష్ట్ర అభివృద్ధిలో బాపట్ల జిల్లా టాప్ 3లో నిలవాలని అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదేశించారు. సోమవారం రేపల్లె రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో వై.రామలక్ష్మి, డీఎస్పీ ఏ.శ్రీనివాస్‌రావుతో కలిసి జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ పాల్గొన్నారు.ప్రతీ సోమవారం జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలు నిర్వహించబడతాయని, పీజీఆర్ఎస్‌లో అందిన అర్జీలపై ఉదయం 9 నుండి 10 గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేస్తామని కలెక్టర్ తెలిపారు. అన్ని ఫైల్స్‌ను ఈ–ఆఫీస్ ద్వారానే పంపాలని జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు.ఈ నెల 26, 27 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకుని ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. వరద ప్రభావిత గ్రామాలను ముందుగానే గుర్తించి అవసరమైన చోట్ల బోట్లు, గజ ఈతగాళ్లు, వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున డీఎంహెచ్ఓ, డీసిహెచ్ ప్రతి రోజు పర్యటించి వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య అధికారులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి అందులో కలెక్టర్‌ను యాడ్ చేయాలని ఆదేశించారు.జిల్లాలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, చెత్త దిబ్బలు, కొబ్బరి బొండాల చిప్పలు తొలగించి పరిశుభ్ర వాతావరణం కల్పించాలని డిపిఓను ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను బాగా నిర్వహించిన జిల్లాలకు ప్రభుత్వం అవార్డులు ప్రకటిస్తుందని తెలిపారు.తరువాత కలెక్టర్ రేపల్లె మండలం పెనుమూడి వారధి, భట్టిప్రోలు మండలంలోని కరకట్టలను పరిశీలించారు. గత సంవత్సరం వరదలతో దెబ్బతిన్న కరకట్టలపై చేపట్టిన మరమ్మత్తులను ఇరిగేషన్ ఏఈ వివరించగా, ఈసారి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అన్నిశాఖల మండల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# అమ్మవారి కటాక్షం ప్రజలందరిపైన ఉండాలి

- కోట దుర్గమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** పాలకొండ లో వెలిసి ఉన్న ప్రత్యక్ష దైవం కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ కోట దుర్గ అమ్మవారిని మాజీ స్పీకర్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం కుటుంబ సభ్యుల సమేతంగా దర్శించుకున్నారు. దుర్గా దేవి శరన్న వరాత్రుల్లో భాగంగా మొదటి రోజు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి గా అవతరించిన అమ్మవారిని తమ్మినేనికుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు తమ్మినేనికి ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం చేసుకున్న అనంతరం స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులకు పురోహితులు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ తీర్థప్రసాదాలు, అమ్మ వారి చిత్ర పటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకొండ మాజీ ఎం ఎల్ ఎ విశ్వసరాయి కళావతి పాలవలస మణికంఠబాబు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాంబాబు రాష్ట్ర పంచాయతీరాజ్ జాయింట్ సెక్రటరీ వావిలిపల్లి మురళి ఎంపీపీ కర్ణేన దీప జడ్పిటిసి బెజ్జపురం రామారావు రాష్ట్ర బూత్ కమిటీ కార్యదర్శి అల్లం శెట్టి ఉమామహేశ్వరరావు ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు డి సి ఎం ఎస్ మాజీ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు సర్పంచులు వేగు రాజారావు జడ్డు మహేష్ మండల ఉపాధ్యక్షులు కోచాడ రాము మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు సింగపూరపు కోటేశ్వరరావు మండల యూత్ అధ్యక్షులు మామిడి శ్రీను నాయకులు తొత్తడి సురేష్ బొడ్డేపల్లి నారాయణమూర్తి జల్లు జగదీష్ వావిలిపల్లి గోవిందరావు ఉప్పెనవలస శ్రీను రామిని సాహు తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పట్టణంలో సందడి చేసిన సినీ యాక్టర్ నిధి అగర్వాల్





కాసం ఫ్యాషన్ స్టోర్ ను ప్రారంభత్సవంలో సినీ యాక్టర్ నిధి అగర్వాల్, గుంతకల్లు ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు

**గుంతకల్లు సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):** స్థానిక పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డు లో స్మార్ట్ గోపా టవర్స్ నందు ఏర్పాటు చేసిన నూతన 19వ కాసం ఫ్యాషన్ స్టోర్ ప్రారంభోత్స వంలో ముఖ్య అతిథిగా సినీ యాక్టర్ నిధి అగర్వాల్, గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కాసం ఫ్యాషన్ స్టోర్ ని పట్టణంలో ఏర్పాటు చేయడం, ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన డం చాలా సంతోషంగా ఉందనీ అన్నారు.తక్కువ ధరలో మన్నికైన, నాణ్యత మైన దుస్తువులను ప్రజలకు అందించడం కాసం ఫ్యాషన్ ప్రత్యేకతనీ ఆమె అన్నారు. గుంతకల్లు ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు మాట్లాడుతూ కాసం ఫ్యాషన్ స్టోర్లో స్థానిక నిరుద్యోగ యువతీ యువకు లను పనిచేయుటకు స్థానం కలిగించినందుకు స్టోర్ నిర్వాహకులను అభినందిస్తు న్నాను. ఇలాంటి పెద్ద పెద్ద మంచి స్టోర్లు నాణ్యమైన వస్తువులు అందిస్తున్న స్టోర్ ను మనం ఆదరించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ముక్కన్న గారి గుణశేఖర్,మండల కన్వీనర్ రామన్న చౌదరి, బండారు ఆనంద్,డాక్టర్ పత్తి హిమబిందు,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ ఫజలు,సొసైటీ బ్యాంక్ చైర్మన్ తలారి మస్తానప్ప మరియు కూటమి నాయకులు కార్యకర్తలు, పట్టణ ప్రజలు,కాసం ఫ్యాషన్ స్టోర్ వారు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- కంచి కామాక్షి ఆలయ ప్రాంగణంలో నెలకొన్న ఆధ్యాత్మికత
- బాలా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు దుర్గమ్మ దర్శనం



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్:** దేవి శరన్నవరాత్రి వేడుకలను పురస్కరించుకుని పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ కంచి కామాక్షి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో దేవి నవరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మెన్ సింహాద్రి ధనుంజయ రావు, అధ్యక్షులు కొండపల్లి సూర్యనారాయణ సమక్షంలో ప్రతీ ఏటా జరిగే ఈ ఉత్సవాలు ఈ సారి మరింత విశిష్టంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలను వైభోపవేతంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ముందుగా పురోహితులు కూనపులి రామకృష్ణ వేద మంత్రాలతో అమ్మవారి కలశ ప్రతిష్ఠా తదితర కార్యక్రమాలు చేశారు.ఈ ఉత్సవాల్లో టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు,మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటి రోజు కావడంతో అమ్మవారు బాల త్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తులు దర్శనం ఇచ్చారు. మొదటిరోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకునేందుకు తరలివచ్చారు. ఈ సందర్భంగా సింహాద్రి ధనుంజయ రావు,కొండపల్లి సూర్యనారాయణ మాట్లాడుతూ పండుగ మొదటి రోజు విశేషంగా కలస స్థాపనతో ప్రారంభమై తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విజయవాడ ఇంద్రకీలాద్రి లో జరిగే విధంగా ఇక్కడ అమ్మవారి అలంకరణ ,అమ్మవారి అవతారాలు తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. సెప్టెంబర్ 26 శుక్రవారం నాడు మహాలక్ష్మీ అవతారంలో అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారని ఈ సందర్భంగా విశేషంగా 108 మహిళలతో శ్రీ చక్రార్చన, అదే విధముగా సోమవారం 29 వ తేదీ న మూల నక్షత్రం సందర్భంగా సరస్వతీ దేవి అవతారంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావునా భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కరుణా కటాక్షాలు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో పొందూరు ,జి సిగడాం మండలాల విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు ,కంచి కామాక్షి ఆలయ కమిటీ సభ్యులు,భవానీలు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తం

- అన్ని వ్యవస్థలను పూర్తిగా నాశనం చేసిన చంద్రబాబు
- ఏడాది పాలనలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రజలు
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి
- మాయమాటలు చెప్పి అధికారం చేపట్టిన ఘనత కూటమి ప్రభుత్వానిదే
- వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి , కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దుంపల రామారావు ,విజయనగరం పార్లమెంట్ పరిశీలకులు కిల్లి వెంకట సత్యన్నారాయణ



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** కూటమి పాలనలో రాష్ట్రం అతవ్యస్తంగా తయారైందని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్ ), కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దుంపల రామారావు ,రాష్ట్ర కార్యదర్శి ,విజయనగరం పార్లమెంట్ పరిశీలకులు కిల్లి వెంకట సత్యన్నారాయణ అన్నారు. కూటమి పాలనను ఎండగడుతూ శ్రీకాకుళంలో పి. ఎన్ కాలనీలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత రంగ సంస్థలను ప్రవేటీకరణ చేయాలనే ప్రధాని మోడీ ఆశయ సాధనకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రవేటీకరణ చేస్తూ పేద విద్యార్ధులకు వైద్య విద్యను అందని ద్రాక్షగా మారుస్తున్నారన్నారు. వైకాపా అధినేత ,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదవాడికి మెడికల్ విద్య అందుబాటులోకి తీసుకురావడం కోసం 17 మెడికల్ కళాశాలను తీసుకొచ్చిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వీటిలో 10 కళాశాలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే పనికి కూటమి ప్రభుత్వం పూనుకుందన్నారు .వ్యవసాయ రంగంలో కూడా ప్రజలను ముఖ్యంగా రైతులను నడ్డి విరిచే కార్యక్రమం చేస్తున్నారు. పండించిన పంటకు విత్తు నుండి కొనుగోలు వరకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల విఫలమయ్యారన్నారు .పండించిన పంటకు మద్దతు ధర లేక , పంట కొనుగోలు చేసే నాధుడే లేరన్నారు. కనీసం రైతులకు యూరియా ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని ఎద్దేవ చేశారు. రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితులను కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో నెలకొల్పిందన్నారు. విద్యార్థులను ,నిరుద్యోగులను బూటకపు హామీలతో నమ్మించి నట్టేట ముంచారన్నారు. ప్రజలకు కనీసం అందించాల్సిన సంక్షేమాన్ని కూడా అందించకుండా ప్రభుత్వం సమయపాలన చేస్తుందన్నారు. .విద్య, వైద్యం వ్యవసాయ రంగాలు పూర్తిగా భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. ఇప్పటివరకు ఫీజు రీయింబర్స్మెంట్ మొత్తం ఏడు త్రైమాసిఖాలో ఉన్న పెండింగ్ 4900 కోట్లు బకాయి పడ్డాయని తెలిపారు. అయితే ప్రభుత్వం ఇచ్చింది కేవలం 900 కోట్లు మాత్రమేనని , అంటే ఇంకా దాదాపు 4000 కోట్లు బకాయి ఉందన్నారు. వసతి దీవెన గత ఏడాది రెండు దఫాలు, మరో దాఫా మొత్తం 4200 కోట్లు ప్రభుత్వం ఇచ్చిందని, 2000 కోట్లు మాత్రం వసతి దీవెన కింద మరో 2200 కోట్లు బకాయి పడ్డాయన్నారు. ఈ రెండు పథకాల కోసమే సుమారు 6200 కోట్లు బకాయి పడ్డాయని పేర్కొన్నారు. . నాడు నేడు పనులను పూర్తిగా చంద్రబాబు నాయుడు విస్మరించారని గుర్తుచేశారు .చంద్రబాబు పాలనలో ప్రజలు సంతృప్తిగా లేరన్నారు. అధికారం చేపట్టిన నాటి నుండి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ అరాచకాలు ,దుర్జన్యాలకు కేరాఫ్ గా రాష్ట్రాన్ని నిలిపిన ఘనత కూటమికి దక్కుతుందన్నారు. ప్రజలే కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే ఉన్నాయన్నారు.


## దుర్గమ్మా ప్రజలందరినీ చల్లంగా చూడవమ్మా

రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రాయచోటి పట్టణం కొత్తపేట రోడ్ ఠాగూర్ వీధి దగ్గర దసరా ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గమ్మ విగ్రహం పూజ కార్యక్రమానికి శ్రీ కార్తికేయ దసరా ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రసాద్ బాబు గారికి దసరా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఘన స్వాగతం పలికి ఆయన చేత పూజా కార్యక్రమాలు నిర్వహింపచేసి తీర్థ ప్రసాదాలు అందజే శారు. అమ్మవారి దయతో అన్నమయ్య జిల్లా, రాయచోటి పట్టణంతో పాటు నియోజక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. దసరా ఉత్సవాలును భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తుండడం ప్రశంసనీయమంటూ కార్తికేయ దసరా ఉత్సవ కమిటీ ని ప్రసాద్ బాబు గారు అభినందించారు.ప్రజలందరూ సుభిక్షంగా,సంతోషంగా ఉండాలని ప్రసాద్ బాబు గారు ఆకాంక్షించారు

## దుర్గాదేవి ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో పాత బస్టాండ్ సమీపంలో వెలసియున్న శ్రీ దుర్గా దేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. పురోహితులు వేద మంత్రోర్చనలతో దుర్గా దేవి అమ్మవారికి ఆలయ అర్చకులు పొందూరు శ్రీనివాసా ఆచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా కలశ స్థాపన ప్రారంభించి ,అమ్మవారి ప్రతిమను ప్రతిష్టించారు. తొలి రోజు అమ్మవారు భక్తులకు బాలా త్రిపుర సుందరీ దేవి అవతారంలో దర్శనమిచ్చారు. తొమ్మిది రోజుల పాటు వివిధ అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని పురోహితులు తెలిపారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు.

## బాపట్ల ఆర్డీఓ గ్లోరియా, టూరిజం ఎండీ ఆమ్రపాలికి మొక్క అందజేత



**బాపట్ల సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి ఆమ్రపాలిని మర్యాదపూర్వకంగా కలిసిన బాపట్ల ఆర్డీఓ శ్రీమతి గ్లోరియా, పర్యావరణ పరిరక్షణలో భాగంగా గుర్తుగా ఒక మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పచ్చదనాన్ని పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ఆర్డీఓ పేర్కొన్నారు. టూరిజం అభివృద్ధి బాటలో బాపట్ల జిల్లా కూడా ప్రత్యేక స్థానం దక్కించుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ భూములను అక్రమంగా దోచుకున్నారు అంటున్న సిపిఐ. సంఘం అధ్యక్షులు...




**. ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు,.** అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం కల్లూరులో అగ్రహారం అందున అక్రమంగా ప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారి పేర్లు.జగ్గళ లక్ష్మీదేవి. సుబ్బరాయుడు. భోగేశ్వర దేవి. వీరు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు వెంటనే వాటిని రద్దు పరిచి నిరుపేదలకు ఆ స్థలో ఇల్లు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం.అలవారం రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 47 విపము 0-12 సెంట్లు సర్వే నంబరు 48లో విశీర్ణము 0.38 వంట్లు 149 అని విజ్ఞర్ణము 0. 55 సెంట్లు ఈ గల సర్వే నంబరులలో మొత్త 1.05 ఎర్రాల ప్రభుత్వ భూమి, భృతంలో యంగా రిజిస్టేషన జరిగింది. ఈ రిజిష్షిషన్ చేసుకుని వారు, భోగేశ్వర ఏ సుబ్బరాయుడు 3 దీవి యి. ముగ్గురి? రిజస్ట్రేషన్ జరిగింది వీరు కల్లూరిశ్రమనికి సంబందించినవారు కాదు మిది? సంబందించిన రిజిబిషన్లను రద్దు చేయించి ప్రభుత్వ భూమిని ప్రభుత్వమే స్వాధీనం చేయ వలసిందిగా కోరుచు. మరియు 75. సర్వే నంబర్ జనాల అత్మిది 3 సక్రమ్య శ్రీ యాల జిల్ల రాగ వేంద్ర యాల వాగలక్ష్మి జైన జయరాయుడు ? మాలల్ల, అంజనమ్మ సంజెక్షి ముత్యాలమ్మ మూలకాల్లు రెండువా ఈ సర్వా నంబర్ గిల భూములను వెంటనే రెవెన్యు అధికారుట ఎంగాణ్యది చీది ఈ ప్రభుత్వ భూములను తిరిగి ప్రభుత్వణా స్వాధీనం చేసుకోవాలని.. అఖిల భారత రైతు కూలీ సంఘం మండల కమిటీ డిమాండ్ చేస్తున్నారు...

## దసరా శుభాకాంక్షలు పోస్టర్ విడుదలు చేసిన చమర్తి



**రాజంపేట సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** దసరా పండుగ శు భాకాంక్షలు తెలుపుతూ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ ,తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి పాండురాజు, రాజంపేట యువనాయకులు తేజాల ఆనంద్ లు రూపొందించిన వాల్ పోస్టర్లను సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు గారు పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవి నవరాత్రుల సందర్భంగా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టర్లు వేయడం అభినందనీయం అన్నారు.

## డైట్ అధ్యాపకుల ఖాళీల భర్తీకి వినతి



**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాయచోటి డైట్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలని ఎస్సీఇఆర్టీ డైరెక్టర్ మార్తాల వెంకటకృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. సోమవారం ఉదయం మంగళగిరిలో ఆయనను కలిసిన డైట్ లెక్చరర్స్ మడితాటి నరసింహారెడ్డి, వై.సి. రెడ్డప్పరెడ్డి ఈ మేరకు వినతి సమర్పించారు.వారి వివరాల ప్రకారం, రాయచోటి డైట్లో మొత్తం 29 అధ్యాపకుల పోస్టులు ఉండగా కేవలం 11 మాత్రమే భర్తీ అయ్యాయి. 18 పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల ఛాత్రోపాధ్యాయులకు నాణ్యమైన బోధన అందడం లేదని పేర్కొన్నారు. వెంటనే ఖాళీలను భర్తీ చేసి న్యాయం చేయాలని డైరెక్టర్ను కోరారు.

## బిజినెస్

### స్నో కింగ్డమ్‌లో దసరా దాండియా సంబురాలు



హైదరాబాద్ : దాండియా ఆటలు, బతుకమ్మ సంబురాలు ఒకే సారి చేయ్యలనుకుంటున్నారా అది కూడా మంచు సోయగాల్లో ఆడి పాడి సరదాగా గడపాలనుకుంటున్నారా.. అయితే ఈ దసరాకి హైదరాబాద్ రావల్సిందే. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటే విదంగా స్నో కింగ్డమ్ సిద్ధమైంది. కొండాపూర్ శరత్ సిటీ మాల్ స్నో కింగ్డమ్ మంచు సోయాగాల్లో పిల్లలకు సరికొత్త థ్రిల్ అందించేలా ఏర్పాటు చేసింది. స్నో దాండియా పేరుతో హైదరాబాద్ వాసులకు 11 రోజులు పాటు మంచులో ఆటా- పాటలతో స్నో కింగ్డమ్ అలరిస్తుంది. దుర్గాదేవిని పూజిస్తూ దాండియా నృత్యాలు చేయడం గుజరాతీ, రాజస్థానీల ఆచారం. దసరా నవరాత్రుల సమయంలో ఎక్కువగా దాండియా ఆటలే కనిపిస్తాయి. అలాంటి దాండియా మంచులో చేస్తే ఎలా ఉంటుంది? అలాంటి ఉత్సాహాన్ని హైదరాబాద్ వాసులకు అందించేందకు స్నో కింగ్డమ్ సిద్ధమైంది. ఈ నవరాత్రులల్లో తొమ్మిది రోజులు.. దాండియా ఆట పాటలతో పాటు బతుకమ్మ సంబరాలతో సరికొత్త సోయగాలతో స్నో కింగ్డమ్ అలరించనుంది. దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్న దసరా ఉత్సవాలుకు దేశ వ్యాప్తంగా సంస్కతి సంప్రదాయాలకు పెద్దపీట వేస్తు ఈ వేడుకలు నిర్వహిస్తుంది. కొండాపూర్‌లోని శరత్ సిటీ క్యాపిటల్ మాల్లో ఈ బతుకమ్మ దాండియా వేడుకలను స్నో కింగ్డమ్ ఏర్పాటు చేసింది. ఇందులో మంచు ప్యాలెస్‌లు, మంచుతో కప్పిన పర్వతాలు, బ్లాక్ సీల్స్, ఓక్ చెట్లు, ఇగ్లూలు, ధ్రువపు ఎలుగుబంట్లు చూపరులను కట్టిపడేస్తున్నాయి. 32 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ స్నోకింగ్డమ్ ఏర్పాటు చేశారు. పెద్దలకు రూ.750, పిల్లలకు రూ.650 రూపాయలుగా టికెట్ ధర నిర్ణయించారు. మంచులో ఆడుకోవడం, టోబో గానింగ్, స్నో స్లైడింగ్, స్నో రాక్ క్లైంబింగ్, స్నో డ్యాన్స్ వంటి కార్యక్రమాలు ఉన్నాయి. దసరా పండుగ పురస్కరించుకొని ఇప్పుడు దాండియాను సైతం జోడించారు. అలాగే మంచులో ఆడుకోవడానికి అవసరవయ్యే సూట్ కూడా వాళ్లే ఇస్తున్నారు. మొత్తంగా మంచులో ఎంజాయ్ చేయడానికి దాండియా ఆడటానికి ఎక్కడికో వెళ్లాల్సిన పనిలేకుండా..మన హైదరాబాద్ లోనే ఏర్పాటైన ఈ స్నోకిండ్ డమ్ మీకు మంచి వినోదాన్ని పంచుతుంది. దాండియా కేవలం అందరూ కలిసి ఆనందించడానికి ఆడుకొనే ఆటలు మాత్రమే కావని..ఇది ఆరోగ్యపరంగా, ఫిట్ నెస్ పరంగా ఎన్నో ప్రయోజానాలు ఉన్నాయని స్నోకింగ్ డమ్ మేనేజింగ్ డైరెక్టర్ పువ్వాడి హారిక తెలిపారు. దాండియా డ్యాన్ ఒత్తిడిని తగ్గిస్తుందని..ఈ దసరా నవరాత్రుల్లో 11 రోజులు..దాండియా ఆడి అలసిపోయి ప్రశాంతంగా నిద్రపోతారన్నారు. డాండియా ఒత్తిడి, ఆందోళన కూడా దూరం చేస్తుందంటున్నారు. అలాగే ఎంతో సరదాగా సాగే ఈ ఆట బత్తిడిని దూరం చేయడంతొ పాటు మానసికొల్లాసాన్ని కూడా అందిస్తుందని హారిక అన్నారు.

# పతనమైన స్టాక్ మార్కెట్లు..!

# కుప్పకూలిన ఐటీ స్టాక్స్!

భారతీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. ట్రంప్ కొత్త వీసా విధానం నేపథ్యంలో మార్కెట్లు పతనమయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బీ వీసా వన్ టైమ్ ఫీజును సుమారు రూ.88లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. దాంతో ఐటీ దిగ్గజాల స్టాక్స్‌కు ఎదురుదెబ్బ తగిలింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 82,151.07 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో మొదలైంది. ఏ దశలోనూ మళ్లీ మార్కెట్లు కోలుకోలేదు. ముఖ్యంగా ఐటీ షేర్లు భారీగా పతనమయ్యాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (%బజూ%), ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, కోఫోర్జ్ వంటి ప్రధాన కంపెనీల షేర్లు భారీగా పడిపోయాయి. ఇంట్రాడేలో 82,583.16 పాయింట్ల గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 81,997.29 పాయింట్ల వరకు పతనమైంది. చివరకు 466.26 పాయింట్లు పతనమై.. 82,159.97 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 124.70 పాయింట్లు తగ్గి 25,202.35 వద్ద ముగిసింది. దాదాపు 1,715 షేర్లు లాభపడగా.. 2,467 షేర్లు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.7శాతం పడిపోయాయి. ఐటీ ఇండెక్స్ 2.7 శాతం, ఫార్మా 1.2 శాతం పతనం కాగా.. పవర్ ఇండెక్స్ 1.6 శాతం, చమురు, గ్యాస్ ఇండెక్స్ 0.4 శాతం, మెటల్ ఇండెక్స్ 0.4 శాతం పెరిగాయి. నిఫ్టీలో అత్యధికంగా నష్టపోయిన షేర్లలో టెక్ మహీంద్రా, టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, సిప్లా ఉన్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఆటో, ఎటర్నల్, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్ లాభపడ్డాయి. ట్రంప్ పాలసీ విధానంతో అనిశ్చితి నెలకొన్నది. హెచ్1బీ వీసా విధానం కీలకం. భారతీయ ఐటీ కంపెనీలకు యూఎస్ చాలా కీలకం. ఈ కంపెనీలు తమ ఆదాయంలో ఎక్కువ భాగం యూఎస్ మార్కెట్ నుంచే వస్తుంది. కంపెనీలు తమ ఉద్యోగులను యూఎస్ మార్కెట్‌లో ఆన్ సైట్‌లో చేసేందుకు పంపుతుంటాయి. దీనికి హెచ్1బీ వీసాలు అవసరం. ట్రంప్ ఈ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. కంపెనీలే ఈ ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. అయితే, కొత్త హెచ్1బీ దరఖాస్తుదారులకు మాత్రమే కొత్త ఫీజు వర్తిస్తుందని.. ఇప్పటికే ఉన్న వీసాదారులకు కాదని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. యూఎస్‌లోకి తిరిగి ప్రవేశించేందుకు అదనపు ఫీజులు ఉండవని.. ఇది ఐటీ కంపెనీలకు నష్టాలను పరిమితం చేస్తుంది. కానీ కంపెనీలు ఈ భారాన్ని క్లయింట్లకు బదిలీ చేయగలవా? అనేది అనిశ్చితి ఉన్నది. అయితే, శుక్రవారం భారత మార్కెట్లు ముగిసిన వెంటనే ట్రంప్ కొత్త వీసా విధానాన్ని ప్రకటించారు. ఆ తర్వాత సోమవారం మార్కెట్లు ప్రారంభం కాగానే ఐటీ స్టాక్ భారీగా పతనమయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. ఊహించినట్లుగానే ఐటీ స్టాక్స్ భారీగా పడిపోయాయి.



## రూ.200 లోపు రీచార్జ్.. రోజుకు 2 జీబీ డేటా

ప్రభుత్వ టెలికం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ కస్టమర్లను ఆకర్షించేందుకు కొత్త కొత్త, చౌకౌన ప్రీపెయిడ్ ప్లాన్లను ప్రవేశపెడుతూనే ఉంది. ఇటీవల అపరిమిత కాలింగ్, రోజువారీ డేటా, ఇతర ప్రయోజనాలతో రూ .199 రీఛార్జ్ ప్లాన్‌ను ప్రకటించింది.

**రూ .199 రీఛార్జ్ ప్లాన్ ప్రయోజనాలు**

రూ.199 ప్రీపెయిడ్ ప్లాన్‌లో అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 2 జీబీ హై స్పీడ్ డేటా, 100 ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. అదనంగా టెలికాం ఆపరేటర్ రీఛార్జ్ పై 2% తగ్గింపును కూడా అందిస్తోంది. ఆసక్తి ఉన్న వినియోగదారులు బీఎస్ఎన్ఎల్ వెబ్‌సైట్, సెల్ఫ్ కేర్ యాప్ ద్వారా మాత్రమే రీఛార్జ్ చేసుకోవచ్చు. ఇవి కాకుండా, బీఎస్ఎన్ఎల్ బడ్జెట్ ఫ్రెండ్లీ వినియోగదారుల కోసం కేవలం రూ .107 నుండి ప్రారంభమయ్యే ప్రీపెయిడ్ ప్లాన్లను కూడా అందిస్తుంది. ఈ ప్లాన్ 35 రోజుల వాలిడిటీతో వస్తుంది. ఇందులో 3 జీబీ హైస్పీడ్ డేటా, 200 ఫ్రీ వాయిస్ మినిట్స్ (లోకల్, ఎస్టీడీ, రోమింగ్) లభిస్తాయి. అదనంగా, రూ .141 ప్యాక్ కూడా ఉంది. ఇది 30 రోజుల పాటు రోజుకు 1.5 జీబీ, అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 200 ఎస్ఎంఎస్ లను అందిస్తుంది.



# పాక్‌ను చిత్తు చేసిన భారత్..

## గౌతం గంభీర్ పోస్ట్ వైరల్

దాయాది పాకిస్తాన్‌కు టీమిండియా మరోసారి తమ స్థాయి ఏమిటో చూపించింది. దూకుడైన ఆటతో 'చిరకాల ప్రత్యర్థి'కి చెక్‌పెట్టి .. పొట్టి ఫార్మాట్లో మరోసారి ఆధిపత్యాన్ని చాటుకుంది. కాగా ఆసియా కప్-2025 టోర్నీలో భాగంగా లీగ్ దశలో ఏడు వికెట్ల తేడాతో పాక్‌ను ఓడించిన భారత్.. తాజాగా కీలకమైన సూపర్-4 దశలోనూ సత్తా చాటింది. దుబాయ్ వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సూర్యకుమార్ సేన.. సల్మాన్ ఆఘా బృందాన్ని ఆరు వికెట్ల తేడాతో ఓడించింది. టాస్ గెలిచి తొలుత బౌలింగ్ చేసిన భారత్.. పాక్‌ను నిర్ణీత 20 ఓవర్లలో 171 పరుగులకు కట్టడిచేయగలిగింది.

**అభిషేక్- గిల్ ధనాధన్**

ఇక లక్ష్య ఛేదనలో టీమిండియా మరోసారి తన మార్కును చూపించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ శుబ్‌మన్ గిల్ అద్భుత రీతిలో ఆకట్టుకున్నాడు. అభిషేక్ 39 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లు బాది 74 పరుగులు చేయగా.. గిల్ 28 బంతుల్లో 47 పరుగులు సాధించాడు. వీరికి తోడుగా తిలక్ వర్మ (19 బంతుల్లో 30) ధనాధన్ బ్యాటింగ్‌తో అలరించాడు. ఈ క్రమంలో 18.5 ఓవర్లలో నాలుగు వికెట్లు మాత్రమే నష్టపోయి టీమిండియా లక్ష్యాన్ని ఛేదించింది. దీంతో టీ20 ఫార్మాట్లో పదిహేనుసార్ల ముఖాముఖి పోరులో టీమిండియా పాక్‌పై పన్నెండోసారి గెలుపు జెండా ఎగురవేసింది.



**దిగ్గజాలు లేకుండానే**

ఈసారి ముఖ్యంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి వంటి దిగ్గజాలు లేకుండానే యువ భారత జట్టు పాక్‌ను ఓడించడం విశేషం. ఈ నేపథ్యంలో టీమిండియా హెడ్‌కోచ్ గౌతం గంభీర్ జట్టు ప్రదర్శన పట్ల సంతోషం వ్యక్తం చేశాడు.

**ఫియర్‌లెస్..**

ఇన్‌స్టా స్టోరీలో "ఫియర్‌లెస్.. ఫియర్‌లెస్.. ఫియర్‌లెస్" అంటూ అభిషేక్ శర్మ, శుబ్‌మన్ గిల్‌లతో పాటు టీమిండియా ఫొటోను గంభీర్ షేర్ చేశాడు. తమకు భయం లేదు.. తిరుగు లేదు అన్నట్లుగా గంభీర్ ప్రత్యర్థి జట్లకు పరోక్షంగా హెచ్చరిక జారీ చేశాడు. ముఖ్యంగా మైదానంలో అతి చేసిన దాయాది పాక్‌కు తనదైన శైలిలో ఇలా కౌంటర్ వేశాడు.

### రెచ్చగొట్టే సంకేతాలు చేసిన హారీస్ రౌఫ్..

### పాక్ బౌలర్ ప్రవర్తనపై విమర్శలు



**దుబాయ్ :** ఆసియాకప్‌లో దాయాది పాకిస్థాన్ జట్టుపై ఇండియా పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. సూపర్ ఫోర్ మ్యాచ్‌లో ఆదివారం ఇండియా చాలా ఈజీగా విక్టరీ కొట్టేసింది. కానీ ఆ గేమ్‌లో పాకిస్థాన్ బౌలర్ హారీస్ రౌఫ్ అనుచితంగా వ్యవహరించాడు. తన ప్రవర్తనతో అతను విమర్శల పాలవుతున్నాడు. బౌండరీ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో.. గ్యాలరీలోని ప్రేక్షకులు కోహ్లీ.. కోహ్లీ అంటూ అరిచారు. ఆస్ట్రేలియాలో జరిగిన టీ20 వరల్డ్‌కప్‌లో జరిగిన సంఘటనను గుర్తు చేసే రీతిలో స్టాండ్స్‌లో ఉన్న ప్రేక్షకులు కేకలు పెట్టారు. అయితే ఆ సయమంలో హారీస్ రౌఫ్ అర్థం కాని రీతిలో కొన్ని సంకేతాలు ఇచ్చాడు. విమానం కూలుతున్నట్లుగా అతను తన చేతులతో సిగ్నల్స్ ఇచ్చాడు. చేతి వేళ్లతో 6-0 అని చూపించాడు. ఆ తర్వాత విమానం కూలుతున్నట్లు సంకేతం ఇచ్చాడు. ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత యుద్ధ విమానాలను కూల్చామన్న సంకేతాన్ని రౌఫ్ ఇచ్చినట్లు కొందరు విమర్శకులు అంటున్నారు. దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీలో శిక్షణ చేస్తున్న సమయంలో కూడా పాక్ ఆటగాళ్లు 6-0 సంకేతం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రాక్టీస్‌లో భాగంగా పాక్ క్రికెటర్లు ఫుట్‌బాల్ ఆడుతున్న సమయంలో ఓ బృందం 6-0తో ముందంజలో ఉన్నది. ఆ సమయంలో పాక్ ఆటగాళ్లు 6-0, 6-0 అంటూ అరవడం మొదలుపెట్టారు. భారతీయ జర్నలిస్టుల సమక్షంలో పాక్ క్రికెటర్లు కేకలు పెట్టినట్లు తెలుస్తోంది. ఏదో ఉద్దేశంతోనే పాక్ ఆటగాళ్లు అలా అరిచినట్లు కొందరు పసికట్టారు.

## స్పోర్ట్స్

### రైఫిల్ ఫైరింగ్ సెలబ్రేషన్..

### ఐ డోంట్ కేర్ అంటున్న పాక్ బ్యాటర్



దుబాయ్: పాకిస్థాన్ బ్యాటర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ ఆదివారం భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ చేసిన విషయం తెలిసిందే. ఆ బ్యాటర్ తన పవర్‌ఫుల్ స్ట్రోక్స్‌తో కాసేపు అలరించాడు. 45 బంతుల్లోనే అతను 58 రన్స్ చేశాడు. ఆల్‌రౌండర్ శివం దూబే బౌలింగ్‌లో అతను ఔటయ్యాడు. అయితే పాక్ జట్టుకు మంచి ఫౌండేషన్ ఇచ్చిన ఫర్హాన్.. హాఫ్ సెంచరీ స్కోరు చేయగానే సంబరాలు జరుపుకున్నాడు. బ్యాట్‌ను రైఫిల్‌లా ఎక్కిపెట్టి.. ఫైరింగ్ చేస్తూ తన హాఫ్ సెంచరీ ఫీట్‌ను సెలబ్రేట్ చేసుకున్నాడు. ఏకే47 గన్‌తో ఫైరింగ్ చేస్తున్నట్లు ఎంజాయ్ చేశాడు. దీనిపై విమర్శలు వస్తున్నాయి. క్రికెట్‌లో ఫైరింగ్ సెలబ్రేషన్ ఏందని కొందరు నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. రైఫిల్ ఫైరింగ్ సెలబ్రేషన్‌పై కామెంట్ చేశాడు ఫర్హాన్. శ్రీలంకతో రేపు సూపర్ 4 మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో ఇవాళ జరిగిన మీడియా సమావేశంలో ఫర్హాన్ పాల్గొన్నాడు. గన్ ఫైరింగ్ సెలబ్రేషన్ గురించి ఎవరు ఏమి అనుకున్నా పట్టించుకోనన్నాడు. తనకు నచ్చినట్లు సెలబ్రేట్ చేసుకున్నట్లు చెప్పాడు. ఎవరేమనుకున్నా ఐ డోంట్ కేర్ అన్నాడు. ఒకవేళ మీరు సిక్సర్ల గురించి మాట్లాడితే, భవిష్యత్తులో అలాంటివి ఇంకా చూస్తారన్నాడు. సెలబేషన్ మాత్రం ఆ టైంలో అలా జరిగిపోయిందన్నాడు. 50 స్కోర్ చేస్తే సెలబ్రేట్ చేసుకోను అని, కానీ ఆ క్షణంలో తన మెదడులో ఆలోచన వచ్చిందని, అందుకే ఆ ఫైరింగ్ సెలబ్రేషన్ చేసుకున్నట్లు చెప్పాడు. తన సంబరాల గురించి ప్రజలు ఎలా మాట్లాడుకుంటారో చెప్పలేనని, కానీ మిగితా సందర్భాల్లో చాలా దూకుడుగా క్రికెట్ ఆడాలన్నాడు. ఇండియాతో ఆడినప్పుడే కాదు, ప్రతి సందర్భంలోనూ దూకుడుగానే ఆడాలన్నాడు. ఇటీవల తమ జట్టు పవర్‌ప్లేలో ఎక్కువగా వికెట్లను కోల్పోయిందని, ఆ సమస్యను పరిష్కరించుకోవాలన్నాడు. మొదటి ఆరు ఓవర్లలోనే వీలైనన్ని పరుగులు చేయాలన్నాడు. పవర్‌ప్లే ఓవర్లను ఉపయోగించుకోవడం లేదని, వికెట్లను చేజార్చుకుంటున్నామన్నాడు.



## ‘నటుడిగా ప్రాణం పోసిన సినిమా’: మెగాస్టార్ చిరంజీవి ట్వీట్

సినీ రంగంలో స్టార్ అనే హెూదా చాలామందికి వస్తుంది. కానీ ఆ గుర్తింపును కెరీర్ మొత్తం కొనసాగించాలంటే అందరికీ సాధ్యం కాకపోవచ్చు. ఇక ఇండస్ట్రీలో మెగాస్టార్ అనిపించుకునే అదృష్టం కొందరికే ఉంటుంది. మన తెలుగు సినీరంగంలో అలాంటి ఘనత సొంతం చేసుకున్న హీరో ఆయనొక్కరే. మన టాలీవుడ్‌లో ఇప్పటికీ.. ఎప్పటికీ ఆయనే మెగాస్టార్. ఆయనే మన కొణిదెల శివ శంకర వరప్రసాద్ అలియాస్ చిరంజీవి. చిరంజీవి తన కెరీర్ మొదలుపెట్టి 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఎమోషనల్ పోస్ట్ చేశారు. 22 సెప్టెంబర్ 1978న ప్రాణం ఖరీదు ?అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయ్యానని ట్వీట్ చేశారు. ఈ చిత్రం ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి మీ ముందు మెగాస్టార్‌గా నిలబెట్టిందన్నారు. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు నేను ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటానని పోస్ట్ చేశారు. చిరంజీవి తన ట్వీట్‌లో రాస్తూ..’22 సెప్టెంబర్ 1978 ‘కొణిదెల శివ శంకర వరప్రసాద్’ అనబడే నేను.. ప్రాణం ఖరీదు.. చిత్రం ద్వారా ‘చిరంజీవిగా’ మీకు పరిచయం అయ్యి నేటితో 47 ఏళ్లు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ చిత్రం ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి.. మీ అన్నయ్యగా, కొడుకుగా, మీ కుటుంబ సభ్యుడిగా , ఒక మెగాస్టార్‌గా.. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు నేను ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటాను. నేటికి 155 సినిమాలను నేను పూర్తి చేసుకున్నాను అంటే... అందుకు కారణం నిస్వార్ధమైన మీ ప్రేమే కారణం. ఈ 47 ఏళ్లలో నేను పొందిన ఎన్నో అవార్డులు, గౌరవమర్యాదలు నావీ కావు, మీ అందరివీ, మీరందించినవి. మనందరి మధ్య ఈ ప్రేమానుబంధం ఎల్లప్పటికీ ఇలాగే కొనసాగాలి అని కోరుకుంటూ... కృతజ్ఞతలతో మీ చిరంజీవి’ అంటూ పోస్ట్ చేశారు. ఈ ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది.

## ప్రేమలో ఉన్నందుకు తగిన శాస్తి.. హీరోయిన్ ఆవేదన



రామ్ గోపాల్ వర్మ తీసిన ‘వంగవీటి’ సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైన నైనా గంగూలీ.. తర్వాత కూడా ఆర్జీవీ తీసిన ‘డేంజరస్’ అనే మూవీలో నటించింది. వీటితో పాటు జోహార్, మళ్లీ మొదలైంది, తగ్గేదే లే తదితర చిత్రాలతోనూ అలరించింది. గతేడాది ఈమె కన్నడలోకి కూడా ఎంట్రీ ఇచ్చింది. అయితే తన బాయ్ ఫ్రెండ్ తనని వేధిస్తున్నాడని చెప్పి ఇన్ స్టాలో ఈమె పోస్ట్ పెట్టింది. అయితే ఎవరు ఏంటి అనేది మాత్రం బయటపెట్టలేదు. ‘నా వ్యక్తిగత విషయాలు కొన్ని మీకు చెప్పే టైమ్ వచ్చింది. గత మూడేళ్లుగా నేను ఎక్కడా పనిచేయలేదు. దానికి ఓ కారణముంది. కానీ ఇప్పుడు అదెందుకో చెప్పేందుకు మీ ముందుకొచ్చాను. కోల్‌కతాకి చెందిన కొరియోగ్రాఫర్‌తో గత కొన్నేళ్ల నుంచి నేను రిలేషన్‌లో ఉన్నాను. కానీ ప్రేమలో ఉన్నందుకు నాకు తగిన శాస్తి జరిగింది. ప్రతిరోజూ శారీరకంగా, మానసికంగా టార్చర్ అనుభవిస్తున్నాను. ఆర్థిక ఇబ్బందులు కూడా చుట్టుముట్టాయి. అతడి ప్రియుడు త్వరలోనే బయటపెడతాను’ అని నైనా గంగూలీ ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. కోల్‌కతాలో పుట్టిన నైనా.. మోడలింగ్ చేసింది. అలా రాంగోపాల్ వర్మ దృష్టిలో పడింది. హీరోయిన్‌గా పలు సినిమాలు చేసింది. మరి రిలేషన్?లో ఉండటం వల్ల మూవీస్ చేయకపోవడం, ప్రియుడు వేధింపులు చూస్తుంటే విషయం ఏదో పెద్దగానే ఉన్నట్లు కనిపిస్తుంది. మరి ఆ కొరియోగ్రాఫర్ ఎవరో ఏంటో నైనా చెప్తే అసలు విషయం ఏంటనేది క్లారిటీ రావొచ్చు.

## ‘బ్రహ్మానందం’ పాపులర్ డైలాగ్‌తో సాంగ్




ప్రియదర్శి నిహారిక ఎన్ఎమ్ కలిసి నటిస్తోన్న కొత్త చిత్రం ‘మిత్ర మండలి’. కామెడీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు విజయేందర్ తెరకెక్కించారు. తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాంగ్‌ను విడుదల చేశారు. ‘జంబర్ గింబర్ లాలా’ లిరిక్స్‌తో ఉన్న ఈ సాంగ్ అందరినీ మెప్పించేలా ఉంది. శ్రీనువైట్ల తెరకెక్కించిన ‘వెంకీ’ సినిమాలో గజాలా పాత్రలో బ్రహ్మానందం తన కామెడీతో అదరగొట్టారు. ఆ మూవీలో ‘జంబర్ గింబర్ లాలా’ అంటూ బ్రహ్మీ పాడే సాంగ్ ఇప్పటికీ సోషల్‌మీడియాలో తెగ వైరలవుతోంది. తాజాగా ఇదే లైన్‌తో ఏకంగా సాంగ్ లో వాడారు. హీరో ప్రియదర్శి, ‘మ్యాడ్’ ఫేమ్ విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం మిత్ర మండలి. ఆర్.ఆర్. ధృవన్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్‌గా సిద్ధార్థ్ ఎస్.జె, ఎడిటర్‌గా పీకే వ్యవహరిస్తున్నారు. ‘మిత్ర మండలి’ అనేది స్నేహం ప్రధానంగా నడిచే కథ. ఇది ప్రేక్షకులకు సరికొత్త వినోదాన్ని అందించనుంది. అక్టోబర్ 16న ఈ చిత్రం విడుదల కానుంది.




## పవన్ కల్యాణ్ “ఓజీ” తుపాను మొదలైంది..

### ఫైనల్ ట్రైలర్‌తో మాస్ హంగామా !

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిన్న (సెప్టెంబర్ 21) జరిగిన ఓజీ ప్రీ-రిలీజ్ ఈవెంట్ అభిమానులకు మరచిపోలేని తీపి జ్ఞాపకాన్ని అందించింది. ఈ ఈవెంట్‌లో ట్రైలర్ రిలీజ్ చేయాలని మేకర్స్ భావించిన పూర్తి వర్క్ కాకపోవడం వలన పోస్ట్ చేయాలని అనుకున్నారు. కాని పవన్ కళ్యాణ్ సూచన మేరకు అప్పటి వరకూ రెడీ అయిన ట్రైలర్‌ను అక్కడే విడుదల చేయడం జరిగింది. ఇక కొద్ది సేపటి క్రితం ఫైనల్ వెర్షన్ “ఓజీ” థియేట్రికల్ ట్రైలర్ విడుదలైంది. ఇది విడుదలవ్వగానే సోషల్ మీడియాను, సినిమా వర్గాలను పూర్తిగా షేక్ చేస్తోంది. దర్శకుడు సుజీత్ ఫుల్ మేకోవర్, తమన్ అదిరే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పవన్ కళ్యాణ్ పవర్‌ఫుల్ డైలాగ్స్, విలన్ లుక్స్ ఈ ట్రైలర్‌ను కొత్త రేంజ్‌కి తీసుకెళ్లాయి. ట్రైలర్‌లో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ అవతారం, స్టైల్ , తమన్ మ్యూజిక్ , రిచ్ విజువల్స్ , క్లాస్ టు మాస్ పాకేజింగ్, చివర్లో పవన్ చెప్పిన “నా కొడకల్లారా..!” పంచ్ డైలాగ్ పూనకాలు తెప్పిస్తున్నాయి. ఈ డైలాగ్ విన్నవెంటనే అభిమానుల్లో గూస్‌బంప్స్ పుట్టించడంతో పాటు, ట్రైలర్‌కు ఊహించని రేంజ్‌లో బజ్ తీసుకొచ్చింది. గతంలో “లాస్ట్ పంచ్ మనదైతే వచ్చే కిక్కే వేరప్ప” లాంటి డైలాగ్ ఎంత హైప్ తీసుకువచ్చిందో, ఇదీ అదే స్థాయిలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.ఏపీ డిప్యూటీ సీఎం పదవి చేపట్టిన తర్వాత పవన్ కళ్యాణ్ నుంచి ఈ స్థాయి మాస్ యాంగిల్ రావడం అభిమానుల్లో సంబరాలు తెచ్చిపెట్టింది. రాజకీయంగా బిజీగా ఉన్నప్పటికీ, పవన్ తన అభిమానుల కోసం, “ఓజీ” చిత్రాన్ని పట్టుదలగా తీసుకొని పూర్తి చేశాడు. సినిమా పై ఆయన ఉన్న డెడికేషన్ ట్రైలర్‌తో తెలిసిపోతుంది.

ప్రస్తుతం “ఓజీ” ట్రైలర్ ట్రెండింగ్‌లో టాప్‌లో ఉంది. ట్విట్టర్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ ప్రతి ప్లాట్‌ఫామ్‌లోనూ “ఓజీ” ట్రైలర్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. చాలామంది ఫ్యాన్స్, సినీ విశ్లేషకులు ఒకే మాట అంటున్నారు ..“ఇది తొలిరోజే ?100 కోట్లు రాబట్టే సినిమా!” అని కామెంట్ చేస్తున్నారు. సెప్టెంబర్ 25న, విజయదశమి కానుకగా “ఓజీ” గ్రాండ్‌గా థియేటర్లలోకి రానుంది. విడుదలకు ముందే ఈ స్థాయిలో హైప్ ఉండడం సినీ ఇండస్ట్రీకి ఒక పెద్ద విషయమే. “గెట్ రెడీ%ూ% పవన్ కళ్యాణ్ ‘ఓజీ’తో తెరపై మాస్ తుఫాన్‌ను ఎవరూ ఆపలేరు అంటూ అభిమానులు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com